పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
# మీడియా టుడే
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 105 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 17-7-2026 పేజీలు 12 వెల 5/-

## హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారు

### కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, జులై 16 మీడియా టుడే**
భాగ్యనగరంలోని పాతబస్తీ సైదాబాద్‌లో ఉన్న సక్సెస్ స్కూల్‌లో రెండోతరగతి చదువుతున్న ఓ హిందూ విద్యార్థికి హోమ్‌వర్క్‌లో కల్మా, సూరహ్ ఫాతిహా చదివి రావాలని స్కూల్ డైరీలో రాశారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కొంతమంది హిందూ సంస్కృతిపై బలవంతంగా దాడి చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యం తీరుపై ధ్వజమెత్తారు. గురువారం హైదరాబాద్ వేదికగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. కల్మా సూరహ్ ఫతే చదవాలని హుకుం జారీ చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. సోకాల్డ్ సెక్యులర్ సంఘాలు ఎందుకు ఈ విషయంపై నోరు మెదపడం లేదు? అని ప్రశ్నించారు. హిందూ సమాజమంతా ముక్తకంఠంతో ఈ విషయాన్ని ఖండించాలని అన్నారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యంపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తే... తెలంగాణ అంతటా ఇదే సంస్కృతి విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆటోడ్రైవర్ భరత్‌ను వేధించిన పోలీసులు, మజ్లిస్ నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. భరత్ రాసిన దాంట్లో తప్పేముంది? అని ప్రశ్నించారు. హిందువుల గురించి ఉర్దూలో ఆటోల్లో, గోడలపై రాసుకున్న వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదు? అని నిలదీశారు. వాళ్లకో న్యాయం?, భరత్‌కు ఇంకో న్యాయమా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. హిందూ విద్యార్థులందరికీ బొట్టు తప్పనిసరి చేస్తామని స్పష్టం చేశారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పాటించేలా చర్యలు తీసుకుంటామని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## సైబర్ నేరాలే భవిష్యత్తులో అతిపెద్ద సవాల్

### డీజీపీ సీవీ ఆనంద్



**హైదరాబాద్, జులై 16: మీడియా టుడే**
సైబర్ నేరాలే భవిష్యత్తులో అతిపెద్ద సవాల్ అని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. వీటిని ఇప్పుడే నియంత్రించకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. సైబర్ మోసాలతో కుటుంబాలు జీవితకాల పొదుపు కోల్పోతున్నారని పేర్కొన్నారు. గురువారం డీజీపీ కార్యాలయంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితీరుపై ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. [illegible] ఆధారిత సైబర్ కాల్ సెంటర్ పని తీరుపై ప్రశంసలు కురిపించారు. సైబర్ ల్యాబ్, ఎస్ఒసి ([illegible]), డిజిటల్ ఫోరెన్సిక్, సోషల్ మీడియా యూనిట్లను ఆయన పరిశీలించారు. 2025లో సైబర్ మోసాల వల్ల రూ.1,524 కోట్ల ఆర్థిక నష్టం జరిగిందని వివరించారు. అయితే 2024తో పోలిస్తే నష్టాల్లో 20% తగ్గుదల నమోదు అయిందని చెప్పారు. దేశవ్యాప్తంగా నమోదైన సైబర్ ఎఫ్ఐఆర్‌లలో 44 శాతం తెలంగాణలోనే నమోదు అయిందని చెప్పారు. రూ.255 కోట్ల నుంచి రూ.279 కోట్లకు బాధితుల నిధుల రక్షణ ([illegible]) పెరిగిందని అన్నారు. ప్రతి నాలుగు ప్రధాన నేరాల ఎఫ్ఐఆర్‌లలో ఒకటి సైబర్ నేరానిదే అని స్పష్టం చేశారు.

## అమ్మా.. బయలెల్లినాదో!

- గోల్కొండ కోటలో బోనాలు షురూ
- జగదాంబిక అమ్మవారికి బంగారు బోనం సమర్పణ - పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు



**కార్వాన్, జూలై 16 : మీడియా టుడే**
తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలచే ఆషాడ మాస బోనాల ఉత్సవాలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభానికి సూచికగా గోల్కొండ కోటలో కొలువైన శ్రీ గోల్కొండ ఎల్లమ్మ (జగదాంబిక మహంకాళి) అమ్మ వారికి బంగారు బోనం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హన్మంతరావు.. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శివసత్తులు, పోతరాజుల నృత్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య చోటా బజార్‌లో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ఆలయ పూజారి అనంతచారి సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. లంగరహౌజ్ నుంచి భారీ తొట్టెలు, చోటా బజార్ నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గోల్కొండ కోటపై గల అమ్మవారి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆనవాయితీ ప్రకారం బంజారా దర్వాజ నుంచి పటేల్ లక్ష్మమ్మ కుటుంబం తరఫున శ్రీనాగేశ్వరస్వామి ఆలయం నుంచి మొదటి బోనాన్ని దేవాలయం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. గోల్కొండ కోటలో మొదటి పూజను కనులారా తిలకించేందుకు హైదరాబాద్ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు, సందర్శకులు తరలివచ్చారు. గోల్కొండ కోటపై ఉన్న శ్రీజగదాంభిక అమ్మవారి ఆలయం వద్ద దర్శనం కోసం బారులుదీరారు. కోటలోని దర్బార్‌హాల్, రాణీమహాల్, అక్కన్న మాదన్న కార్యాలయ భవనం, రామదాసు బందిఖానా, నగీనాభాగ్ తదతర ప్రాంతాల్లో జనం నిండిపోయారు. గురువారం ఒక్కరోజే మూడు లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ11 లక్షలు చెక్కును శ్రీగోల్కొండ జగదాంబిక ఆలయ ఈవో వసంత, ట్రస్టు బోర్డు చైర్మన్ ఆకుల చంద్రశేఖర్‌కు మంత్రులు సురేఖ, పొన్నం అందజేశారు. అలాగే, కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని శ్రీకనకాల కట్టమైసమ్మ అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. బోనాలు, తొట్టెల ఉరేగింపుతో డప్పు వాయిద్యాలకు అనుగుణంగా వేలాది మంది నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు. మంత్రి కొండా సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్.. తొలి బోనం ఎత్తుకొని మహిళలకు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రులు మాట్లాడుతూ బోనాల పండుగలో తెలంగాణ వైభవాన్ని చూపిస్తామని వెల్లడించారు. పండుగ నిర్వహణకు ఈ సారి రూ.20కోట్ల బడ్జెట్‌ను విడుదల చేసినట్లు తెలిపారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. కాగా, వచ్చే నెల 2వ తేదీన నిర్వహించనున్న సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆలయ ఈవో, అధికారులు ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, సహాయ కమిషనర్, ఈవో గుత్తా మనోహర్ రెడ్డి తదితరులు సీఎంకు ఆహ్వాన పత్రిక అందజేశారు.

## అమరావతికి లక్ష్మీ కటాక్షం

- హిందూ ధర్మానికి సాక్ష్యంగా రాజధానిని నిర్మిస్తున్నాం
- ఈ స్థల మహత్యంతో అమరావతిని ఎవరూ కదిలించలేరు
- సాంకేతికతతో పాటు ఆధ్యాత్మికతకూ వేదికగా నవ నగరం
- టీటీడీతో కలసి రాష్ట్రంలో 5 వేల ఆలయాల నిర్మాణం: సీఎం చంద్రబాబు



**గుంటూరు, జూలై 16 :మీడియా టుడే**
'రాజధాని అమరావతికి జగన్నాథుడు వ చ్చాడు. ఆయన వెంటే లక్ష్మీదేవి కూడా వస్తుంది. అంటే అమరావతికి జగన్నాథుడి తోడుగా లక్ష్మీ కటాక్షం లభించబోతోంది. ఇక మన రాజధానికి తిరుగులేదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని పరిధి వెంకటపాలెంలో గురువారం నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో ఆయన పాల్గొన్నారు. రథాన్ని లాగేముందు పూరీలో జగన్నాథ స్వామికి చేసే ప్రత్యేక పూజలు ఇక్కడా నిర్వహించారు. రాజధాని నగర బృహత్ ప్రణాళికతో కూడిన చిత్రపటాన్ని తలపై పెట్టుకొని విశ్వనగరిగా అమరావతి ఎదగాలని సీఎం కోరుకున్నారు. సంప్రదాయ వస్త్రాల్లో హాజరైన చంద్రబాబు రథం ముందు భాగంలో బంగారు చీపురుతో ఊడ్చారు. అనంతరం జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర ఆశీనులైన రథాన్ని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి పి. నారాయణ, ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి తాడుతో లాగి రథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. 'అమరావతిని హిందూ ధర్మానికి సాక్ష్యంగా నిర్మిస్తున్నాం. ఈ స్థల మహాత్మ్యంతో అమరావతిని ఎవరూ కదిలించలేరు. ఇటు కృష్ణమ్మ, అటు స్వామివారి ఆలయం అమరావతికి శాశ్వత దీవెనలు అందిస్తున్నారు. అమరావతి రాష్ట్ర ఖ్యాతిని పెంచేదిగా, తెలుగు యువతకు ఉపాధినిచ్చే కల్పవల్లిగా వర్ధిల్లుతుంది' అని పేర్కొన్నారు. సమాజంలో విలువలు పడిపోతున్న సమయంలో, మానవ సంబంధాలు తగ్గిపోతున్న తరుణంలో ఎన్నో సమస్యలకు ఆధ్యాత్మికత ఒక్కటే సరైన పరిష్కార మార్గమని చెప్పారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించేందుకు టీటీడీతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా 5వేల దేవాలయాలను నిర్మిస్తున్నామన్నారు. ఉమ్మడి కుటుంబాలే భారతదేశ సంపద అని చెప్పారు. ఆధ్యాత్మక విలువలు, నిస్వార్థ సేవలో ఇస్కాన్, అక్షయపాత్ర సేవలు ప్రశంసనీయమని సీఎం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా, 16 రాష్ట్రాల్లో, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 25వేల ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో భోజనాలు ఏర్పాటు చేస్తోందని వివరించారు. అక్షయపాత్ర ద్వారా 25 ఏళ్లుగా 500 కోట్ల మందికి ఆహారం అందించారని కొనియాడారు. అక్షయపాత్రకే అన్న క్యాంటీన్ల నిర్వహణ అప్పగించామని, వాటిని అద్భుతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. అమరావతి, పోలవరం పూర్తి చేయాలన్న తన సంకల్పాన్ని నెరవేర్చాలని జగన్నాథుడిని సీఎం వేడుకున్నారు.

## ముందుచూపు లేకే విద్యుత్తు కోతలు


- అప్రకటిత కోతలతో ప్రజలకు ఇబ్బందులు
- విద్యుదుత్పత్తి కేంద్రాల్లో బొగ్గు నిల్వలు లేవు
- అన్ని రంగాల్లో కాంగ్రెస్ సర్కార్ విఫలం: హరీశ్



**హైదరాబాద్, జూలై 16 మీడియా టుడే**
కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు చూపు లేక పోవడం వల్లే రాష్ట్రం అంధకారంలో ఉందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అప్రకటిత విద్యుత్తు కోతల వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఆర్ఎస్ పాలనలో కరెంటు పోతే వార్త అని.. ఇప్పుడు కరెంటు ఉంటే వార్త అన్నట్టుగా పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రాల్లో బొగ్గు అందుబాటులో లేకపోవడం వల్లే కరెంటు కోతలు విధించాల్సిన పరిస్థితి నెలకొంద న్నారు. కొత్తగూడెం, కాకతీయ, భద్రాది, యాదాద్రి పవర్ స్టేషన్లలో వారం రోజులకు మించి బొగ్గు నిల్వలు లేవని చెప్పారు. నీటి నిల్వ, బొగ్గు సరఫరా, విద్యుత్తు కేంద్రాల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమీషన్ల కక్కుర్తితోనే గ్రీన్ ఎనర్జీ పాలసీ అమలు చేయకుండా పారిశ్రామిక వేత్తలను ఇబ్బందిపెడుతున్నారని దుయ్యబట్టారు. సింగరేణి వెబ్‌సైట్ మూసివేసి బొగ్గు సరఫరా, నాణ్యత వివరాలు బయటకు రాకుండా చేశారని మండిపడ్డారు. నాణ్యమైన సింగరేణి బొగ్గును తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు పంపుతున్నారని విమర్శించారు. తెలంగాణ రైతులను మరో సారి చీకట్లోకి నెట్టే కుట్ర జరుగుతోందని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ పాలన అంటే సమైక్య రాష్ట్రంలో ఉన్న విద్యుత్తు కష్టాలను మళ్లీ తీసుకురావడమేనా అని ప్రశ్నించారు.

## ట్రంప్‌ను అంతం చేస్తాం..

### ఇరాన్‌లో హోర్డింగ్‌పై హెచ్చరిక



**న్యూఢిల్లీ, జులై 16 :మీడియా టుడే**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శవపేటికలో ఉన్నట్టున్న చిత్రాన్ని ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఓ హోర్డింగ్‌పై ప్రదర్శించడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ట్రంప్‌ను అంతం చేస్తామన్న హెచ్చరికను ఇంగ్లిష్, పర్షియన్ భాషల్లో చిత్రంపై రాశారు. ఎంఘిలాబ్ స్క్వేర్ ప్రాంతంలోని ఓ హోర్డింగ్‌పై ఈ వార్నింగ్‌ను ప్రదర్శించారు. మినాబ్‌కు చెందిన చిన్నారుల స్మృత్యర్థం అని కూడా చిత్రంపై రాశారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై జరిగిన తొలి దాడిలో మినాబ్ నగరంలోగల ఓ స్కూల్లోని విద్యార్థులు కూడా మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనను ఉద్దేశిస్తూ బిల్‌బోర్డుపై నిరసన కారులు ఈ హెచ్చరిక చేశారు. ట్రంప్‌ను చంపేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఇజ్రాయెల్ కొద్ది రోజుల క్రితమే యూఎస్‌ను హెచ్చరించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇజ్రాయెల్ నిఘా వర్గాలు అమెరికాను ఈ మేరకు అప్రమత్తం చేసినట్టు తెలుస్తోంది. ట్రంప్‌నకు ముప్పు ఉండవచ్చనే సంకేతాలు అమెరికా నిఘా వర్గాల దృష్టికి కూడా వచ్చినట్టు సీఎన్ఎన్ వార్తాసంస్థ ఒక కథనాన్ని ప్రచురించింది. అయితే, ట్రంప్‌ను అంతం చేసేందుకు ప్రత్యేకంగా కుట్ర జరుగుతోందని ఇజ్రాయెల్ హెచ్చరించడం ఇదే తొలిసారని అమెరికా మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ కథనాలు వైరల్ అయిన కొద్ది సేపటికే ట్రంప్ ఇరాన్‌కు గట్టి వార్నింగ్ కూడా ఇచ్చారు. ఇరాన్ వైపు 1000 మిసైల్స్‌ను గురిపెట్టి ఉంచామని అన్నారు. తనను టార్గెట్ చేస్తే మరిన్ని మిసైల్స్ ఇరాన్ వైపు దూసుకొస్తాయని హెచ్చరించారు.

## 'సర్' ముగిసాకే స్థానిక ఎన్నికలు

### హైకోర్టుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నివేదన




**అమరావతి, జూలై 16 : మీడియా టుడే**
రాష్ట్రంలోని స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల ఎన్నికల నిర్వహణకు సంబంధించి పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబరు 6వ తేదీకి వాయిదా వేసింది. ఈమేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్ కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. బీసీ జనగణన చేపట్టడంతోపాటు తదనుగుణంగా రిజర్వేషన్ ఖరారు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఏపీ బీసీ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు 2025లో పిల్ దాఖలు చేశారు. అలాగే రాష్ట్రంలోని 13,325 గ్రామ పంచాయతీలు, 123 పట్టణ స్థానిక సంస్థల పదవీకాలం త్వరలో ముగియనుందని, వాటి ఎన్నికల నిర్వహణకు ఆదేశాలివ్వాలంటూ న్యాయవాది తాండవ యోగేశ్ మరో పిల్ వేశారు. వీటిపై హైకోర్టు గురువారం విచారణ జరిపింది. ఎస్ఈసీ తరపున న్యాయవాది అశ్వనీకుమార్ వాదనలు వినిపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) జరుగుతోందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. సర్ ప్రక్రియ ముగిసి ఓటర్ల జాబితా తమకు అందాకే స్థానిక ఎన్నికల ప్రక్రియను చేపట్టగలమని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ.. సామాజిక స్థితిగతులపై జరుపుతున్న సర్వే పూర్తయిందని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీ కోటా ఖరారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య (రాజీవ్ రంజన్ మిశ్రా) కమిషన్ త్వరలోనే నివేదిక ఇస్తుందని.. ఆ డేటా ఆధారంగా రిజర్వేషన్ ఖరారు చేసి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుందన్నారు. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేస్తామన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. విచారణను వాయిదా వేసింది.

మీడియా టుడే
శుక్రవారం, జూలై 17, 2026

# విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ధర్నా

**-విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9 ఆర్ఆర్ యాక్ట్ ను రద్దు చేయాలి - -పల్లగొర్ల మోదీరాందేవ్ బాబా**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 16:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9 ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని వేల మంది విద్యార్థులతో రామన్నపేటలో మహా ధర్నా నాయకులకు పోలీసులకు వాగ్వాదం తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎం పి ఆర్.కృష్ణన్న,బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ ఆదేశం అనుసారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం జిల్లా అక్కెనపల్లి సైదులు, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య,టిఆర్ఎస్ నాయకులు సురేష్, అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.రామన్నపేట సుభాష్ సెంటర్లో మహాధర్నా రాస్తారోకో చేశారు. విద్యార్థులు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9 ను ఆర్ఆర్ యాత్రను రద్దు చేయాలన్నారు, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి, పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానికమూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చెలమతనం లేదు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు. ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్పై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల లక్షల భరోసా కార్డు ఇవ్వాలి,100 రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిలువున ముంచింది హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి విద్యారంగానికి నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఎం పి ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరి స్తున్నాం, ఈ సమావేశంలోబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య,టి ఎస్ ఎస్ ఏ ఊరెళ్ళ మహేష్ బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, జినుకల కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు సురేష్, మనీష్,అనిత, లింగస్వామి, వినయ్,వెంకటే, భాస్కర్,రమాదేవి, ఉషశ్రీ,ఉదయ్ శ్రీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 16:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కట్టుబడి పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ,మహిళా స్వయం సహాయక సంఘాలను ఎస్ హెచ్ జి ఎస్ మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత,వడ్డీలేని రుణాలు,స్వయం ఉపాధి అవకాశాలు, వ్యాపారాభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తూ మహిళలను స్వావలంబన దిశగా తీసుకెళ్తోందన్నారు. అలాగే ఇందిరా మహిళా శక్తి, మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రజాపాలన హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోందని పేర్కొన్నారు .ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి మహిళ సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,వైస్ చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల-వెంకటేశ్వర్లు, అడిషనల్కలెక్టర్ భాస్కరరావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ,మార్కెట్ కమిటీ



చైర్పర్సన్ రేఖా-బాబురావు భువనగిరి పి ఎ సి ఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి,కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఫారాల సేకరణ, ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

**విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి: అదనపు కలెక్టర్ వినోద్ కుమార్**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి**
**రమేష్ రెడ్డి జూలై16**

వనపర్తి మండలంలోని చిట్యాల, చిమనగుంటపల్లి గ్రామాల్లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, ఆన్లైన్ డేటా నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం చిన్నగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, పూర్తి చేసిన ఫారాలను త్వరితగతిన సేకరించాలని ఆదేశించారు. సేకరించిన ఫారాల వివరాలను రోజువారీగా ఆలస్యం లేకుండా ఆన్లైన్లో నమోదు చేసి, పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫారాలు నింపడంలో ప్రజలకు ఎదురయ్యే సందేహాలను బీఎల్ఓలు నివృత్తి చేసి, అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసేందుకు గ్రామపంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల ఆకస్మిక తనిఖీ అనంతరం చిమనగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, రుచి, మెనూ అమలుపై విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.8 వనపర్తి తహసీల్దార్ రమేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, బూత్ లెవల్ అధికారులు బి ఎల్ వో లు , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దు

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్నగర్, జూలై16(మీడియా టుడే):-** మహబూబ్ నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్ఏలకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఅర్ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా అలసత్వం వహించరాదని స్పష్టం చేశారు. బూత్ స్థాయిలో ఒక్క ఓటరుకూడా నష్టపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని ఆయన సూచించారు. "సమయం ఉంది కదా అని అలసత్వం వహిస్తే ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు. అత్యధిక శాతం (ఎస్ఐఆర్) ప్రక్రియ పూర్తి చేసిన సయ్యద్ ముస్తాక్ అలి ని ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శులు సాయి బాబా, రాములు యాదవ్, మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫయాజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యానిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్ , వివిధ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు తదితరులు



పాల్గొన్నారు.

# SIR గడువు పొడగింపును వినియోగించుకోవాలి: KLR

**ఆన్ లైన్ దరఖాస్తు పూర్తి చేస్తే ఎన్యూమరేషన్ ఫామ్ అవసరం లేదు.**

**ఆగస్టు 3 చివరి తేదీ... అక్టోబర్ 12న తుది ఓటర్ల జాబితా**



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ),**
**జూలై 16 న్యూస్,**

రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) గడువును మరో పదిరోజులు పొడగించటంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జూలై 24 నుంచి ఆగస్టు 3 వరకు గడువును పొడగించటం వల్ల ప్రతీ ఓటర్ తమ ఓటును అప్ డేట్ చేసుకోవాలని ఖూ= సూచించారు. తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.తప్పులు లేకుండా ఎన్యూమరేషన్ ఫామ్స్ నింపి దీూాలకు ఇవ్వాలని కోరారు. ఆన్ లైన్ దరఖాస్తు చేసుకున్న వారు మ్యానువల్ గా ఎన్యుమరేషన్ ఫామ్స్ నింపాల్సిన పని లేదని లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితాను ఆగస్టు 10న ప్రచురించనున్నారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించి సెప్టెంబర్ 9 వరకు సవరణలు, కొత్త దరఖాస్తులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేసి తుది జాబితాను అక్టోబర్ 12న అధికారికంగా విడుదల చేస్తారని కిచ్చెన్నగారు తెలిపారు.డిజిటలైజేషన్ ఇప్పటి వరకు 50 శాతానికి పైగా పూర్తి అయిందన్నారు. మిగతా ఓటర్లు సైతం ఎన్యూమరేషన్ ఫామ్స్ పూర్తి చేసి ఇవ్వటం, ఆన్ లైన్ దరఖాస్తులను పూర్తి చేసి ఓటును కాపాడుకోవాలని ఖూ= విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ దీూా లు ఆగస్టు 3 వరకు అప్రమత్తంగా ఉండి ప్రజలకు, ఓటర్లకు అవగాహన కల్పించి... దీూాలకు సహకరించాలని లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు సూచించారు.

# జగిత్యాలలో భూ వివాదం కలకలం

**నకిలీ యాజమాన్య ధ్రువపత్రాలతో రిజిస్ట్రేషన్లా...?**

**మున్సిపాలిటీ -సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పని తీరు పై తీవ్ర ఆరోపణలు..**

**47 ఏళ్లుగా కుటుంబ ఆధీనంలో ఉన్న భూమిపై ఇతరుల పేర్లతో**

**రిజిస్ట్రేషన్లు జరిగాయని బాధితుడి ఆరోపణ**

**నకిలీ యాజమాన్య ధ్రువపత్రాలు జారీ చేసి**

**భూ ఆక్రమణకు సహకరించారంటూ అధికారులపై అనుమానాలు...**

**ఏసీబీ, విజిలెన్స్ విచారణ జరిపించాలని ప్రజల డిమాండ్..**



**జగిత్యాల మీడియా టుడే జూలై 16**

జగిత్యాల పట్టణంలో భూ మాఫియా కార్యకలాపాలు రోజు రోజుకు పెరుగుతున్నాయనే ఆరోపణల మధ్య మరో భూ వివాదం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే కృష్ణానగర్కు చెందిన నల్మాస్ కిషన్ తన కుటుంబానికి చెందిన సర్వే నంబర్ 426లోని నాలుగు గుంటల భూమిని అక్రమంగా ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపిస్తూ జగిత్యాల మున్సిపాలిటీ మరియు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తారు. ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.బాధితుడు నల్మాస్ కిషన్ తెలిపిన వివరాల ప్రకారం, తన తల్లి అయిన నల్మాస్ లచ్చుమ్మ పేరుపై 1979లో నమోదైన డాక్యుమెంట్ నంబర్ 544/79 ఆధారంగా ఉన్న భూమిని గిఫ్ట్ డీడ్ ద్వారా 2017లో డాక్యుమెంట్ నంబర్ 4848/2017 కింద తన పేరుకు చట్టబద్ధంగా బదిలీ చేసుకున్నారు. అయితే ఇటీవల స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్లగా, కొందరు వ్యక్తులు ఆ భూమిని తాము కొనుగోలు చేశామని చెప్పడంతో అనుమానం వచ్చి రికార్డులను పరిశీలించిగా. సేకరించిన వివరాల ప్రకారం, 2016 జూన్ 7న అజ్మీరా రవి నాయక్ పేరిట డాక్యుమెంట్ నంబర్ 3595/2016 ద్వారా రెండు గుంటలు, మరియు అదే రోజు సంగపు హిమాచలం పేరిట డాక్యుమెంట్ నంబర్ 3064/2016 ద్వారా మరో రెండు గుంటల భూమి సర్వే నంబర్ 426లో రిజిస్ట్రేషన్ జరిగినట్లు ఉన్నది అని . అనంతరం ఈ భూములు ఇతర వ్యక్తులకు బదిలీ అయ్యాయని వాపోతున్నాడు..ఈ రిజిస్ట్రేషన్లకు ముందుగా ముందస్తు ప్రణాళిక ప్రకారం 2016 మే 26న జగిత్యాల మున్సిపాలిటీ నుంచి వాకెంట్ ల్యాండ్ ట్యాక్స్ నంబర్లు 1-3-80/ూ మరియు 1-3-80/ూ/1 ఆధారంగా యాజమాన్య ధ్రువపత్రాలు పొందినట్లు రికార్డులు చూపుతున్నాయని, ఆ ధ్రువపత్రాల ఆధారంగా చేసుకుని రిజిస్ట్రేషన్లు జరిగాయని బాధితుడు ఆరోపిస్తున్నారు. ఈ ప్రక్రియలో అప్పటి ప్రజాప్రతినిధులు, మధ్యవర్తులు మరియు కొంతమంది అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ప్రస్తుతం కూడా ఎన్కంబరెన్స్ సర్టిఫికేట్ (ఈసీ)లో సర్వే నంబర్ 426లోని నాలుగు గుంటల భూమి నల్మాస్ లచ్చుమ్మ మరియు నల్మాస్ కిషన్ పేర్లపైనే ఉన్నట్లు కనిపిస్తోందని బాధితుడు పేర్కొన్నారు. అలాంటి పరిస్థితిలో ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రిజిస్ట్రేషన్కు ముందు లింక్ డాక్యుమెంట్లు, యాజమాన్య ఆధారాలు, సంబంధిత రికార్డులు పరిశీలించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, ఈ వ్యవహారంలో ఆ ప్రక్రియ సక్రమంగా జరిగిందా ..? లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటనపై జగిత్యాల ప్రజల్లో తీవ్ర బయఆందోళన లు వ్యక్తం అవుతున్నాయి. అక్రమ రిజిస్ట్రేషన్లు, అనుమానాస్పద మ్యుటేషన్లు, మధ్యవర్తుల పాత్ర, అధికారుల బాధ్యత వంటి అంశాలపై ఏసీబీ మరియు విజిలెన్స్ శాఖలతో సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నిజానిజాలు వెలికితీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుడికి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.ఇదిలా ఉండగా, ఈ ఆరోపణలపై జగిత్యాల మున్సిపాలిటీ మరియు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారుల అధికారిక స్పందన అందాల్సి ఉంది. పూర్తి స్థాయి విచారణ అనంతరం మాత్రమే వాస్తవ పరిస్థితులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఎస్.వి.నూకరాజుకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 16 :**



దీర్ఘకాలిక వాపు సంబంధిత వ్యాధుల చికిత్స కోసం పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి శ్రీధరాల వి. నూకరాజును డాక్టరేట్ వరించింది. 'దీర్ఘకాలిక వాపు సంబంధిత వ్యాధుల చికిత్స కోసం, వాహకం ద్వారా పనిచేసే వినూత్నమైన స్థానిక (టాపికల్) టెరిఫ్లునోమైడ్ ఔషధ రూపాల అభివృద్ధి' అనే శీర్షికతో ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అధ్యాపకుడు డాక్టర్ పవన్ కుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ నూకరాజు పరిశోధన, దైహిక దుష్ప్రభావాలను కనిష్ట స్థాయికి తగ్గిస్తూ, ఔషధాన్ని నేరుగా ప్రభావిత ప్రాంతానికి చేరవేసే లక్ష్యంతో, రుమటాయిడ్ ఆర్థరైటిస్, అటోపిక్ డెర్మటైటిస్ చికిత్స కోసం టెరిఫ్లునోమైడ్ యొక్క వినూత్న స్థానిక ఫార్ములేషన్లను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించిందని తెలియజేశారు. ఈ అధ్యయనం, ఆశాజనకమైన చికిత్సా పనితీరుతో, సురక్షితమైన, లక్షిత, రోగికి అనుకూలమైన చికిత్సా పద్ధతులను అందిస్తూ, వ్యాధి-నిర్దిష్ట స్థానిక ఫార్ములేషన్లను విజయవంతంగా అభివృద్ధి చేసిందన్నారు. ఈ పరిశోధన భవిష్యత్ క్లినికల్ అభివృద్ధి, వాణిజ్యీకరణకు బలమైన సామర్థ్యాన్ని కూడా ప్రదర్శిస్తోందని, తద్వారా స్థానిక ఔషధ పంపిణీ పరిశోధనకు ఒక ముఖ్యమైన తోడ్పాటును అందిస్తుందని వివరించారు. డాక్టర్ నూకరాజు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆగస్టు 3 వరకు సర్ (SIR) గడువు పొడిగింపు

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 16**

రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమం షెడ్యూల్ను భారత ఎన్నికల సంఘం సవరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. కొత్త షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు (దీూాలు) ఆగస్టు 3వ తేదీ వరకు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను సేకరిస్తారని వెల్లడించారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా, అనర్హుల పేర్లు నిబంధనల ప్రకారం తొలగించే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇంటింటి సర్వే, ఫీల్డ్ వెరిఫికేషన్, దరఖాస్తుల పరిశీలన వంటి ప్రతి దశను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి దీూా తన పరిధిలోని అన్ని ఇళ్లను తప్పనిసరిగా సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రజల నుంచి అందిన దరఖాస్తులను ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థులకు డైరీల పంపిణీ

## డాక్టర్ ముత్తు వేముల



**చిలుకూరు జూలై 16 (మీడియా టుడే)–: రిపోర్టర్**

చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మిజోరం సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్, పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ ముత్తు వేముల డైరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ముత్తు వేముల మాట్లాడుతూ, విద్యార్థుల దినచర్య, చదువు ప్రణాళిక, లక్ష్య సాధనకు డైరీ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే డైరీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయాన్ని పెంపొందిస్తూ విద్యాభివృద్ధికి దోహదపడే ఒక ముఖ్యమైన సాధనమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ తమ అభ్యాసాన్ని డైరీలో నమోదు చేసుకుంటూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల విద్యాధికారి ఎన్.జీ. శివకుమారి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వెంకటరమణ, ఉపాధ్యాయులు టి.వై.ఎల్.ఎన్. స్వామి, చందా రాములు, డి. వెంకట్ రెడ్డి, ఎన్. పరిమళమ్మ, కె. వెంకన్న, కదిరి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని డాక్టర్ ముత్తు వేములకు కృతజ్ఞతలు తెలిపారు.

# 4 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు శంకుస్థాపన

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 16.**



మెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. మెదక్ పట్టణంలోని టీజీటీడబ్ల్యూయూ ఆర్జేసీ (బాలికల) కళాశాలలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హాస్టల్ భవనం, ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్, సీసీ రోడ్లు, యార్డ్ లైటింగ్ తదితర అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రైవేట్ స్థాయికి తీసుకెళ్లేలా నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి రంగాల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు గంట సంపత్, అనిస్ ఫాతిమా, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం పాపన్నపేట మండలం పోడుచంపల్లి గ్రామంలో మత్స్యకార సంఘ సభ్యులకు సభ్యత్వ కార్డులను పంపిణీ చేసి, కొత్తగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తర్వాత పాపన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు.

# మల్లూరు శ్రీనివాస్ దశదినకర్మలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 16:**



మెదక్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మల్లూరు జగదీష్ తండ్రి మల్లూరు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, గురువారం మెదక్ పట్టణంలోని జీకేఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ఆయన దశదినకర్మ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లూరు శ్రీనివాస్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం మల్లూరు జగదీష్, ఆయన సోదరుడు నగేష్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్యరెడ్డి, మాజీ ఏడుపాయల దేవస్థానం చైర్మన్ బాల గౌడ్, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సోములు, చంద్రమోహన్ గౌడ్, ఇస్మాయిల్, కిరణ్ గౌడ్, గంజి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో కర్క్యులం లైఫ్ స్కిల్స్ కార్యక్రమాన్ని నిర్వహణ

**జగిత్యాల మీడియా టుడే- జూలై 16**






జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో కర్క్యులం పాఠశాల బ్రాంచ్ 2 లో లైఫ్ స్కిల్స్ ప్రోగ్రాం నిర్వహణలో భాగంగా విద్యార్థులకు పాఠశాలలో పాఠ్యాంశాల గురించే కాకుండా సమాజంలో వారు ఏ విధంగా జీవించాలో అందుకు కావలసిన నైపుణ్యత కూడా నేర్పిస్తామని భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నంత స్థానంలో ఉండే విధంగా కృషి చేస్తామని ఐస్ బ్రేకింగ్, మెమొరీ టెక్నిక్స్, హైజాన్ మరియు క్లీన్లినెస్, రెస్పెక్ట్ టీచర్స్ అండ్ పేరెంట్స్ ఎమోషన్స్, మొదలగు భాగాలుగా విభజించి విద్యార్థులకు ఆవాగాహన కల్పిస్తూ అన్ని రకాలుగా వారికి దశలవారీగా నేర్పించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ సారిక అన్నారు .. ఈ కార్యక్రమంలో ఎ. జి. ఎం..రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సారిక, లైఫ్ స్కిల్స్ ట్రైనర్ జీవన్ సందీప్ అకాడమిక్ కోఆర్డినేటర్ మమత, నాగరాజు, ఐపీఎల్ ఇన్చార్జి కిరణ్, ప్రైమరీ ఇంచార్జ్ రేవతి తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్



నిర్మల్ మీడియా టుడే జూలై 16, 2026

ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి అర్హుడికి చేరేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలు, అట్రాసిటీ కేసులు, భూ సమస్యలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశానికి ముందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటాలకు చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, కమిషన్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతి, అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు, ఛార్జిషీట్ల దాఖలు, బాధితులకు పరిహారం చెల్లింపు తదితర అంశాలపై శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల వివరాలు, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం, కులాంతర వివాహాల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద జాబ్‌కార్డుదారులకు కల్పిస్తున్న ఉపాధి వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఆలస్యం లేకుండా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేసి బాధితులకు పరిహారం సకాలంలో అందేలా చూడాలని సూచించారు. ప్రతి నెల చివరి వారంలో మండల స్థాయిలో సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ కింద జాబ్‌కార్డు కలిగిన ప్రతి కూలీకి తగిన పని దినాలు కల్పించాలని, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన అభివృద్ధి నిధులు ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే ముఖ్యమంత్రితో మాట్లాడి విడుదలయ్యేలా కృషి చేస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ కామన్ మెనూ అమలు చేస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం, కులాంతర వివాహాల ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 4,306 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఎస్సీ, ఎస్టీ కూలీలకు ఉపాధి కల్పనలో నిర్మల్ జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందన్నారు. బ్యాంకుల ద్వారా 199 ద్విచక్ర, త్రిచక్ర విద్యుత్ వాహనాలను ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అందించినట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతోందని, వివిధ దశల్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, 60 సంవత్సరాలు పూర్తి చేసిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, డీఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డీఎస్పీ శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు స్మార్ట్ క్లాస్‌రూమ్‌లను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలి

**నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి**

**హెచ్‌డీఎఫ్‌సీ సీఎస్ఆర్ నిధులతో జిల్లాలో రూ.1.35 కోట్ల వ్యయంతో 16 ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్‌రూమ్‌ల ఏర్పాటు**

**మద్రికుంట కేజీబీవీలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించిన నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి వనపర్తి**

**జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 16**

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి గురువారం వనపర్తి జిల్లా మద్రికుంట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ప్రారంభించారు. అనంతరం స్మార్ట్ బోర్డు పై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంతకాన్ని చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీఎస్ఆర్ నిధుల ద్వారా జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం రూ.1.35 కోట్ల వ్యయంతో 16 స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో ఎంపీ ముచ్చటించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తమ చిన్నతనంలో ఇలాంటి స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, ఆధునిక సౌకర్యాలు అందుబాటులో లేవని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతికతను విద్యాభ్యాసంలో వినియోగించుకొని విజ్ఞానాన్ని మరింత పెంపొందించు కోవాలని సూచించారు. స్మార్ట్ క్లాస్‌రూమ్‌ల ద్వారా బోధన మరింత ప్రభావవంతంగా మారి విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ కుమార్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్ మహబూబ్‌నగర్ క్లస్టర్ హెడ్ ప్రవీణ్ కుమార్ ఝా , జీఐబీ స్టేట్ హెడ్ పీ. జే. శ్రావణ్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ సీహెచ్ వెంకటేష్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా రాయల చంద్రశేఖర్ రెండవ వర్ధంతి సభ

**-పోటు రంగారావు కార్యదర్శి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ**

**-జెన్ జెడ్ ఉద్యమం, రాయల చంద్రశేఖర్ పోరాట స్ఫూర్తితో సమ సమాజం స్థాపన కోసం ప్రజలు పోరాడాలి**

**-సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు కేజీ రామచంద్ర పిలుపు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

దేశంలో పెరిగిపోతున్న దోపిడీ, అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, బాధ్యులైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాని నరేంద్ర మోడీ హోంశాఖ మంత్రి అమిత్ షా లు రాజీనామా చేయాలని అసమానతలు, డ్రగ్స్ కుంభకోణాలు ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జన్ జడ్ ఉద్యమం ద్వారా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో యువతరం నిర్వహిస్తున్న పోరాటాలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంపూర్ణమైన మద్దతును తెలియజేస్తూ, యువతరం సోనం వాంగ్ చుక్, అభిజిత్ దీప్కేతదితరులు చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష పోరాటాలు విజయవంతం కావాలని వారికి విప్లవ జేజేలు తెలియజేస్తున్నామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ నాయకులు కేజీ రామచందర్‌లి పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మంలో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చెల రంగయ్య అధ్యక్షతన పార్టీ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ కేంద్ర కన్వీనర్ రాయల చంద్రశేఖర్ రెండవ వర్ధంతి జరిగింది. సభలో రాయల చంద్రశేఖరకు హాజరైన సభకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన చిత్రపటానికి పుష్ప గుచ్ఛాలుంచి ఘనంగా నివాళులర్పించారు. కేజీ రామచంద్ర హాజరై మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రజలను ప్రపంచ కుబేరులైన అదాని అంబానీ లను ప్రోత్సహించి అన్ని వనరులనుదోపిడి చేస్తున్నారని ప్రజలు చైతన్యవంతమై దేశాన్ని కాపాడుకోవడం కోసం ప్రజా ఉద్యమాలలోకి రావాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పుష్కరకాలం గడిచినప్పటికీ దేశంలో ప్రజలు అధోగతిపాలై అన్ని రంగాలు పెట్టుబడి దారీ వర్గాలు చేజిక్కించుకొని దేశాన్ని నిలువుదో పిడి చేస్తున్న ప్రధాని మోడీ మౌనవహిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ పరిస్థితులలో రాయల చంద్రశేఖర్ యొక్క పోరాట స్మృతులను సింహావలోకనం చేసుకుంటూ, చారిత్రాత్మకమైన ఢిల్లీ సరిహద్దుల్లో కొనసాగిన రైతాంగ పోరాటంలో రాయల చంద్రశేఖర్ పాల్గొన్నారని అన్నారు. గోదావరి లోయ రైతాంగ పోరాటంలో రాయల సుభాష్ చంద్రబోస్, రాయల వెంకటనారాయణ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులని వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని నూతన ప్రజాస్వామ్య విప్లవానికి అంకితమయ్యాడని అన్నారు. రాయల చంద్రశేఖర్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న సందర్భంలో దేశంలో ఎమర్జెన్సీ రావడంతో ఆయన అజ్ఞాత జీవితంలోకి పోవాల్సి వచ్చిందని అజ్ఞాత జీవితంలో ప్రతిఘటన పోరాట యోధుడిగా విప్లవ ప్రస్తానాన్ని కొనసాగించాడని ఆయన అన్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు,ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ, ఎమర్జెన్సీ అనంతరం లీగల్ బహిరంగ అవకాశాలు రావడంతో రాయల చంద్రశేఖర్ను లీగల్ గా పని చేయించాలని పార్టీ నిర్ణయించిందని ఈ నిర్ణయం లో భాగంగా రాయల చంద్రశేఖర్ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగాను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగాను పనిచేశాడని ఆ తర్వాత అఖిలభారత యునైటెడ్ కిసాన్ సభ జాతీయ కన్వీనర్ గా ఎన్నికైనడని పార్టీ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్గా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా కూడా పనిచేశాడని అన్నారు. పార్టీ బాధ్యతలను ఇచ్చినప్పుడు హైదరాబాదు, వరంగల్,గుంటూరు, పశ్చిమగోదావరి, తూర్పుగో దావరి జిల్లాలలో వ్యూ హాత్మక ప్రాంతంలో దళనాయకుడిగా పని చేసినాడని, చంద్ర కృష్ణమూర్తి 1996లో ఎన్కౌంటర్లో అమరుడైనప్పుడు పార్టీ కోరిన వెంటనే అక్కడికి వెళ్లి ఇవాత్మక ప్రాంతా బాధ్యతలు చేపట్టాడని పార్టీ నాయకత్వం ఏ బాధ్యతలు అప్పజెప్పిన వాటిని చంద్రశేఖర క్రమశిక్షణగా అమలు చేసేవాడని ఇది చంద్రశేఖర్ నుండి నేర్చుకోవాల్సిందని ఆయన అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కే రమమాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ రెడ్డి ఆచరణ వాది కాదని పార్టీ చేస్తున్న విప్లవ కార్యాచరణ సరైన ఫలితాలను ఇస్తుందా లేదా అని నిరంతరం సృజన శీలంగా ఆలోచించేవాడని పార్టీ ఆచరిస్తున్న ప్రతిఘటన పోరాట పందా ముందుకు పోతున్నదా లేదా అని గతి తారీకు భౌతిక దృష్టితో ఆలోచించేవాడని దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ ప్రతిఘటన పోరాట పంథా కార్యకర్తల చేతనే దళాలు ఏర్పాటు చేసుకునే స్థితిలోనే ఎందుకు కొనసాగుతున్నదని ప్రశ్నించాడని అన్నారు. పార్టీ ఎందుకు ప్రజాగెరిల్ల సైన్యంగా మారడం లేదని ఆలోచించేవాడని కాలక్రమంలో కార్యకర్తల చేత కూడా దళాలు ఏర్పాటు చేయాలని నాయకత్వాన్ని ప్రశ్నించే వాళ్ళని ఈ రకంగా ఆలోచించే వాళ్ళల్లో ప్రశ్నించే వాళ్ళలో కలిసి పార్టీలో అంతర్గత సిద్ధాంత పోరాటం చేసేవాడని ఇది మనం చంద్రశేఖర్ నుండి నేర్చుకోవాల్సినదని ఆమె అన్నారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు చంద్ర అరుణ మరో కార్యదర్శి వర్గ సభ్యులు, సీనియర్ నాయకులు పాయం చిన్న చంద్రన్నతదితరులు మాట్లాడుతూ దేశ తీవ్రమైన ఆర్థిక రాజకీయ సామాజిక సంక్షోభంలో కూరుకుపోయిందని దీనికి బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షా నే బాధ్యులని వారు విమర్శించారు. ప్రజల జీవించే హక్కుకు భంగం కలిగిస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే నీటి పరీక్ష పేపర్ లీక్ చేసి అమ్ముకోవడం డబ్బులు దండుకోవటం వంటి కుంభకోణాలకు బాధ్యులైనటువంటి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను ఇంతవరకు శిక్షించకపోవడం పక్షపాత బుద్ధికి నిదర్శనమని వారు విమర్శించారు. ఇజ్రాయిల్ అమెరికా కలిసి ఇరాన్ పై ఇజ్రాయెల్, మూకుమ్మడిగా మారణాయుధాలతో హత్యలు చేయటం ప్రపంచ శాంతికి బంగ కరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు వామపక్ష మేధావులు విద్యార్థులు యువజనులు పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం వ్యతిరేక పోరాటాలు నిర్వహించాలని వారు పిలు నిచ్చారు. ఈ సభలో రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం, నాయని రాజు, కొత్తపల్లి రవి, ఆవుల వెంకటేశ్వర్లు, గుర్రం అచ్చయ్య,జి రామయ్య, ఆవుల అశోక్, జిల్లా నాయకులు బందెల వెంకయ్య, రేపాకుల శివలింగం,టీ ఝాన్సీ, అమర్లపూడి రాము, గంటా శ్రీనివాసరావు, కమ్మ కోమటి నాగేశ్వరరావు, బీరెల్లి లాజర్, సిహెచ్ శిరోమణి, జి లలిత,కే శ్రీనివాస్, పి శోభ, మలీదు నాగేశ్వరావు, తిమ్మిడి హనుమంతరావు, జాటోతు కృష్ణ,కల్లూరి కిషోర్ ఎస్ కే లాల్మియా, జి ధర్మ, వై గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. ఈ వర్ధంతి సభలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు గద్దం లక్ష్మణ్,యోగానందం, కంకణాల శ్రీనివాస్ , ప్రభు, పేరాల శ్రీకాంత్‌బృందం రాయల చంద్రశేఖర్ మీద, అమరవీరుల మీద విప్లవ గేయాలను ఆలపించినారు.

మీడియా టుడే
శుక్రవారం, జూలై 17, 2026

# భైంసా రూరల్ పోలీసుల వలలో ఇద్దరు గంజాయి స్మగ్లర్లు..150 గ్రాముల గంజాయి స్వాధీనం



**భైంసా, జూలై 16 మీడియా టుడే**
రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 150 గ్రాముల గంజాయి, ఒక మోటార్ సైకిల్, రెండు సెల్‌ఫోన్లు, ప్లాస్టిక్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. సీఐ ప్రవీణ్ కుమార్ వివరాల ప్రకారం.. నిషేధిత మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జూలై 15న హరియాలి పెట్రోల్ బంక్ సమీపంలో ఏస్సై సుప్రియ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. వారి వద్ద 150 గ్రాముల గంజాయి లభ్యమైంది.అరెస్టైన నిందితులు భైంసా పట్టణానికి చెందిన రాహుల్ కదం మరియు షేక్ సత్తార్గా పోలీసులు గుర్తించారు. వీరు మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతం నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, భైంసా పట్టణం మరియు పరిసర గ్రామాల్లో చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి యువతకు అధిక ధరలకు విక్రయించాలని యోచించినట్లు విచారణలో వెల్లడైంది.నిందితుల వద్ద నుంచి 150 గ్రాముల గంజాయి, హీరో ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ యా 18 01 జుజ 1699, రెండు మొబైల్ ఫోన్లు, ప్లాస్టిక్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన సూచించారు.

# అక్రమంగా పట్టా చేయించుకొన్న భూమి పట్టా ని రద్దు చేయాలి

**-కొడుకు, మనవడి నుండి ప్రాణ హాని ఉంది- రక్షణ కల్పించి న్యాయం చేయండి**

**-విలేఖరుల సమావేశంలో బాధితులు శివలా,తులసి బాయ్**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**
అక్రమంగా తన పొలం పట్టా చేయించుకున్నారని, దాన్ని రద్దు చేయాలని, కొడుకు, మనవడి నుండి ప్రాణ హానీ ఉందని, రక్షణ కల్పించి న్యాయం చేయాలని బాధితులు శివ లా వేడుకున్నాడు. కూసుమంచి మండలం రావిచేట్టు తండా కు చెందిన శివలా తన కోడలు తేజావత్ తులసి బాయి తో కలిసి ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కూసుమంచి రెవెన్యూ పరిధిలోని తమ వ్యవసాయ పొలంలో సాగు చేస్తుండగా తన కుమారులు కోడళ్ళు కలిసి నాపై దాడి చేసి విచక్షణా రహితంగా కొట్టి చంపుతామని బెదిరిస్తున్నారని శివలా ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు ప్రాణ హానీ ఉందని రక్షణ కల్పించాలని వేడుకున్నాడు. తులసి బాయి మాట్లాడుతూ...గత నెల జూన్ 5న ఆదివారం సాయంత్రం 4:15 నిముషాలకు నా పొలంలో వరి నారుకు నీళ్లు పెట్టేందుకు వెళ్ళానని , అదే సమయంలో మా మామ చేనును ట్రాక్టర్ తో దున్నెందుకు మా బావ, ఆయన కుమారుడు వచ్చారని తెలిపారు. ఆ పొలాన్ని మా మామను భయపెట్టి బలవంతంగా లాక్కున్నారని తెలిపారు. ఇది గ్రహించిన మా మామ ఆ పొలాన్ని నాకు కౌలుకు ఇచ్చారని, అతని బాగోగులు కూడా నేను ,నా కుమార్తెలు చూసుకుంటున్నామని తెలిపారు. రెండేళ్ల క్రితం నా భర్త రోడ్డు ప్రమాదంలో చనిపోయారని, నాకు అండదండలు ఎవరూ లేరని గ్రహించి, నాపై , ఆడపిల్లలపై దాడికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అసభ్యకరమైన పదజాలంతో




బూతులు తిడుతూ రాళ్లతో కట్టెలతో గాయపరుస్తున్నారన్నారని, మీ అంతు చూస్తాం. నిన్ను చంపి అయినా సరే ఈ పొలాన్ని స్వాధీనం చేసుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

# భర్త నుంచి ప్రాణహాని

**రక్షణ కల్పించాలని మహిళ విజ్ఞప్తి**

**పోలీసులను ఆశ్రయించిన న్యాయం జరగడం లేదు?**



**మందమర్రి, జూలై 16, (మీడియా టుడే ).**
కట్టుకున్న భర్త కాలయముడుగా మారుతున్నాడు. పట్టణంలోని ప్రాణహిత కాలనీ (షిర్కే ) కి చెందిన (శ్రీశైలం ) వల్ల తనకు, తన ఇద్దరు పిల్లలకు ప్రాణహాని ఉందని, అధికారులు, పోలీసులు వెంటనే స్పందించి రక్షణ స్వరూప రాణి కోరారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2012లో చీకటి శ్రీశైలంతో తన వివాహం జరిగిందని, అప్పటి నుంచి భర్త ఎలాంటి పనులు చేయకుండా తనను వేధింపులకు గురిచేస్తున్నాడని ఆమె ఆరోపించారు. వివాహానికి ముందు అతడు మరో ఇద్దరు మహిళలను వివాహం చేసుకున్న విషయం తనకు తెలియదని, మోసపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆరోగ్యమిత్రగా పనిచేస్తూ ఇద్దరు పిల్లలను పోషిస్తున్నానని తెలిపారు. ఇటీవల తన భర్త నుంచి తనకు బెదిరింపులు వస్తున్నాయని, అతని బావ చంద్రమౌళి కూడా అతనికి సహకరిస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని చెప్పారు. తనకు తన పిల్లలకు నా భర్త శ్రీశైలం వల్ల ప్రాణహాని ఉందని, వెంటనే రక్షణ కల్పించి న్యాయం చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఆమె కోరారు.

# ఎల్‌నినో ప్రభావం ఆయిల్ పామ్ తోటల్లో యాజమాన్య పద్ధతులు

**ఉద్యాన అధికారుల సూచనలు:-**



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**
ఈ ఏడాది సూపర్ ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో రైతులంతా ఎంతో ఆశతో సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటల్లో ప్రత్యేక యాజమాన్య పద్ధతులు పాటిం చడం ద్వారా మొక్కల్లో ఆరోగ్యాన్ని, ఉత్పాదకతలను నిలువరించే అవకాశం ఉంటుందని సూర్యాపేట జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య, సాంకేతిక అధికారి ముత్తినేని మహేష్ లు ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు.ఎల్ ని నో పరిస్థితుల్లో భూ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. పగటిపూట సాపేక్ష ఆర్ద్రత తగ్గుతుంది. దీని వల్ల వాతావరణంలో తీవ్రమైన కొరత ఏర్పడుతుందన్నారు.పొడి వాతావరణం పరిస్థితులు ఏర్పడి గెలలు పూర్తిగా తయారుకావు. మగ పుష్పగుచ్చాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు.3 సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న పామాయిల్ మొక్కలకు వేరు వ్యవస్థలు పైన నే ఉంటాయి కావునా పై మట్టి పొర ఎండిపోవడం వల్ల ఆ వేర్లు ప్రభావితమవుతాయి. పొడి వాతావరణ ఎక్కువ కాలం కొనసాగితే మొక్కల మనుగడకు ముప్పు వాటిల్లుతుందిన్నారు.
అదనపు నీటి పారుదల కొనసాగించకపోతే ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని చెప్పారు.

**అధికారుల సూచనలు :-**

1. రక్షణాత్మక నీటిపారుదల, తేమ సంరక్షణ చర్యలు పాటించాలని,క్రమం తప్పకుండా సూక్ష్మ పద్ధతిలో నీటిపారుదల జరిగేలా చూసుకోవాలని చెట్టు దీర్ఘకాలిక తేమ ఒత్తిడికి గురికాకుండా చూసుకోవాలన్నారు..


**2. మల్చింగ్ పద్ధతి పాటించాలి :-**
మొక్క మొదలు చుట్టూ కత్తిరించిన ఆకులు లేదా సేంద్రీయ జీవ పదార్థాంతో ఒక పొరగా కప్పటం వల్ల నేలలోని తేమ గణనీ యంగా ఆదా అవుతుందని, దీని వలన సూక్ష్మ వాతావరణాన్ని చల్లబరు స్తుందిని తద్వారా నీటి నష్టాన్ని తగ్గిస్తుందన్నారు.3. అదనపు పొటాషియం మోతాదు వేయడం: అధిక ఉష్ణో గ్రతల ఒత్తిడి ఉన్న కాలంలో తగినంత నీటిపారుదల లేకుండా అధికంగా ఎరువులు వేయకూడదు. నీటి ఒత్తి డిని తట్టుకోవడానికి ప్రతి చెట్టుకు ఇచ్చే సాధారణం కంటే 0.5కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అదనంగా అందించాలి.

**4. పరాగ సంపర్కం చేసే వీవిల్స్ ప్రభావం:**
అధిక ఉష్ణోగ్రతల వల్ల పరాగ సంపర్కం చేయు వివిల్స్ మనుగడ, విస్తరణ ప్రతికూలంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. ఇది అంతిమంగా పరాగ సంపర్కం సరిగ్గా జరగకపోవ డానికి, ఫలితంగా గెలలు విచ్ఛిన్నం కావడానికి దారి తీస్తుంది. కొత్తగా ఏర్పాటుచేసిన, ఒంటరి తోటల్లో వీటి స్థిరనివాసం తగ్గే అవ కాశం ఉంది, కావున తోటల్లో తేమను పెంచడానికి బిందు సేద్య వ్యవస్థలో అవుట్లెట్ తెరిచి ఉంచాలని, వేడి ఒత్తిడిని తగ్గించడానికి కోకో, వోక్క వంటి అంతర పంటలు వేసుకోవాలని సూచించారు.

# వటోలి ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.23 లక్షలు మంజూరు

**- గ్రామస్తులకు పత్రం అందజేసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

**భైంసా, జూలై 16 మీడియా టుడే :**
లోకేశ్వరం మండలంలోని వటోలి గ్రామంలో ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.23 లక్షల నిధులు మంజూరైనట్లు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలిపారు. గురువారం భైంసాలోని తన నివాసంలో వటోలి గ్రామస్తులకు మంజూరు పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆలయ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, శక్తిస్వరూపిణి ఎల్లమ్మ ఆలయ నిర్మాణం గ్రామానికి శుభపరిణామాలను తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.లోకేశ్వరం మండల బీజేపీ అధ్యక్షుడు, వటోలి మాజీ సర్పంచ్ సాయన్న మాట్లాడుతూ, ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్‌కు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని, గత రెండున్నర సంవత్సరాల్లో లోకేశ్వరం మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్, రహదారుల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించారని కొనియాడారు. అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని పేర్కొన్నారు.అనంతరం గ్రామస్తులు



ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వటోలి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సకాలంలో వర్షాలు కురవాలని బొడ్రాయమ్మకీ జలాభిషేకం

**కోదాడ, జూలై 16 (మీడియా టుడే)-:**
సకాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ కోదాడ పట్టణంలో గురువారం బొడ్రాయమ్మ తల్లికి ఘనంగా జలాభిషేకం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో



నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ, బొడ్రాయమ్మ తల్లి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, నూనె సులోచన, రాంశెట్టి కృష్ణవేణి, రంగు శిరీష, వివిధ పార్టీల నాయకులు పైడిమర్రి సత్తిబాబు, పైడిమర్రి వెంకటనారాయణ, రామినేని శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు, ఎండీ కాజా, ముత్యాలమ్మ తల్లి కమిటీ సభ్యులు వట్టివేళ్ల రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు తోట జ్యోతి శ్రీనివాస్, గంధం బాలేంద్ర పాండు, చీమ నరేష్, పి. ఏసుపాదం, కర్రీ సుబ్బారావు, నరసయ్య, ఒంటిపులి శ్రీను, ఉప్పుగళ్ల శ్రీనివాస్, పందిరి సత్యనారాయణ, జిల్లేపల్లి నాగేశ్వరరావు, వేముల రాముడు, తోట వెంకటేశ్వర్లు, సుంకర సత్యనారాయణ, మురళి పుల్లయ్య, ఓం శ్రీనివాస్, పురపాలక సంఘం సభ్యులు, కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆరుగురికి జరిమానా ఒకరికి జైలు శిక్ష

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 16 :**




ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో ఆర్మూర్ టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఏడుగురిని కోర్టులో హాజరు పరచగా ఆరుగురికి ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం 60000/- రూపాయల జరిమానా మరియు ఒక్కరికి నాలుగు రోజుల సాధారణ జైలు శిక్ష ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ విధించినారు. వాహనదారులు తమ వాహనాలకు మద్యం సేవించి నడపరాదని వాహనదారులకు మోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమాణాలు, జైలుశిక్షలు పెంచడం జరిగింది. ఆర్మూర్ పట్టణం నందు దుకాణ యజమానుదారులు తమ యొక్క దుకాణాలను నిర్మిత సమయంలోపు మూసివేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలను వాహనాలను ఇవ్వకూడదని ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# భైంసాలో శివ రామాలయ నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరు

**భైంసా జూలై 16 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



భైంసా పట్టణంలోని రామ్‌లీలా మైదానంలో నిర్మించనున్న శివ రామాలయానికి రూ.50 లక్షల నిధులు మంజూరైనట్లు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ తెలిపారు. గురువారం భైంసాలోని తన నివాసంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, కాలనీవాసులకు నిధుల మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. భైంసా పట్టణ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి, కౌన్సిలర్ చింతపండు రజిత మహేష్ మాట్లాడుతూ, శివ రామాలయ నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భైంసా పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేస్తున్నారని, ఆయన హయాంలో పట్టణానికి పెద్ద ఎత్తున అభివృద్ధి నిధులు మంజూరవుతున్నాయని కొనియాడారు.అనంతరం ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సందర్భంగా కాలనీవాసులు, కౌన్సిలర్లు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు రావుల రాము, కౌన్సిలర్ అమోల్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన వలిగొండ PACS నూతన చైర్మన్ పాలకవర్గం

**మీడియా టుడే వలిగొండ జూలై : 16**





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఏస్) నూతన పాలకవర్గం గురువారం రోజు అధికారికంగా కొలువుదీరింది.నూతన చైర్మన్‌గా గరిసె రవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వైస్ చైర్మన్‌గా జక్క జంగారెడ్డి, డైరెక్టర్లుగా బత్తిని లింగమ్మ, ఏమ్మే మల్లేశం, బూడిద పద్మ, కట్ట లింగస్వామి, గూడూరు మోహన్ రెడ్డి, వనగంటి జహంగీర్, బుగ్గ బీరప్ప, కల్లూరి చంద్రయ్య, బర్ల నర్సింహ, బంగారి మహిపాల్, వనం నర్సింహలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ గరిసె రవి మాట్లాడుతూ, భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి తమపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు. రైతులకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులకు వలిగొండ ప్రాంత ప్రజాప్రతినిధులు, సహకార సంఘ సభ్యులు, రైతులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.0

# ఖరీఫ్ కు మూసి ప్రాజెక్ట్ నీటి విడుదలకు షెడ్యూల్ ఖరారు

**మూడు దాఫాలుగా విడుదల**



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**
ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సాగునీరు అందించేందుకు మూసీ ప్రాజెక్టు అధికారులు నీటి విడుదల షెడ్యూల్‌ను ప్రకటించారు. గురువారం (జూలై 16) నుంచి కాలువల ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. మూడు దశల్లో నీటిని విడుదల చేయనున్నట్లు, ప్రాజెక్టులో నీటి నిల్వలను బట్టి అవసరమైతే నాలుగో తడిని కూడా అందిస్తామని ఈ ఈ బానోత్ యాదగిరి తెలిపారు.మొదటి దశలో జూలై 16 నుంచి ఆగస్టు 5 వరకు 20 రోజుల పాటు కాలువల ద్వారా నీటిని విడుదల చేయనున్నారు. అనంతరం 15 రోజుల విరామం ఇచ్చి, రెండో దశలో ఆగస్టు 20 నుంచి సెప్టెంబర్ 4 వరకు మరో 15 రోజుల పాటు నీటిని సరఫరా చేస్తారు. ఇక మూడో దశలో సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు 15 రోజుల పాటు నీటిని విడుదల చేయనున్నారు. మొత్తం మూడు దశల్లో రైతులకు సాగునీరు అందించేలా ప్రణాళిక రూపొందించారు.

**2.819 టీఎంసీల నీటి వినియోగం**
ప్రస్తుతం ప్రాజెక్టులో 640.92 అడుగుల నీటిమట్టం వద్ద 3.098 టీఎంసీల నికర నీరు అందుబాటులో ఉంది. మూడు దశల్లో మొత్తం 2.819 టీఎంసీల నీటిని వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం సుమారు 0.279 టీఎంసీల నికర నీరు మిగిలే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టులోకి వచ్చే వరద నీటి లభ్యతను బట్టి నాలుగో తడి విడుదలపై నిర్ణయం తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# కుంటాలలో బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (మీడియా టుడే) జూలై 16**

నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని ఓ గ్రామంలో 14 ఏళ్ల బాలికకు బాల్య వివాహం జరగనున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాలపై జిల్లా బాలల సంరక్షణ విభాగం, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు గురువారం గ్రామానికి చేరుకుని బాలిక కుటుంబ సభ్యులతో కౌన్సెలింగ్ నిర్వహించి బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. సందర్భంగా బాల్య వివాహాల వల్ల బాలికల శారీరక, మానసిక, విద్యా, ఆరోగ్యపరమైన అభివృద్ధిపై కలిగే ప్రతికూల ప్రభావాలు, అలాగే బాల్య వివాహ నిరోధక చట్టం–2006 ప్రకారం తీసుకునే చట్టపరమైన చర్యలపై కుటుంబ సభ్యులకు అధికారులు సమగ్రంగా అవగాహన కల్పించారు. అధికారుల సూచనలు, కౌన్సెలింగ్‌తో తమ తప్పును గ్రహించిన బాలిక తల్లిదండ్రులు, తమ కుమార్తెకు 18 సంవత్సరాలు పూర్తైన తర్వాత మాత్రమే వివాహం జరిపిస్తామని హామీ ఇస్తూ లిఖితపూర్వక స్వీయ ప్రకటన (సెల్ఫ్ డిక్లరేషన్) అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, చట్టం ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తికాకముందు వివాహం జరపడం నేరమని స్పష్టం చేశారు. బాల్య వివాహాలను నిర్వహించినా, ప్రోత్సహించినా లేదా సహకరించినా సంబంధిత వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని లేదా చైల్డ్ హెల్ప్‌లైన్--1098కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల అప్రమత్తతతోనే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి మురళి, సూపర్వైజర్ శ్రీజని, కౌన్సెలర్లు శైలజ, కరుణశ్రీ, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, సోషల్ వర్కర్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన కెరటం ప్రొ. ప్రభంజన్ ఆశయాలు చిరస్మరణీయం!

## అడుగు డిజిటల్ మీడియా ఆధ్వర్యంలో ఘనంగా ప్రథమ వర్ధంతి వేడుకలు

**పాలకుర్తి, (జనగామ), జూలై 16, మీడియా టుడే:–** ప్రజా చైతన్యానికి చిరస్మరణీయ దీప్తి, ప్రముఖ సామాజిక బహుజన ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్, విద్యావేత్త, మరియు సామాజిక శాస్త్రవేత్త అయిన ప్రొఫెసర్ ప్రభంజన్ కుమార్ యాదవ్ ప్రథమ వర్ధంతి జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో, తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం సాక్షిగా 'అడుగు డిజిటల్ మీడియా' ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక స్మరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, బహుజన నాయకులు, విద్యావంతులు పాల్గొని, ప్రభంజన్ కుమార్ యాదవ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సభలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రొఫెసర్ ప్రభంజన్ కుమార్ యాదవ్ గారు విద్యార్థి దశ నుంచే వామపక్ష, బహుజన సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై, సమాజంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (××ూ) వంటి అత్యున్నత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించినప్పటికీ, ప్రజా సేవ, సామాజిక న్యాయం కోసం ఆ పదవికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో, బహుజన చైతన్య యాత్రలో కీలకంగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ఒక పక్క జర్నలిజం ప్రొఫెసర్‌గా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దుతూనే, మరోపక్క సత్య శోధక విద్యాపీఠాన్ని స్థాపించి వెనుకబడిన వర్గాలకు బాసటగా నిలిచారని, చివరికి తన మరణానంతరం భౌతిక కాయాన్ని కూడా వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం జనగామ మెడికల్ కాలేజీకి దానం చేసి తుది శ్వాస వరకు ఆదర్శంగా జీవించారని వక్తలు శ్లాఘించారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు, బహుజన రాజ్యాధికారం కోసం ఆయన రగిల్చిన చైతన్య దీప్తి ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని నాయకులు స్పష్టం చేశారు. ప్రభంజన్ యాదవ్ గారు కలలుగన్న సామాజిక సమానత్వం, బహుజన సాధికారత సాధించడమే మనం ఆయనకు అందించే నిజమైన నివాళి అని, వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అడుగు డిజిటల్ మీడియా వారు ఇటువంటి మహనీయుడి స్మారకార్థం కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీ యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోమనాథ కళాపీఠం అధ్యక్షులు డా.



రాపోలు సత్యనారాయణ, ప్రజాసంఘాల నాయకులు గుమ్మడిరాజుల సాంబయ్య, పసునూరి నవీన్, సర్పంచులు పోశాల వెంకన్న గౌడ్, మహేందర్ నాయక్, కిరణ్, ఎఫ్ఎస్సిఎస్ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, పాము శ్రీనివాస్, సంగి వెంకన్న యాదవ్, గూడ దామోదర్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అశోక్ మహర్షి, తోడేటి ఆంజనేయులు, స్థానిక ప్రజలు, బహుజన బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రొఫెసర్ ప్రభంజన్ కుమార్ యాదవ్ అమర్ రహే అంటూ నినదించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్ సమన్వయం చేయగా, అడుగు డిజిటల్ మీడియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మార్గం సాయి సందేశ్ తేజ సభ అధ్యక్షత వహించారు.

# ఊరు మందమర్రి పోచమ్మ గుడి ఆవరణలో నూతన బోరు ప్రారంభం



**మందమర్రి, జూలై 16,(మీడియా టుడే ).**

ఊరు మందమర్రి 24 వ వార్డు పోచమ్మ గుడి దేవాలయంలో గురువారం నాడు నూతన బోర్ బావి ఓపెన్ చేయడం జరిగిందని అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ అన్నారు. ఈ పోచమ్మ గుడి దేవాలయంలో నీటి కొరత ఉందని ఊరు మందమర్రి కి చెందిన మహిళలు అందరు దగ్గరకొచ్చి మా గుడిలో నీళ్లు లేవు నీటి సౌకర్యం లేదని పోచమ్మ గుడి దేవునికి మొక్కినప్పుడు కనీసం నీళ్లు పోద్దాం అంటే చెంబుడు నీళ్లు లేవని వారు చెప్పారు. వెంటనే కార్మిక మంత్రి వివేక్ వెంకట స్వామికి,ఎంపీ గడ్డం వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి వెంటనే బోరు వేయించడం జరిగిందని. ఈ పోచమ్మ గుడి దేవాలయంలో నీటి సమస్య తీర్చడం జరిగిందని మంత్రి వివేక వెంకట స్వామికి ఎంపీ వంశీకృష్ణకు 24వ వార్డు ప్రజలు సంతోషం తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారని వారన్నారు. ఇవే కాకుండా మన మందమర్రి పట్టణంలో చేన్నూరు నియోజకవర్గంలో మంత్రి వివేక వెంకట్ స్వామి ఎంతో అభివృద్ధి చేస్తున్నారని వారు చేసిన అభివృద్ధి గతంలో ఎవరు ఏ నాయకుడు కూడా చేయలేదని ప్రతి పట్టణంలో ప్రతి వార్డు వార్డుకు మార్నింగ్ వాక్ తో తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఎక్కడికక్కడ వెంటనే అధికారులకు ఫోన్ చేసి ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తున్నాడని అలాగే మన ఎంపీ పెద్దపల్లి వంశీకృష్ణ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడని రైల్వే బ్రిడ్జిలు గాని ట్రైన్స్ గాని పెద్దపెల్లి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి చేసి చూపిస్తూ నియోజకవర్గంని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాడని తండ్రి కొడుకులు అటు పెద్దపల్లి కి ఎంపీ వంశీకృష్ణ,చెన్నూరు నియోజకవర్గానికి మంత్రి వివేక్ వెంకటస్వామి ఎంతో అభివృద్ధి సేవ చేస్తున్నారని వారు ఈ నియోజకవర్గానికి ఉండడం అదృష్టమని వారి నాయకత్వంలో చెన్నూరు నియోజకవర్గం మందమర్రి, పెద్దపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతున్నాయని ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమలరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడి మల్ల నర్సింగ్, దుర్గం ప్రభాకర్, నాగుల దుర్గయ్య, సత్తన్న తోటరాజు, అందెల రాజన్న, సంజీవ్, విజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,
24 వ వార్డుల ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంగెం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ జూలై : 16**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం -- బోలేపల్లి గ్రామాల మధ్య మూసి నదిపై నిర్మించనున్న సంగెం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. పనులు ప్రారంభించే ముందు భీమలింగం కత్వ వద్ద శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యేగా ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే సంగెం, బోలేపల్లి గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అన్ని కాలాల్లో సురక్షితమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. సుమారు రూ. 50కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ బ్రిడ్జికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరిపాలనా ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారని, రాష్ట్ర రోడ్లు ఢ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవతో పనులు ప్రారంభమయ్యేలా సహకరించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఈ బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా నిర్వహించేలా చర్యలు తీసుకుం టామని, ప్రస్తుతం నిర్మాణ పనులను ప్రారంభించామని ఎమ్మెల్యే వెల్లడించారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇ.ఇ ఆర్‌డబి సరితారాణి, భువనగిరి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.





## SIRపై కాంగ్రెస్ ప్రత్యేక చర్చ -- నూతన మండల అధ్యక్షులకు

# మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి ఘన సన్మానం

**భైంసా, జూలై 16 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఓటరు నమోదు ప్రక్రియను 100 శాతం విజయవంతం చేయాలని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తమ గ్రామంలో ప్రతి అర్హుడి ఓటు నమోదయ్యేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియమితులైన లోకేశ్వరం మండలానికి ముత్త గౌడ్, కుభీర్ మండలానికి మహిపాల్ రెడ్డి, భైంసా రూరల్ మండలానికి సిందే గజానన్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుల నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే శ్రీ వెడ్మ బొజ్జు పటేల్‌కు ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే శ్రీ జి. విఠల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్ ఫామ్ పరిశీలించిన ఎంపీడీవో

**కోదాడ, జూలై 16 (మీడియా టుడే)–:**



కోదాడ మండల పరిధిలో దొరకుంట గ్రామంలో గురువారం ఎం.పి.డి.ఓ హుసేన్ సర్ ఫామ్ పరిశీలించారు. తదనంతరం వారు మాట్లాడుతూ.. ఓటరు నమోదు కార్యక్రమం ఇప్పటివరకు ఎంత మేరకు పురోగతి సాధించిందో అడిగి సంబంధిత వివరాలను తెలుసుకున్నారు. అలాగే ఓటరు నమోదు ప్రక్రియను అత్యంత బాధ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి అర్హుడైన ఓటరును నమోదు చేసేలా కృషి చేయాలని బీఎల్‌ఓలకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విధులను నిబద్ధతతో నిర్వహించి, ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలకి సురేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, బీఎల్‌ఓలు కృష్ణవేణి ఆదిలక్ష్మి అరుణ తదితరులు పాల్గొన్నారు..

# ఉప్రి (కె)లో సార్ సర్వేను పర్యవేక్షించిన డిప్యూటీ కలెక్టర్

**తానూర్, మీడియా టుడే జూలై 16**



తానూర్ మండలంలోని ఉప్రి (కె) గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే (ఎస్ఐఆర్ సర్వే) ప్రక్రియను డిప్యూటీ కలెక్టర్ ఎలందుల రాకేష్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సర్వే జరుగుతున్న తీరును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సర్వేకు సంబంధించిన వివరాలను బిఎల్ఓని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క ఓటరు గడువులోపు అప్లికేషన్ ఫారం నింపి తమ అధికారులకు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ సాయికిరణ్, గ్రామ సర్పంచ్ పి. మరోతి పాటిల్ పాల్గొన్నారు.

# పరిసరాల విజ్ఞానం బేసిక్ వర్క్ షీట్స్ పుస్తకాల విడుదల

**మందమర్రి, జూలై 16,(మీడియా టుడే ).**



విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరమైన మూడవ తరగతి విద్యార్థుల పాఠ్యపుస్తకానికి అనుగుణంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఫిల్టర్ బెడ్ ఉపాధ్యాయులు భీంపుత్ర శ్రీనివాస్ జలంపెల్లి తయారుచేసిన మూడవ తరగతి పరిసరాల విజ్ఞానం వర్క్ షీట్ పుస్తకం మరియు రెండు నుండి 5వ తరగతి విద్యార్థులకు ఉపయోగకరమైన పరిసరాల విజ్ఞానం బేసిక్ వర్క్ షీట్ పుస్తకాలను మందమర్రి మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ చేతులమీదుగా విడుదల చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎదుర్కొన్నా సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఎంతో శ్రమకు ఓర్చి రాసిన ఈ రెండు పుస్తకాలను విడుదల చేస్తూ విద్యార్థులు వీటిని వినియోగించుకొని బాగా చదువుకొని ఎదగాలని ఆయన అన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం గత రెండు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయుడు భీంపుత్ర శ్రీనివాస్ చేస్తున్న కృషి అభినందనీయమని మండల విద్యాధికారి గారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస చారి, ఉమాదేవి, లలిత ,రవి మ విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఎం పసల్ బీమా రాష్ట్రం లో అమలు చెయ్యాలి

## బీజేపీ అధ్యక్షులు సిరికొండ బలరాం

**న్యూస్ ములుగు మీడియా టుడే**



జూలై 16గురువారం రోజున ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దా జాడి రామరాజు నేత ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏ ఓ రాజకుమార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యమానికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీఎం పసల్ బీమా తెలంగాణ రాష్ట్రం లో అమలు చెయ్యాలని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ప్రజలు నమ్మించి అధికారం లోకి వచ్చిన తర్వాత ఎకరాకు 15వేలు కౌలు రైతులకి సంత్సరానికి 12000వేలు ఇవ్వని ఏడల రైతుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యా జహార్ బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్ర చారి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు జినికల కృష్ణాకర్ రావు బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకన్న బి జె పి జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సుమలత బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రాయంచు నాగరాజు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జితేందర్ రావు బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఇర్సవడ్ల జగన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

## సిపిఎం మండల కార్యదర్శి : సిర్పంగి స్వామి

**మీడియా టుడే వలిగొండ జూలై 16**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులన్నిటిని వెంటనే భర్తీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గురువారం రోజు మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్, హెల్త్ అసిస్టెంట్, హెల్త్ సూపర్వైజర్, డిఇఓ, అటెండర్ లాంటి అనేక పోస్టులు ఖాళీలుగా ఉన్నాయని ప్రభుత్వం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బాగా అభివృద్ధి చేస్తున్నామని ఒకవైపు గొప్పలు చెబుతూ మరొకవైపు కనీస సౌకర్యాలకు కాళీ పోస్టులకు దర్శనం ఇచ్చే విధంగా ఆస్పత్రులను మార్చిందన్నారు. నాలుగు సబ్ సెంటర్లు సుమారు 15 గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రికి రావడం జరుగుతుందని రెండవ మెడికల్ ఆఫీసర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న పోస్టులతో ఆసుపత్రికి వచ్చే రోగులకు సరిగా సక్రమమైన వైద్య సేవలు అందుతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే జిల్లా స్థాయి వైద్యశాఖ అధికారులు మరియు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం కాళీ పోస్టులను భర్తీ చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, మెట్టు రవీందర్ రెడ్డి చేగూరి నరసింహ,ఆకుల మారయ్య, మాదుగుల వెంకటేశం, రొండి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పిట్లం లో కాకి వాగు రిటైనింగ్ వాల్ పనుల ప్రారంభం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూలై 16:**



పిట్లం మండలం ఖంబాపూర్ లో కాకి వాగుపై నిర్మించనున్న రిటైనింగ్ వాల్ పనులకు గురువారం ఎమ్మెల్యే తోట్ల లక్ష్మీకాంతరావు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి వర్షాకాలంలో వాగు ఉద్ధృతి కారణంగా గ్రామస్తులు, పంట పొలాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని చేపట్టినట్లు చెప్పారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజాత శ్రవణ్ దేశాయ్ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గోద్మేగాంలో నూతన బోర్ ఏర్పాటు పనులకు శ్రీకారం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జూలై 16:**



మండలంలోని గోద్మేగాం గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శృతిక సాయినాథ్ రెడ్డి నూతన బోర్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా నూతన బోర్ ఏర్పాటు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించి, భవిష్యత్ తరాలకు నీటి వనరులను పరిరక్షించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామస్థులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల అవసరాలను గుర్తించి నూతన బోర్ ఏర్పాటు పనులు ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిమ్మానగర్‌లో రైతులకు అవగాహన సదస్సు

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జూలై16**



తిమ్మానగర్ గ్రామంలో గురువారం రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ నీనో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ కాల వ్యవధిలో పండే పంట రకాలను ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు. వరి పంటకు ప్రత్యామ్నాయంగా సోయాబీన్, చిక్కుడు, మినుము, పెసర, కంది వంటి ఆరుతడి పప్పు ధాన్య పంటలను సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. 100 శాతం సబ్సిడీతో ఫాం పౌండ్ నిర్మించుకునే అవకాశం ఉందని, ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇలాంటి వాతావరణ పరిస్థితుల్లో ఫాం పౌండ్‌లో నిల్వ చేసిన నీటిని పంటలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి వినోద్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.

## అరూరు గ్రామంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ ప్రచార కార్యక్రమం ఎన్‌సీడీ ఎక్స్‌రే స్క్రీనింగ్ శిబిరం

### శిబిరాన్ని ప్రారంభించిన అరూర్ గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు

**మీడియా టుడే వలిగొండ జూలై : 16**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాఎజ) పరిధిలోని అరూరు గ్రామంలో గురువారం రోజు టిబి ముక్త్ భారత్ అభియాన్ (ఎదీవీదీూ) ప్రచార కార్యక్రమంతో పాటు ఎన్‌సీడీ (మధుమేహం, రక్తపోటు తదితర అంటురాని వ్యాధులు) ఉచిత ఎక్స్‌రే స్క్రీనింగ్ శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, వార్డు సభ్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలకు క్షయవ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, ముందస్తు నిర్ధారణ, ఉచిత చికిత్స, చికిత్సను పూర్తిగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై ఆరోగ్య సిబ్బంది విస్తృతంగా అవగాహన కల్పించారు. శిబిరంలో టిబి అనుమానితులకు డిజిటల్ ఛాతీ ఎక్స్‌రే స్క్రీనింగ్, అవసరమైన వారికి కఫ నమూనాల సేకరణ, అలాగే మధుమేహం, రక్తపోటు తదితర అంటురాని వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించారు. అనుమానితులకు తదుపరి పరీక్షలు, చికిత్స కోసం అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, చీజూా సిబ్బంది, ూచీవీలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. టిబిని ముందుగానే గుర్తించి, పూర్తిస్థాయిలో చికిత్స తీసుకుంటే టిబిని పూర్తిగా నయం చేయవచ్చు. టిబి రహిత భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని వైద్య అధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు.

## జీహెచ్‌ఎంసీ పరిధి ప్రజలకు అత్యవసర విజ్ఞప్తి

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 16 న్యూస్**



CURE బిల్లు--2026లో ప్రతిపాదించిన ఆస్తి పన్ను పెంపును వెంటనే ఉపసంహరించాలి! గౌరవనీయులైన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారి ఆదేశాల మేరకు...జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని కాలనీవాసుల సంక్షేమ సంఘాలు (=వంఱఅవత్‌ం ఔవశ్రీఱటతీవ ూంంశీఏఱఅశీఅం), అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు మరియు గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలందరూ ఈ అంశంపై అప్రమత్తంగా ఉండాలి. జఖ=జు బిల్లు--2026లో ప్రతిపాదించిన ఝజూఋశ్రీ ఝశ్రీబవ ూఎర్‌వఎ (జఘూ) అమలులోకి వస్తే, ప్రస్తుతం అమల్లో ఉన్న ూఅఅఋశ్రీ =వఋశ్రీ ఝశ్రీబవ (ూ=ఎ) విధానం స్థానంలో కొత్త విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల ఆస్తి పన్ను గణనీయంగా పెరిగి, పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, ఉద్యోగులు, పెన్షనర్లు మరియు సాధారణ గృహ యజమానులపై తీవ్ర ఆర్థిక భారం పడే అవకాశం ఉంది.? ప్రజలకు విజ్ఞప్తి జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని కాలనీవాసుల అసోసియేషన్లు, గ్రామాల ప్రజలు మరియు ప్రతి ఇంటి యజమాని తమ అభ్యంతరాలను ఈ నెల 24వ తేదీలోపు జీహెచ్‌ఎంసీ కమిషనర్ కార్యాలయానికి ఆన్‌లైన్‌లో గానీ, ప్రత్యక్షంగా గానీ వినతిపత్రాల రూపంలో భారీ ఎత్తున అందజేయాలని గౌరవనీయులైన శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు విజ్ఞప్తి చేస్తున్నారు.? మన డిమాండ్లు జఖ=జు బిల్లు--2026లోని ఆస్తి పన్నుపెంపు ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించాలి. ప్రస్తుతం అమల్లో ఉన్న ూ=ఎ ఆధారిత ఆస్తి పన్ను విధానాన్నే కొనసాగించాలి. ప్రజలపై అదనపు పన్ను భారం మోపే నిర్ణయాలను ప్రభుత్వం పునఃపరిశీలించాలి. "ప్రతి పౌరుడు స్పందిద్దాం...ప్రతి కాలనీ ఏకమవుదాం...మన అభ్యంతరాలను 24వ తేదీలోపు జీహెచ్‌ఎంసీ కమిషనర్ కార్యాలయానికి అందిద్దాం...ప్రజలపై అదనపు పన్ను భారాన్ని అడ్డుకుందాం!" ? ఏకమైతేనే విజయం -- ప్రజల గొంతే ప్రజాస్వామ్య బలం.

# సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ను
## తనిఖీ చేసిన వి.ప్రసన్న కుమార్ డి.ఎస్.పి సూర్యాపేట డివిజన్



సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన వి.ప్రసన్న కుమార్ డి.ఎస్.పి సూర్యాపేట డివిజన్

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**

పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా ఈరోజు జిల్లా వి.ప్రసన్న కుమార్ డి ఎస్ పి సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగినది. పోలీసు స్టేషన్ నందు ముందుగా సిబ్బంది పరేడ్ ను పరిశీలించారు, సిబ్బంది పరికరాలు పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు, అనంతరం స్టేషన్ రికార్డ్స్, పరిసరాలు పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ మ్యాప్ ను, గ్రామాల హద్దులను, కేసు ఫైల్స్ ను, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పరిశీలించారు. ఎన్ ఫోర్స్ మెంట్ గురించి సమీక్షించారు. స్టేషన్ పరిధిలో గ్రామాలు, కాలనీలు, పట్టణాల్లో పెట్రోలింగ్, తనిఖీలు నిరంతరంగా చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి, మహిళా కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలి. ప్రతి విషయమును రికార్డ్ లో నమోదు పరచాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ్ణంగా చేయాలి, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి అన్నారు. సామాజిక అంశాలు దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ, సి సి కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు. డి ఎస్ పి వెంట, సి ఐ రాజశేఖర్, ఎస్ ఐ అనిల్ కుమార్ ఉన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా ఈరోజు జిల్లా వి.ప్రసన్న కుమార్ డి ఎస్ పి సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగినది. పోలీసు స్టేషన్ నందు ముందుగా సిబ్బంది పరేడ్ ను పరిశీలించారు, సిబ్బంది పరికరాలు పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు, అనంతరం స్టేషన్ రికార్డ్స్, పరిసరాలు పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ మ్యాప్ ను, గ్రామాల హద్దులను, కేసు ఫైల్స్ ను, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పరిశీలించారు. ఎన్ ఫోర్స్ మెంట్ గురించి సమీక్షించారు. స్టేషన్ పరిధిలో గ్రామాలు, కాలనీలు, పట్టణాల్లో పెట్రోలింగ్, తనిఖీలు నిరంతరంగా చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి, మహిళా కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలి. ప్రతి విషయమును రికార్డ్ లో నమోదు పరచాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ్ణంగా చేయాలి, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి అన్నారు. సామాజిక అంశాలు దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ, సి సి కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు. డి ఎస్ పి వెంట, సి ఐ రాజశేఖర్, ఎస్ ఐ అనిల్ కుమార్ ఉన్నారు.

# గోసాయి కుంట చెరువు అభివృద్ధి

### గౌలిదొడ్డి నుండి విప్రో సర్కిల్ వరకు రోడ్డు విస్తరణ చేపట్టాలి

### మాజీ కార్పొరేటర్ వి గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 16:**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ్ నగర్‌లోని గోసాయి కుంట చెరువు మరియు గౌలిదొడ్డి ప్రాంతాల్లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన, ఐఏఎస్ , శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఐఏఎస్ , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీ సేవ ఎస్లావత్ నాయక్ , జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు కలిసి గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రజల తరఫున పలు ముఖ్యమైన అభివృద్ధి అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.

గౌలిదొడ్డి నుండి విప్రో సర్కిల్ వరకు రహదారిని అత్యవసరంగా విస్తరించి, పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. రోడ్డు విస్తరణతో పాటు పాదచారుల కోసం ఫుట్‌పాత్‌లు, సైకిల్ ట్రాక్, ఆధునిక వీధి దీపాలు, వర్షపు నీటి పారుదల వ్యవస్థ, అవసరమైన జంక్షన్ అభివృద్ధి పనులను కూడా చేపట్టాలని సూచించారు."ప్రజల అవసరాలే ప్రాధాన్యం -- సమగ్ర అభివృద్ధే లక్ష్యం" అనే సంకల్పంతో గచ్చిబౌలి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి కొనసాగుతుందని మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ టీజీటీఎస్ చైర్మన్



మన్నే సతీష్ కుమార్,ఎస్ శంకర్ నాయక్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం శిరీష,ఏఈ భాస్కర్, సీనియర్ నాయకులు కిషన్ గోలి తిరుపతి, ప్రసాద్, రాజు, శ్రీను, యాదయ్య, గోవింద్ నగేష్, స్థానిక నేతలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిజెఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన ప్రముఖ నాయకులు



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 16:**

చందానగర్ డివిజన్ లోని పీజెఆర్ స్టేడియం ఆవరణలో జననేత, మాజీ కేంద్ర మంత్రి, దివంగత పి. జనార్దన్ రెడ్డి కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ , స్వర్గీయ పీ జనార్దన్ రెడ్డి కుమార్తె ఖైర్తాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పీ విజయ రెడ్డి , యాదవ కోఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మెన్ మారబోయిన రఘునాథ్ యాదవ్ , తదితర గౌరవ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రముఖులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మంత్రి , ఎమ్మెల్యే మరియు ఇతర ప్రముఖులతో కలిసి పిజెఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...స్వర్గీయ, మాజీ కేంద్ర మంత్రి, పి. జనార్దన్ రెడ్డి తన రాజకీయ జీవితమంతా పేదల పక్షపాతిగా, కార్మికుల ఆశాజ్యోతిగా నిలిచారని కొనియాడారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి, ముఖ్యంగా చందానగర్, శేరిలింగంపల్లి ప్రాంతాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన పి.జె.ఆర్ సేవలు నేటి తరం నాయకులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితర డివిజన్ల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, పి.జె.ఆర్ అభిమానులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న కోత... పెద్ద విజయం..!

### చమినిమల్లీ ఇన్వాసివ్, చరోబోటిక్ కార్డియాక్ సర్జరీతో సురక్షిత చికిత్స- డా. సత్య శ్రీధర్ కాలే

### అత్యాధునిక సాంకేతికతతో గుండె శస్త్రచికిత్స-రోగులకు మెరుగైన ప్రయోజనాలు




**, మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**

గుండె శస్త్రచికిత్స అంటే పెద్ద కోత, ఛాతీ ఎముకను పూర్తిగా తెరవడం, అధిక రక్తస్రావం, తీవ్రమైన నొప్పి, ఎక్కువ రోజులు ఆసుపత్రిలో ఉండాల్సిన అవసరం అనే అభిప్రాయం ప్రజల్లో ఇప్పటికీ ఉందని, అయితే ఆధునిక వైద్య సాంకేతికత అభివృద్ధితో ఆ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్ యూనిట్ సీనియర్ కన్సల్టెంట్ కార్డియో వాస్కులర్ అండ్ థొరాసిక్ సర్జన్ డా. సత్య శ్రీధర్ కాలే హిమాలయ కన్వెన్షన్ హాల్లో లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ సత్య శ్రీధర్ మాట్లాడుతూ, ప్రస్తుతం మినీ మల్లి ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీ మరియు రోబోటిక్ కార్డియాటిక్ సర్జరీ వంటి అత్యాధునిక విధానాల ద్వారా గుండె శస్త్రచికిత్సలను అత్యంత సురక్షితంగా, కచ్చితత్వంతో నిర్వహిస్తున్నామని చెప్పారు. సాంప్రదాయ ఓపెన్ హార్ట్ సర్జరీలో ఛాతీ ఎముకను పూర్తిగా తెరవాల్సి వస్తుందని, కానీ మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీలో కేవలం కొన్ని సెంటీమీటర్ల చిన్న కోతల ద్వారానే శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేయవచ్చని వివరించారు. దీంతో రోగికి రక్తస్రావం తక్కువగా ఉండటమే కాకుండా శస్త్రచికిత్స అనంతర నొప్పి, ఇన్ఫెక్షన్ ప్రమాదం, ఐసీయూ మరియు ఆసుపత్రిలో గడపాల్సిన రోజులు కూడా గణనీయంగా తగ్గుతాయని చెప్పారు. రోబోటిక్ కార్డియాక్ సర్జరీలో అత్యాధునిక రోబోటిక్ వ్యవస్థలను ఉపయోగించడం ద్వారా శస్త్రచికిత్స సమయంలో అత్యంత సూక్ష్మమైన కదలికలను కూడా ఖచ్చితంగా నియంత్రించవచ్చని తెలిపారు. దీని వల్ల క్లిష్టమైన గుండె సంబంధిత శస్త్రచికిత్సలను మరింత సురక్షితంగా నిర్వహించడంతో పాటు రోగులకు అత్యుత్తమ ఫలితాలు అందించగలుగుతున్నామని పేర్కొన్నారు. మిట్రల్ వాల్వ్ వ్యాధులు, ట్రైకస్పిడ్ వాల్వ్ సమస్యలు, గుండెలో రంధ్రాలు , ఎంపిక చేసిన బైపాస్ శస్త్రచికిత్సలు, గుండెలోని కొన్ని కణితులు వంటి అనేక గుండె సంబంధిత సమస్యలకు ఈ ఆధునిక శస్త్రచికిత్స విధానాలు విజయవంతంగా ఉపయోగపడుతున్నాయని వివరించారు. ఈ విధానాల్లో శస్త్రచికిత్స చేయించుకున్న రోగులు సాధారణంగా తక్కువ సమయంలోనే నడవడం ప్రారంభించడంతో పాటు త్వరగా ఇంటికి వెళ్లే అవకాశం ఉంటుందని, ఉద్యోగులు, వ్యాపారులు, వృద్ధులు, మహిళలు తమ దైనందిన జీవితానికి త్వరగా తిరిగి చేరుకునేందుకు ఈ సాంకేతికత ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. శరీరంపై పెద్ద మచ్చలు లేకపోవడం వల్ల మానసికంగా కూడా రోగులు సంతృప్తి చెందుతున్నారని పేర్కొన్నారు. గుండె సంబంధిత వ్యాధులు ప్రస్తుతం యువతలో కూడా పెరుగుతున్న నేపథ్యంలో ఛాతి నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నడిచినప్పుడు ఆయాసం, గుండెదడ, కాళ్ల వాపు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే గుండె నిపుణులను సంప్రదించాలని డా. సత్య శ్రీధర్ కాలే సూచించారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ప్రపంచ స్థాయి వైద్య సాంకేతికత, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, రోబోటిక్ శస్త్రచికిత్స సదుపాయాలు, అనుభవజ్ఞులైన కార్డియాక్ సర్జన్లు, కార్డియాలజిస్టులు, అనస్థీషియా నిపుణులు మరియు ప్రత్యేకంగా శిక్షణ పొందిన నర్సింగ్ బృందంతో యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ యూనిట్ గుండె చికిత్సలో దేశంలోని ప్రముఖ కేంద్రాలలో ఒకటిగా సేవలందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. సత్య శ్రీధర్ కాలే తోపాటు యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ మేనేజర్ బి సుదర్శన్ రెడ్డి , రోహిత్ కుమార్ లు పాల్గొన్నారు..

## సెక్రటరీ శ్రీమతి శ్రీ శారదా మేడం కలసినా అధ్యక్షులు



బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 16 న్యూస్, ఈ రోజు సెక్రటేరియట్‌లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకులలా సెక్రటరీ శ్రీమతి శ్రీ శారదా మేడం గారిని మర్యాదపూర్వంగా కలసి పువ్వుల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ అధ్యక్షులు తెలంగాణ స్టూడెంట్స్ పేరెంట్స్ అసోసియేషన్‌లి ఏపురి శ్రీనివాస్ గారు, గుర్రం నాగరాజు, ముక్తేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## జూలై 18న సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు

- హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమీక్షా సమావేశం
- హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- కాంగ్రెస్ హామీల అమలుపై విమర్శలు



**ఉప్పల్, జూలై 16 (మీడియా టుడే ప్రతినిధి):** సరూర్‌నగర్‌లో ఈ నెల 18న నిర్వహించనున్న బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు ఏర్పాట్లపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్‌కు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు. ఆడబిడ్డలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత సహా అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల అమలు వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు జూలై 18న సరూర్‌నగర్ స్టేడియంలో భారీ యువజన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ విజయవంతం కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. సమావేశంలో సభ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ.



గుర్రంపోడు మండలం నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్ శ్రీ బొక్క అంజయ్య ఫంక్షన్ హాల్ దర్వేశిపురం నందు నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలం, పోచంపల్లి గ్రామ వాస్తవ్యులు పూల వెంకన్న గారి కుమార్తె సింధు, కుమారుడు అశ్వంత్ గార్ల నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులనుఆశీర్వదించిన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారు.ఎమ్మెల్సీ గారితో పాటుతాజా మాజీ సర్పంచ్ జాల మల్లేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పూల సత్యనారాయణ, టిఆర్ఎస్ నాయకులు కునూరు సైదిరెడ్డి, నల్లపు వెంకటయ్య, సోమలింగయ్య,నాగార్జున చారి, పూల వెంకన్న,గౌర వెంకటయ్య,యాదయ్య,బైరు రమణయ్య,సాయిరాం,బొంత బిక్షం,శ్రావణ్ రెడ్డి,పోలేని యాదయ్య,బొంత వెంకటేశం, చిలివేరు కృష్ణయ్య,లక్ష్మయ్య, రాజ్ కుమార్,బొంగరాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు ఓటు హక్కే: సాయిజెన్ శేఖర్

- హెచ్ఎంటీ నగర్‌లో నాలుగు చోట్ల ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌లు
- ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో సహకారం
- ఫారాలు త్వరగా సమర్పించాలని విజ్ఞప్తి




**ఉప్పల్, జూలై 16 (మీడియా టుడే ప్రతినిధి):** ప్రతి పౌరునికి ఓటు హక్కు అత్యంత ప్రాథమిక హక్కు అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచన మేరకు హెచ్ఎంటీ నగర్ డివిజన్ పరిధిలోని 19 పోలింగ్ స్టేషన్ల ఓటర్లకు ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాలు నింపేందుకు నాలుగు ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇప్పటికీ పలువురు ఓటర్లు తమ ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకోలేదని, వారు వెంటనే తమ బీఎల్ఓను సంప్రదించి ఫారాలు తీసుకుని పూర్తి చేసి త్వరితగతిన తిరిగి సమర్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో విట్టల్ యాదవ్, రఫిక్ బాయ్, పెంటన్న, అశోక్, శ్రీనివాస్, కిట్టు, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల యూనిఫాంలను నాణ్యతా ప్రమాణాలతో తయారు చేయాలి : నిర్మల్ కలెక్టర్



**నిర్మల్ మీడియా టుడే:జూలై 16,2026**

నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ వేశ్ మిశ్రా గురువారం సాయంత్రం నిర్మల్ పట్టణంలోని స్కంద ఔట్ ఫిట్ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యవంతంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. దుస్తుల తయారీకి సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే దుస్తులు నాణ్యవంతంగా ఉండాలని పేర్కొన్నారు. సమయానికి యూనిఫాంలు తయారు చేసి విద్యార్థులకు అందించాలని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రి ఔషధాల కొనుగోళ్లపై న్యాయ విచారణ జరపాలి: ఏఐవైఎఫ్

- హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్

- బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి - అవినీతి నిరూపితమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక




**ఉప్పల్, జూలై 16 (మీడియా టుడే ప్రతినిధి):** గాంధీ ఆసుపత్రిలో ఔషధాల కొనుగోళ్లలో అవినీతి జరిగిందనే ఆరోపణలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో స్వతంత్ర న్యాయ విచారణ జరిపి, ఆరోపణలు నిజమైతే బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రులకు కేటాయించే ప్రతి రూపాయి ప్రజల పన్నుల సొమ్మేనని, ఆ నిధులను దుర్వినియోగం చేయడం ప్రజల ఆరోగ్య హక్కుపై దాడితో సమానమని వారు పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించి అధిక ధరలకు ఔషధాల కొనుగోలు, తప్పుడు బిల్లులు, నాసిరకం మందుల సరఫరా వంటి అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ బోధనాసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో గత ఐదేళ్ల ఔషధాల కొనుగోళ్లు, స్థానిక కొనుగోళ్లు, స్టాక్ నిర్వహణపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించి నివేదికను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఈ వ్యవహారంలో నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని చేపడతామని ఏఐవైఎఫ్ నాయకులు హెచ్చరించారు.

## జిల్లా స్థాయి తైక్వాండో పోటీలకు అచ్చంపేట సిద్ధం

**19న పబ్లిక్ క్లబ్ వేదికగా ఛాంపియన్‌షిప్- యువ క్రీడాకారుల ప్రతిభకు వేదికగా పబ్లిక్ క్లబ్**

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 16):** నాగర్‌కర్నూల్ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్-- 2026 పోటీలకు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట సిద్ధమవుతోంది. ఈ నెల 19 (ఆదివారం) అచ్చంపేట పబ్లిక్ క్లబ్ వేదికగా నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలునిర్వహించనున్నట్లు పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు అంగిరేకుల బిక్షపతి, ఉపాధ్యక్షులు కందికొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కానోజు మనోహర్ ప్రసాద్ (మన్ను పటేల్), సహాయ కార్యదర్శి మహమ్మద్ ఫయాం, కోశాధికారి పోకల ప్రవీణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు అందరూ పాల్గొనాలని నిర్వాహకులు పేర్కొన్నారు. వయోపరిమితుల వారీగా వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు ముందస్తుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు, ఇతర వివరాల కోసం జిల్లా తైక్వాండో ప్రతినిధి శేఖర్ (97051 29084) ను సంప్రదించాలని కోరారు. తల్లిదండ్రులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో హాజరై యువ క్రీడాకారులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, కోచ్‌లు, ప్రతినిధులకు పబ్లిక్ క్లబ్ కార్యవర్గం తమ సొంత ఖర్చులతో ఉచిత భోజన వసతి కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందుకు అధ్యక్షులు అంగిరేకుల బిక్షపతి, ఉపాధ్యక్షులు కందికొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కానోజు మనోహర్ ప్రసాద్, సహాయ కార్యదర్శి మహమ్మద్ ఫయాం, కోశాధికారి పోకల ప్రవీణ్ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి మనోహర్ ప్రసాద్ వెల్లడించారు.



## జన జాగరణ యాత్ర ను అన్ని శాఖల ఉద్యోగుల ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయండి

**మేనిఫెస్టో హామీని బేషరతుగా అమలు చేయాలి**

**పెన్షన్ ఉద్యోగుల ప్రాథమిక హక్కు ఓపిఎస్ అమలు చేయాలి - ఉద్యోగ జేఏసీ చైర్మన్ నాగార్జున గౌడ్**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు జూలై 16**

జోగులాంబ గద్వాల జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజుల వాణి జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ నాగార్జున గౌడ్ ఆధ్వర్యంలో జన జాగరణ బస్సుయాత్ర ప్రోగ్రాం యొక్క పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. జేఏసి చైర్మన్ నాగార్జున గౌడ్ గారు మాట్లాడుతూ - పెన్షన్ అనేది ప్రభుత్వ ఉద్యోగుల ప్రాథమిక హక్కు అని, మేనిఫెస్టో హామీని బేషరతుగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2004 సంవత్సరంలో ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానం వల్ల గత 22 ఏళ్లుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. పదవీ విరమణ అనంతరం సామాజిక భద్రత కల్పించడంలో సీపీఎస్ పూర్తిగా విఫలమైందని, ఉద్యోగులకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలంటే పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ ఒక్కటే పరిష్కారమని అని తెలిపారు.సిపిఎస్ నాయకులు మాట్లాడుతూ- ప్రభుత్వ మోహిన్ మహల్ల హైస్కూల్లో,ప్రాక్టీసింగ్ హై స్కూల్,ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల యందు ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాల్లోను,గద్వాల మున్సిపాలిటీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. జూలై 17 శుక్రవారం సాయంత్రం 4:30 గంటలకు పాత కలెక్టరేట్ నుండి బైక్ ర్యాలీ మొదలై పాత బస్టాండ్ వరకు కొనసాగుతుంది జనజాగరణ యాత్రల్లో సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వారి కుటుంబసభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్లు జిజి రమణ, హనుమంతు, మహేష్, మున్సిపాలిటీ ఆర్ వో రాజేష్ కుమార్,టిఎస్ సిపి ఎస్ఈయు రాష్ట్ర సహాధ్యక్షులు విష్ణు, జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జె.ఎల్లస్వామి,పాల్వాయి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శులు మస్తాన్, మురళి,పరుశురాం, సర్వేయర్ నవీన్ రెడ్డి, చిరంజీవి నాయుడు, కిరణ్, ఈదన్న, రాజు సాగర్, మహేందర్, రజిని కుమార్. కృష్ణ, శ్రీధర్, జయన్న వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మర్రిపల్లి తండాలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 16):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండల పరిధిలోని మర్రిపల్లి తండా గ్రామంలో ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఓటరు జాబితా డిజిటలైజేషన్ పనుల పురోగతిని నేరుగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ)తో కలెక్టర్ మాట్లాడి గ్రామంలో మొత్తం ఓటర్ల సంఖ్య, కొత్తగా నమోదవుతున్న ఓటర్లు, పేరు మార్పులు, చిరునామా మార్పులు, తొలగింపులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, వాటి పరిశీలన తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు.డిజిటలైజేషన్ ప్రక్రియలో నాణ్యతకు ఏమాత్రం భంగం కలగకుండా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తూ ఈ నెల 24వ తేదీలోగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమని, అందువల్ల ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యం లేదా పొరపాట్లకు తావు లేకుండా విధులను నిర్వహించాలని బీఎల్ఓలు, సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.గ్రామస్తులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ అక్కడి వారి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాగ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని గ్రామస్థులు ఆ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ, భవన నిర్మాణానికి స్థలం దానం చేసిన దాతలు తమకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్‌కు వివరించారు.దీనిపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ భవనాన్ని సందర్శించి పరిశీలించారు. భవన నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థల దాతల ఫిర్యాదుపై సంబంధిత నిబంధనల ప్రకారం సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, బూత్ లెవల్ అధికారి, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు ఉన్నారు.



## పకడ్బందీగా భూముల సర్వే, రీసర్వే చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**భైంసా: బాబుల్ గావ్ గ్రామం జూలై 16, 2026 (మీడియా టుడే)**

భూముల సర్వే, రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం భైంసా మండలం బాబుల్ గావ్ గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యాపులు లేని గ్రామాలకు మ్యాపులు తయారు చేసేందుకు చేపట్టిన సర్వేను పారదర్శకంగా చేపట్టాలన్నారు. రీ సర్వేకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో అత్యాధునిక సాంకేతికత వినియోగించి రీ సర్వే ప్రక్రియ చేపట్టిందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను మొత్తాన్ని గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రైతులతో మాట్లాడుతూ, రైతులందరూ ఆయిల్ ఫామ్ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో ఎక్కువ లాభాలు వస్తాయని అన్నారు. వాతావరణ పరిస్థితులు, నీటిలభ్యత, వర్షాలను బట్టి పంటలు సాగు చేయాలన్నారు. పంట మార్పిడి విధానాలపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏడి ల్యాండ్ సర్వే ల్యాండ్ రికార్డ్ నరసింహ మూర్తి, తహసిల్దార్ శశి భూషణ్, గ్రామ సర్పంచ్ అనసూయ మహేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ విధానం రద్దు చెయ్యాలి

**పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఎమ్మెల్యే కు వినతి**

**టీఎస్ సిపిఎస్ఇయు**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 16):** తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర టీఎస్ సి పి ఎస్ ఈ యు నేతలు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ను కలిసి టీఎస్ డిమాండ్ల తో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యను రాష్ట్ర ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరగా సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఉద్యోగ సంఘాల నేతలకు హామీ ఇచ్చారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాపురం విద్యార్థులకు డైరీల పంపిణి చేసిన డా...ముత్తు వేముల



**చిలుకూరు :-జులై 16(మీడియా టుడే** చిలుకూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాపురం విద్యార్థిని, విద్యార్థులకు మిజోరం సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్, పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ ముత్తు వేముల డైరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ముత్తు వేముల మాట్లాడుతూ అదే పాఠశాలలో చదుకొని జాతీయా స్థాయిలో గుర్తింపు ఉన్న విశ్వావిద్యాలల్లో ఉన్నత విద్య అభసించి అలాంటి విశ్వావిద్యాలయాలకి ప్రొపెసర్ గా ఉంటూ రీసెర్చ్ చేసే వారికీ బోదిస్తున్న అని విద్యార్థులకు తెలియపరిచాడు విద్యార్థులు వారి దినచర్య, చదువు ప్రణాళిక, లక్ష్య సాధనకు డైరీ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే డైరీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయాన్ని పెంపొందిస్తూ విద్యాభివృద్ధికి దోహదపడే ఒక ముఖ్యమైన సాధనమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ తమ అభ్యాసాన్ని డైరీలో నమోదు చేసుకుంటూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల విద్యాధికారి ఎన్.జీ. శివకుమారి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వెంకటరమణ, ఉపాధ్యాయులు టి.వై.ఎల్.ఎన్. స్వామి, చందా రాములు, డి. వెంకట్ రెడ్డి, ఎన్. పరిమళమ్మ, కె. వెంకన్న, కదిరి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని డాక్టర్ ముత్తు వేములకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ లో చేరిన BRS, BJP నాయకులు యువతరానికి హస్తంలో అవకాశాలు

**KLR పేదల సంక్షేమానికే సీఎం రేవంత్ పెద్దపీట: కిచ్చెన్న**

**బాలాపూర్ నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ లో చేరికలు**



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 16 న్యూస్,** పేద, మధ్య తరగతికి కూడు, గూడు, సంక్షేమం అందించేది ఒక్క ఇందిరమ్మ రాజ్యంలోనేని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ సెక్రటరీ ఏల్మేటి అమరేందర్ రెడ్డి, ఎస్సీ డిపార్ట్మెంట్ ఛైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో ఖు= సమక్షంలో హస్తం పార్టీలో 150 మంది విపక్షాల నాయకులు చేరారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలు సహా రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమానికి ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరేందుకు యువతరం ముందుకొస్తుందని అన్నారు. పాత, కొత్త తేడా లేకుండా పార్టీ బలోపేతం దిశగా నాయకులు అడుగులు వేస్తే తప్పకుండా అవకాశాలు కల్పిస్తామని లక్ష్మారెడ్డి చెప్పారు. గత బీఆర్ఎస్ హయాంలో నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామని మోసం చేసిన విషయాన్ని ఖు= గుర్తు చేశారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ యూనివర్సిటీని ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసినట్లు కిచ్చెన్నగారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని... సోషల్ మీడియాను సాధనంగా వాడుకోవాలని ఖు= సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా కొత్తగా పార్టీలో బీజేపీ నుంచి రాఘవేందర్, బీఆర్ఎస్ నుంచి దొడ్డి శ్రీకాంత్ సహా వందలాది మంది విపక్షాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ లీడర్లు పాల్గొన్నారు.

# బిఎల్ఏటులుఇంటింటికి వెళ్లి సర్ పైఅవగాహనకల్పించాలి

**బిజెపిపాలేరునియోజకవర్గ ఇన్చార్జ్ నున్నా రవికుమార్**



**నేలకొండపల్లి జూలై 16 మీడియా టుడే ప్రతినిధి** కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశ పెట్టిన సర్ కార్యక్రమం పై సుధాకర్ ఆధ్వర్యంలో బీజేపీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ గురువారంమండలం లో బి ఎల్ ఓ ల దగ్గరకు వెళ్లి సర్ వివరాలుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ బి ఎల్ ఏ టులు ప్రతీ ఇంటికి వెళ్లి సన్ పై అవగాహనా కల్పించాలని కోరారు, ఒక్క ఓట్లు పోకుండా ఎన్యుమరేషన్ ఫారలు జాగ్రత్త నింపి ఆన్లైన్ అయ్యేటట్లు అధికారులతో సమన్వయము చేసుకొని పనిచేయాలని నున్నా పిలుపునిచ్చారు. కొందరు కావాలని సర్ పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని,ప్రతీ కార్యకర్త బూత్ స్థాయిలో ఓటర్ కు అర్థమయ్యేలా వివరించాలని, నున్నా చెప్పారు. గతంలో 2002 లో సర్ జరిగిందని ఓటు ప్రక్షాళన కార్యక్రమం వల్ల ఒకటే దేశం ఒకే ఓటు ఉంటుందని. ఒక్క ఓటు కూడాకారణం లేకుండా తీసివేయరని ఇది పూర్తిగా ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ లో జరిగే ప్రక్రియ అని,దీని వల్ల ఓటు మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని, అదేవిదంగా18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటు పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సయ్యద్ మోహినుద్దీన్. తదితరులుపాల్గొన్నారు.

# అవినీతి సొమ్ము ఆరగాకనే ప్రశాంత్ రెడ్డి దొంగ నిరహార దీక్ష

**డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి**




**నిజామాబాదు జులై 16 (మీడియా టుడే ప్రతినిధి):** నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో తన ఉనికిని కాపాడుకోవడానికి ప్రశాంత్ రెడ్డి నిరాహార దీక్ష చేశారు. 2022 జూన్ 2వ తేదీన భీంగల్ పట్టణంలో 35 కోట్లతో 100 పడకల ఆస్పత్రికి ఫౌండేషన్ వేసినప్పుడు మూడు నెలల్లో నిర్మిస్తామని చెప్పి 18 మాసాలు నత్త నడకన సాగించి చివరకు 17 కోట్ల పనులు మాత్రమే చేశారు. సుమారు 6 కోట్ల రూపాయలతో చేపల మార్కెట్ కొరకు మంజూరు చేసుకొని 18 మాసాలలో 1.5 కోట్ల పనులు మాత్రమే చేశారు. పురాతన కట్టడంగా ఉన్న తహసీల్ కార్యాలయాన్ని కూలగొట్టి ప్రజలకు అందుబాటులో లేకుండా 2 కిలోమీటర్ల దూరంలో ఎస్టీ హాస్టల్ లోకి మార్చారు. రోడ్ నిర్మాణం కొరకు 25 కొరకు మంజూరు చేసుకొని అక్కడ 17 కోట్ల వరకే పనులు చేశారు. దానికి మహేష్ కుమార్ గౌడ్ మూడు కోట్లు నిధులు ఇచ్చారు. మరో నాలుగున్నర కోట్ల పనులు పూర్తి అయినాయి వాటికి కూడా బిల్లు ఇప్పిస్తామని చెప్పారు. అదే సమయంలో హైదరాబాదులో సచివాలయం కొరకు 500 కోట్లు అంచనా పెట్టుకొని నీ ఆధ్వర్యంలో మరో 500 కోట్లు అదనంగా మంజూరు చేసుకొని సుమారు 1000 కోట్లు మంజూరు చేసుకొని తొమ్మిది మాసలలో దానిని పూర్తి చేశారు. మరి అదే సమయంలో ఎందుకు బాల్కొండ నియోజకవర్గంలో జరిగే పనులను పూర్తి చేయలేదు అని నగేష్ రెడ్డి ప్రశ్నించారు. అక్కడ 1000 కోట్లతో పనులను 9 మాసాలలో పూర్తి చేసిన నీవు బాల్కొండలో 50 కోట్లతో 18 మాసాలలో పనులు పూర్తి చేయాలని చిత్తశుద్ధి లేదా అని అన్నారు. నీ హయాంలో పనులను మంజూరు చేసుకుని వాటిని ఆలస్యం చేసి ఇప్పుడు మా పిసిసి అధ్యక్షునిపై అభండాలు వేయడం సరైనది కాదు. సర్పంచ్ ఎన్నికల్లో సుమారు 75% మేము గెలుచుకున్నాము భీంగల్ మున్సిపల్ ఎన్నికల్లో నిన్ను చిత్తుచిత్తుగా ఓడించి ఆ స్థానాన్ని మేము కైవసం చేసుకున్నాము. మేము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాము. సునీల్ రెడ్డి సారథ్యంలో మున్సిపల్ లో 8 స్తనాలు గెలుచుకొని మున్సిపల్ చైర్మన కైవసం చేసుకున్నాము. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు.,10 సంవత్సరాలు అధికారంలో ఉండి నిజామాబాద్ కు ఏమి చేశావని ప్రశాంత్ రెడ్డిని నగేష్ రెడ్డి ప్రశ్నించారు. నిజామాబాద్లో బైపాస్ రోడ్డు పనులు నత్తనడకన నడిచాయి. జిల్లాలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన పనులే తప్ప మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వచ్చాక పనులు నడుస్తున్నాయి. 38 వేల కోట్లతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తీసుకువచ్చి దానికి మేము 5000 వేల కోట్లు ఖర్చు చేస్తే మీరు వచ్చాక 6 వేల కోట్లు ఖర్చు చేసి సుమారు 11 వేల కోట్లు ఖర్చు చేసిన తర్వాత ప్రాణహిత చేవెళ్ల డిజైన్ మార్చి కాళేశ్వరం తీసుకువచ్చి మొదట 88 వేల కోట్ల డిజైన్ తెచ్చి తర్వాత లక్ష 11 వేల కోట్ల డిజైన్ తీసుకువచ్చి ఖర్చు పెట్టారు. ఇప్పడి వరకు దాని పనులు నత్త నడకన నడుస్తున్నాయి. మంచిప్ప 20,21 ప్యాకేజ్ కు సుదర్శన్ రెడ్డి గారు మంత్రిగా 9 వేల 500 కోట్లు ఖర్చు చేశారు మీరు వచ్చాక 300 కోట్లు ఖర్చు చేస్తే మంచిప్ప ప్యాకేజ్ పూర్తి అవుతుందే. సుమారు లక్ష పై ఎకరాలు సాగు అవుతుండే. మళ్ళీ దానిని మళ్ళీ డిజైన్ మార్చి 3 వేళ కోట్లకు తీసుకువెళ్లారు. కేవలం 1600 కోట్లతో పైపులు వేసారు అంతే. ఎందుకంటే అందులో కమిషన్ తీసుకున్నావు. మిషన్ భగీరథ పథకంతో ఎంతో అవినీతి చేశావు. ఆ అవినీతి సొమ్ము ఆరగాకనే ప్రశాంత్ రెడ్డి దొంగ నిరహార దీక్ష చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకపైపు సంక్షేమాన్ని,మరోపక్క అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అన్ని నెరవేరుస్తున్నాము. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాము, పది సంవత్సరాలలో మీరు ఎన్నడు ఇవ్వని రేషన్ కార్డులను మేము అధికారంలోకి వచ్చాక అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేశాం. అందరికీ సన్నబియం ఇస్తున్నాము. 5 లక్షలు నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగింది. రైతులకు రైతు బంధు మీలాగా గుట్టలకు వెయ్యడం లేదు పంట పండించే భూములకు వేస్తున్నారు. గతం బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఇచ్చిన దళిత బందులో కమిషన్ లు తీసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఇచిన హామీలు నెరవేరుస్తున్నాం. లింబాద్రి గుట్టకు 4 కోట్లు మంజూరు చేయడం జరిగింది. భీమ్గల్ పట్టణానికి అదనంగా 15 కోట్లు ఇచ్చాము. మేము చేస్తున్న సంక్షేమం చూసి ఓర్వలేక ప్రశాంత్ రెడ్డి దొంగ దీక్ష. రాబోయే రోజుల్లో మళ్ళీ కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు పట్టం కడతారు. ప్రశాంత్ రెడ్డి మీరు మీ పార్టీని కాపాడుక...

# నాణ్యతలో రాజీ పడొద్దు

**నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**

**ప్రతి వారం పనుల్లో స్పష్టమైన పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలి.**

**క్షేత్రస్థాయిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్.**

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిది . (జూలై 16):** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ విద్యార్థులకు ఆధునిక, నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతిష్ఠాత్మక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ గురువారం ఉప్పునుంతల మండలంలోని రాయిచేడ్ గ్రామంలో క్షేత్రస్థాయిలో, నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, ప్రస్తుత దశ, ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. నిర్మాణ స్థలానికి చేరుకున్న కలెక్టర్, పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పూర్తిగా పరిశీలించి అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఆమోదించిన డిజైన్, మ్యాప్, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగానే పనులు కొనసాగాలని స్పష్టం చేశారు. అనుమతులు పొందిన నమూనాలో ఎలాంటి మార్పులు చేయకుండా, నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న బేస్‌మెంట్ పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన, పనుల వేగాన్ని మరింత పెంచాలని సూచించారు. నిర్మాణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన యంత్రాలు, నిర్మాణ సామగ్రి, కార్మికులను సమకూర్చి పనులను వేగవంతంకొనసాగించాలనిప్రతి వారం పనుల పురోగతి స్పష్టంగా కనిపించేలా లక్ష్యాలను నిర్దేశించుకుని అమలు చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, భవనం ఎంతో కాలం పాటు విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రతి దశలో ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నాణ్యతలో ఏమాత్రం రాజీ పడవద్దని హెచ్చరించారు. నిర్మాణానికి వినియోగించే సిమెంట్, స్టీల్, కాంక్రీట్ తదితర సామగ్రి నాణ్యతను నిరంతరం పరీక్షిస్తూ పనులు కొనసాగించాలని నిర్మాణ ప్రాంగణంలో భద్రతా చర్యలను కూడా కచ్చితంగా అమలు చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించిన కలెక్టర్, ప్రతి దశ పూర్తయిన వెంటనే నాణ్యతా తనిఖీలు నిర్వహించాలనిఆదేశించారు. నిర్మాణంలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంలో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కీలకంగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఆధునిక తరగతి గదులు, వసతి గృహాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు,



డైనింగ్ హాల్ తదితర సౌకర్యాలతో కూడిన సమగ్ర విద్యా వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలనే లక్ష్యంతోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలను చేపట్టిందన్నారు. నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖలుసమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల పురోగతిపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తామని, అలసత్వం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో వేగం, నాణ్యత రెండూ సమానంగా ఉండాలని, ప్రజాధనం వృథా కాకుండా ప్రతి రూపాయి ఫలితమిచ్చేలా అధికారులు పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఈడబ్ల్యూఐడిసి ఈఈ , అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, ఇంజనీరింగ్ అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో లక్షల ఆదాయంఅ సాధించొచ్చు

**తక్కువ నీటితో అధిక లాభం, రైతులు ముందుకు రావాలి - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 16):** వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకమైన పంటగా నిలుస్తోందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు. అచ్చంపేట మండలంలోని లింగోటం గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు రాజశేఖర్ గౌడ్ తన 4 ఎకరాల్లో సాగు చేసిన ఆయిల్ ఫామ్ తోటను జిల్లా ఉద్యాన శాఖ, ఇతర రైతులు , ఆయిల్ ఫామ్ కంపెనీ అధికారులతో కలిసి గురువారం కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పరిశీలించారు. ఈ సందర్భంగా తోటలో మొక్కల పెరుగుదల, దిగుబడి, నీటి వినియోగం, నిర్వహణ పద్ధతులు, కోత విధానాలను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ రైతుతో మాట్లాడి పంట సాగుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., లింగోటం గ్రామ రైతు రాజశేఖర్ గౌడ్ సాధించిన విజయం ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ డిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, ముఖ్యంగా వరికి బదులుగా తక్కువ నీటితో అధిక ఆదాయం ఇచ్చే ఆయిల్ ఫామ్ వంటి పంటలను సాగు చేయడం ద్వారా రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులకు ఆయిల్ ఫామ్ సాగు, నిర్వహణ, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. విజయవంతమైన రైతుల అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవడం ద్వారా ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రగతిశీల రైతు రాజశేఖర్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. రైతు సాధించిన విజయాన్ని కొనియాడుతూ, ఇదే స్ఫూర్తితో మరింత మంది రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు అడుగులు వేయాలని కలెక్టర్ కోరారు. భారత వాతావరణ శాఖ అధికారం వెల్లడించిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ సంవత్సరం వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు ఉన్నాయని, ప్రాజెక్టుల్లో కూడా నీటి నిలువలు కేవలం త్రాగునీటి అవసరాల కోసమే ఉన్నాయని, రైతులు ఈ విషయాలను అర్థం చేసుకోని, వరికి ఇతర ప్రత్యామ్నాయ పంటలను పండించేలా ముందుకు రావాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. అక్కడ వచ్చిన కొంతమంది రైతులు 30 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రాగా, కలెక్టర్ వారి అందరిని అభినందించి, అందుకు అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు రైతు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం నాలుగు ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ ఏడాది మొదటిసారిగా వాణిజ్య స్థాయిలో దిగుబడి రావడం ప్రారంభమైందని చెప్పారు. ఎకరానికి సుమారు నాలుగు టన్నుల చొప్పున మొత్తం 16 టన్నుల ఆయిల్ ఫామ్ గింజలు ఉత్పత్తి అయ్యాయని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ప్రతి టన్నుకు రూ.23,783 చొప్పున మొత్తం రూ.3,65,000కు పైగా ఆదాయం వచ్చినట్లు కలెక్టర్‌కు రైతు వివరించారు. పంటకు మంచి మార్కెట్ ఉండటంతో పాటు ప్రభుత్వ మద్దతు కూడా లభిస్తుండటం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతు ఈ సందర్భంగా తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో డ్రిప్ ఇరిగేషన్‌నువినియోగిస్తున్నట్లు రాజశేఖర్ గౌడ్ చెప్పారు. ఈ పంటకు నీటి అవసరం తక్కువగా ఉండటంతో పాటు, నీటి వినియోగం కూడా సమర్థవంతంగా ఉంటుందని వివరించారు. సరైన నిర్వహణ, ఎరువుల వినియోగం, సమయానుకూల సంరక్షణతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశం మాట్లాడుతూఆయిల్ ఫామ్ తోటల్లో పండిన గెలలను ఎలా గుర్తించాలి, కోతకు సరైన సమయం ఏది, ఏ విధానంలో గెలలను కోయాలి, కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి వంటి అంశాలను కలెక్టర్‌తో పాటు అక్కడికి వచ్చిన రైతులకు వివరించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే దిగుబడి మరింత పెరుగుతుందని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాన్ని అందజేస్తోందని తెలిపారు. రైతు మొక్కలు నాటిన సంవత్సరం నుంచి వరుసగా నాలుగు సంవత్సరాల పాటు ప్రతి ఎకరానికి రూ.4,200 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా రైతులకు ప్రారంభ దశలో ఆర్థిక భారం తగ్గుతుందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, అచ్చంపేట డివిజన్ ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, నాగర్ కర్నూల్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి జగన్, వ్యవసాయ అధికారులు, గ్రామ సర్పంచ్ వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే డిస్ప్లే లో గిన్నీస్ వరల్డ్ రికార్డ్ టైటిల్ సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన

**నిర్మల్ టౌన్: (మీడియా టుడే) 16 జూలై 2026**



హైదరాబాదు లోని గచ్చిబౌలి లో జరిగిన కరాటే డిస్ప్లే లో గిన్నీస్ వరల్డ్ రికార్డ్ టైటిల్ సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అభినందించారు. నిర్మల్ కు చెందిన లక్ష్మీకాంత రావు కుమార్తెలు గాయత్రి, భువనేశ్వరి లు కరాటే డిస్ప్లే లో గిన్నీస్ వరల్డ్ రికార్డ్ టైటిల్ ఘనత సాధించారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విద్యార్థులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధించి, జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు.

# అచ్చంపేట నుండి కల్వకుర్తి కి వెళ్లేందుకు బస్సుల సంఖ్యను పెంచాలి.

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 16):**




అచ్చంపేట ఆర్టీసీ డిపో నుంచి ఉప్పునుంతల మొల్గర, ఉల్పర, గ్రామాల మీదుగా కల్వకుర్తికి వెళ్లే బస్సు సర్వీస్లు పెంచాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో రెండు బస్సులు నడిచే ఈ మార్గంలో ప్రస్తుతం ఒకే బస్సు నడుస్తుందని అందువల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే బస్సు నడుస్తూ ఉండడంతో సమయానికి బస్సులు లేక 12 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే బస్సు సర్వీసులు పెంచాలని కోరుతున్నారు.

# కంటతడి పెట్టిస్తున్న ఉల్లి ధర

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 16):**



ఉల్లి పంట రైతులకు కాసుల పంట కురిపిస్తుండగా నిగదారులకు మాత్రం కంటతడి పెట్టేస్తుంది కేంద్రం కనీసం మద్దతు ధర ల 2,125 పెంచడంతో డిమాండ్ పెరిగింది. మేలో క్వింటాలు ఉల్లి ధర 1500 రూపాయలు ఉండగా ప్రస్తుతం మార్కెట్లో 3 వేల నుండి 3,300 రూపాయల వరకు చేరింది. ఆటో రిటైల్ మార్కెట్లో నెల కిందట వరకు వందకు నాలుగు కిలోలు కాగా ప్రస్తుతం 35 రూపాయల నుంచి 40 రూపాయలు పలుకుతుంది దీంతో వినియోగదారులకు ఉల్లి ధర కంటతడి పెట్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ లీగ్ 8వ ఎడిషన్ గ్రాండ్ ఫినాలేలో విజేతలకు బహుమతుల ప్రదానం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**- విజేతలు, రన్నరప్ క్రీడాకారులకు ట్రోఫీలు అందజేత**

**- యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే ఆకాంక్ష**




**ఉప్పల్, జూలై 16 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్‌లో నిర్వహించిన ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ లీగ్ (ఎఫ్‌బీఎల్)--8వ ఎడిషన్ గ్రాండ్ ఫినాలే పోటీలు ఉత్సాహంగా ముగిశాయి. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్స వంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలు, రన్నరప్ క్రీడాకారులకు ట్రోఫీలు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ఇలాంటి పోటీలు యువతలో క్రమశిక్షణ, స్నేహభావం, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, నిర్వాహకులు సాజన్ ఖాన్, మహేందర్ రెడ్డి, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ చైతన్య నీతాయి జగన్నాథ్ మందిర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రథ యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 16 న్యూస్,**



మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్ పేట్ డివిజన్ లో గల శ్రీ సాయి బాలాజీ ఫేస్ 2 కమ్యూనిటీ హాల్ లో శ్రీశ్రీ చైతన్య నీతాయి జగన్నాథ్ మందిర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రథ యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు. సాయి బాలాజీ కాలని నుండి రథ యాత్ర ప్రారంభమై గాయత్రి హిల్స్, బడంగ్ పేట్ బాలాపూర్ మెయిన్ రోడ్డు, శ్రీ విద్యా టౌన్ షిప్, సాయి బాలాజీ ఫేస్-1 లో కొనసాగనున్న రథయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్లోక ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఆధ్యాత్మిక గురువు చంద్ర దాస్ మరియు కాలని వాసులు, మహిళలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అరుణోదయ నాగన్న సంతాప సభను జయప్రదం చేయండి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు- జమ్మిచెడు కార్తీక్



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 16)**
పాటల పెద్దన్న అరుణోదయ నాగన్న సంతాప సభ 25వ తేదీన హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన భవన్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగు సంతాప సభను జయప్రదం చేయాలని కోరుతూ సంతాప సభ పోస్టర్ ఆవిష్కరణ గద్వాల జిల్లా కేంద్రం లోని కృష్ణవేణి చౌరస్తాలో లో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు, జమ్మిచేడుకార్తీక్ మాట్లాడుతూ అరుణోదయ నాగన్న గొంతెత్తి పాడితే గోదావరి లోయంత ప్రతిధ్వనిస్తుందని కష్ట జీవి కేంద్రంగా చేసుకొని రాసిన ఎన్నో పాటలు నాగన్న గొంతులో జాలువారాయని అన్నారు తెలుగు నేల మీద అందునా శ్రమజీవులకు నాగన్న పాట ప్రీతిపాత్రం అయిందని పోరాడే ప్రజలకు పదునైన ఆయుధంగా మారిందని అన్నారు నాగన్న 70 ఏళ్ల క్రితం పోరాటాల గుమ్మం ఖమ్మం జిల్లా తిరుమలయ పాలెం మండలం రాజారాం గ్రామంలో జన్మించాడని పేద కుటుంబంలో జన్మించిన నాగన్న చిన్ననాటి నుండి పుట్టెడు కష్టాలు సవి చూచాడని పిల్లగాడుగా పశువుల కాపరిగా జీతగాడిగా పొలం దున్నాడని కుల వృత్తిగా తాటి చెట్లు ఎక్కి కళ్ళు గీశారని బ్రతుకుతెరువు కోసం బట్టలు కుట్టే దర్జీ గాను మారాడని అన్నారు నాగన్న చిన్ననాటి నుండి పాట అంటే ఎంతో ఇష్టం బిచ్చగాళ్ళ గ్రామాల్లో తిరిగి పాడే పాటలు యక్షగానాలు జన పదాలను శ్రద్ధగా విని పాడేవాడని ఒకసారి వింటే చాలు ఆ పాట పద్యం నాగన్న గొంతులో శ్రావ్యంగానూ మధురంగానూ మారిపోయేదని అన్నారు ప్రజల కోసం నిబద్ధతికే కాకుండా విప్లవానికే జీవిత కాలమంతా నాగన్న కట్టుబడి ఉన్నాడని అన్నారు .నాగన్న జీవితం ఆదర్శప్రాయం తను నమ్మిన సిద్ధాంతం కోసం మనమంతా కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు సంతాప సభను హైదరాబాదులో జూలై 25న నిర్వహించాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిందని ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కళాకారులు రచయితలు, సాహితీపరులను ఒక ప్రశ్నల కోరారు ఈ కార్యక్రమంలో.పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య, నాగన్న టీపీఎఫ్, గంజిపేట కోళ్లఅంజి, మహేష్. మల్లకల్, సుధాకర్ పగుల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలి

## జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 16):**
వివరాలు సమర్పించని పక్షంలో ఓటరు జాబితాలో పేరు నమోదు ఆగస్టు 3 వరకు ప్రత్యేక సమగ్ర సవరణ గడువు పొడిగిం పునాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హెమంత కేశవ్ పాటిల్ పరిశీలించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కేమూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటరు నమోదును ధృవీకరించుకుని ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తప్పనిసరిగా భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్ హెమంత కేశవ్ పాటిల్ సూచించారు. కొండనాగుల గ్రామంలోని 216వ పోలింగ్ కేంద్రాన్ని గురువారం సందర్శించిన జిల్లా కలెక్టర్, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) పార్వతమ్మ నిర్వహిస్తున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఓటర్ల వివరాలను ధృవీకరిస్తూ, వారి ఫోటోలను స్వయంగా తీసి ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి నమోదు ప్రక్రియను పరిశీలించారు. డిజిటల్ విధానంలో వివరాల నమోదు, పత్రాల అప్‌లోడ్, ఫోటో ధృవీకరణ తదితర అంశాలపై బీఎల్ఓకు పలు సూచనలు చేశారు. ప్రక్రియలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూభారత ఎన్నికల సంఘం రూపొందించే ఓటరు జాబితా సంపూర్ణంగా, పారదర్శకంగా, తప్పులులేకుండా ఉండేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ ప్రక్రియలో ప్రతి ఓటరు తన వ్యక్తిగత వివరాలను ధృవీకరించడంతో పాటు అవసరమైన పత్రాలను బీఎల్ఓకు అందజేయడం అత్యంత కీలకమని , ప్రతి ఇంటికి బీఎల్ఓలు వెళ్లి వివరాలనుసేకరిస్తున్నందున ప్రజలు వారికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటరు వివరాలు సమర్పించని వారు లేదా అవసరమైన ధృవీకరణ పత్రాలు అందించని వారి పేర్లు ఓటరు జాబితాలో నమోదు లేదా కొనసాగింపులో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి అర్హులైన ఓటరు బాధ్యతగా స్పందించి తమ వివరాలను సమర్పించాలని సూచించారు. ప్రజలు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. యువత, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు సహా ప్రతి వర్గానికి చెందిన అర్హులైన ఓటర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. గ్రామాల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు, బీఎల్ఓలు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటు ం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ అన్నారు. కేంద్ర ఎన్నికల



సంఘం ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గడువును ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకుని ఇంకా వివరాలు సమర్పించని వారు వెంటనే తమ బీఎల్ఓను సంప్రదించి నమోదు, ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో నమోదైన పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, అర్హులైన ఒక్క ఓటరు కూడా ఈ ప్రక్రియకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# విద్యాశాఖ నిర్లక్ష్యంపై PDSU ఆగ్రహం

**అనుమతులు లేని విద్యాసంస్థలను సీజ్ చేసి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.**

**జిల్లాలో విద్యా మాఫియాకు అండగా నిలుస్తున్న అధికారులపై విచారణ జరపాలి.**

**డి ఈ ఓ పనితీరుపై సమగ్ర విచారణ చేసి వెంటనే సస్పెండ్ చేయాలి.**



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**
జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా నడుస్తున్న విద్యాసంస్థల వ్యవహారంపై జిల్లా విద్యాశాఖ వైఫల్యానికి నిదర్శనమా? లేక అక్రమాలకు అండదండనా? అనే అనుమానాలు ప్రజల్లో తీవ్రంగా వ్యక్తమవుతున్నాయని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిల్లాలో అనుమతులు లేని పాఠశాలలు బహిరంగంగానే నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు కళ్లు మూసుకుని ఉండటం దురదృష్టకరమని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న కారణాలను విచారణ చేసి వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు తమ పర్యవేక్షణ బాధ్యతలను విస్మరించారా? అక్రమార్కులకు అండగా ఉన్నారా? లేక ఉద్దేశపూర్వకంగా చర్యలు తీసుకోవడంలేదా? అనే అంశాలపై హై లెవల్ విచారణ జరపాలని కోరారు. జిల్లాలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల అక్రమాలపై వరుసగా ఫిర్యాదులు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారో ప్రజలకు జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) విధుల నిర్వహణ, అక్రమ విద్యాసంస్థలపై తీసుకున్న చర్యలు, పర్యవేక్షణ వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగం, అక్రమార్కులకు సహకరించినట్లు తేలితే డీఈవో తో పాటు సంబంధిత అధికారులందరినీ వెంటనే సస్పెండ్ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రతి విద్యాసంస్థపై తక్షణమే దాడులు నిర్వహించి పాఠశాలలను సీజ్ చేయడంతో పాటు యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును, తల్లిదండ్రులను మోసం చేసే విద్యా వ్యాపార సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా భారీ ఆందోళనలు, ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడులు, రాస్తారోకోలు నిర్వహించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు బన్నీ, అరుణ్, పవన్, కళ్యాణ్, సాయి, మహేష్, శ్రీధర్, రవి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియత్రణయే లక్ష్యంగా

## ప్రమాదాలు జరుగు (బ్లాక్ స్పాట్స్) ప్రదేశాలు సందర్శన

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 16**
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గురువారం రోజున బోయిన్ పల్లి మండలం కోదురుపాక చౌరస్తాలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాన్ని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్,బోయినపల్లి ఎస్ఐ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదాలకు దారితీసే కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల విలువైన ప్రాణాలను కాపాడేందుకు ప్రమాదకర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు నిర్మించడం, స్ట్రీట్ లైటింగ్ కల్పించడం,రోడ్డు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే వాహనదారులు ట్రాఫిక్ , రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తూ అతివేగం నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించి సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం మిడ్ మానేర్ డ్యామ్‌ను సందర్శించి, సంబంధిత ఇంజనీర్లతో డ్యామ్ భద్రత మరియు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. డ్యామ్ పరిసర ప్రాంతాల్లో ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు



# తిమ్మాపురం గ్రామంలో ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు

మీడియా టుడే, జూలై16/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామం గురువారం రోజు ఉపాధి హామీ నిధులు 5 లక్షలతో గ్రామంలోని వీధుల్లో సిసి రోడ్డు పోయించిన సర్పంచ్ కోసన లక్ష్మి కిష్టయ్య యాదవ్.వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నమని అన్నారు. పలు అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేయాలని కోరినామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టు మహేశ్, మాజీ సర్పంచ్ కోసన కిష్టయ్య, వార్డుమెంబర్లు తుమ్మల మహేందర్ రెడ్డి,కోసిన మమత,నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ పోచంపల్లి మండల కార్యవర్గ సమావేశం

## -ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 16:



యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బూత్ స్థాయి నుంచి బలోపేతం కావాలని కోరారు,మండలంలో ఉన్నటువంటి ప్రతి సమస్యపై కాంగ్రెస్ విఫలమైంది అన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఈసారి ప్రజల్లో వచ్చిన మార్పు ఇక ఏ టిఆర్ఎస్ పార్టీ,కాంగ్రెస్ పార్టీలు కూడా ఎన్ని డబ్బులు ఇచ్చినా కూడా బిజెపి పార్టీ వైపే ఎదురు చూస్తూ ఉన్నారు కనుక బిజెపి లో ఉన్నటువంటి ప్రతి కార్యకర్తకు ధైర్యాన్ని నింపారు.ఈ సమావేశానికి మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చెరుకు వెంకటేశం,జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కాడిబసవయ్య,జిల్లా చేనేత సెల్ గంజి బసవలింగం,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి,మండల జనరల్ సెక్రెటరీ ముద్దం హరీష్, ఉపాధ్యక్షులు బోదాస్ మల్లేష్,బీజేవైఎం అధ్యక్షుడు చంద్రవాస్ యాదవ్,బైరు వెంకటేష్,బద్దం వెంకటరెడ్డి, ఎండోమెంట్ జిల్లా కో కన్వీనర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డీఏపీ విక్రయాలపై నిఘా పెంచాలి

## సూర్యాపేట డీఏఓ శ్రీధర్‌రెడ్డికి బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు జనిగ సందీప్ వినతి.



హుజూర్ నగర్ మీడియా టుడే, రిపోర్టర్: నకిలీ డీఏపీ ఎరువుల బస్తాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతూ బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జనిగ సందీప్ సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) శ్రీధర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని పలు ప్రాంతాల్లో నకిలీ డీఏపీ బస్తాల విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపించారు. జిల్లాలో ముఖ్యంగా మఠంపల్లి మండలంతో పాటు హుజూర్‌నగర్ పట్టణంలో కూడా కొందరు ఎరువుల వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా డీఏపీ బస్తాలను విక్రయిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు.రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ ఎరువులు విక్రయించే వారిపై వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అక్రమాలకు పాల్పడుతున్న డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నాణ్యత లేని ఎరువుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, రైతుల ప్రయోజనాల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నకిలీ ఎరువుల విక్రయాలను పూర్తిగా అరికట్టాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

# బీజేపీ పోరాటానికి మద్దతు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి డిమాండ్

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ), జూలై 16 న్యూస్,



తల్లీ భారతి కి జై అంటూ దేశ భక్తి గల ముస్లింలను , క్రైస్తవులను బిజెపి పార్టీ హిందువులతో సమనామిగలనే బావిస్తుందని బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి అన్నారు, పాకిస్తాన్, బంగ్లాదేశ్, బర్మా, మాయమ్మార్ రోహింగ్యాలను 2002 లో భారత్ లో తెచ్చి పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీనికి ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ లు శరణార్థుల పేరిట అడ్డాగా మార్చింది కాంగ్రెస్ అని ఈ విషయములను అందరూ తెలుసుకోవాలని అన్నారు, ఎంఐఎం, ఎం బి టి లు మతతత్వమును రేచ్చగొడుతున్నాయని తెలిపారు, వీటికి కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ లు ఓటు బ్యాంకు ల, కోసం మద్దతు ఇస్తున్నాయని అన్నారు తక్షణమే కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లు రోహింగ్యాలను తిరిగి పంపాలని బీజేపీ పోరాటానికి మద్దతు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు ..... జై భారతమాత కి జై

# మోటకొండూర్ మండలంలో ఇరుకుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

మీడియా టుడే, జూలై16/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఇంచార్జీ,మాజీ ఎమ్మెల్యే,మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురువారం రోజు మోటకొండూర్ మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల ప్రమాదంలో గాయపడి, కాలికి శస్త్రచికిత్స చేయించుకుని తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ముత్తిరెడ్డిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ ఆడెపు విజయ భర్త ఆడెపు స్వామిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తేర్యాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు పంజాల సాయి కిరణ్ గౌడ్ తండ్రి పంజాల బిక్షపతి గురువారం ఉదయం మరణించారు.వారి పార్థివదేహాన్నీ సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరివెంటా బిఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# పోత్తూరు వాగు బ్రిడ్జి పైన రైతులు మహాధర్నా





ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 16

మిడ్ మానేరు జలాశయం నుంచి వెంటనే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇల్లంతకుంట మండలం, పోత్తూరు బ్రిడ్జిపై గురువారం రైతులు ధర్నా నిర్వహించారు. నీటి విడుదలలో జరుగుతున్న జాప్యంపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పంప్ హౌస్‌లు సిద్ధంగా ఉన్నప్పటికీ, మిడ్ మానేరు నుంచి నీటిని విడుదల చేయకపోవడంతో సాగు పనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని రైతులు తెలిపారు. ఇప్పటికే వరి పంటలకు నీటి అవసరం పెరిగిందని, ఆలస్యం కొనసాగితే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే మిడ్ మానేరు జలాశయం నుంచి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీటి విడుదల జరిగే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని రైతులు హెచ్చరించారు వర్షాలు లేక రైతులు వేసిన మొక్కజొన్న, పత్తులు, ఇప్పటికే మొలువక, మొలిసిన మొక్కలు ఎండిపోతున్నాయి , చివరికి నారు పోసిన వరికి నీల్లు లేక నార్లు ఎండిపోతున్నాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రైతాంగాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని మీడ్ మానేరు గుండా నీటిని విడుదల చేయాలని రైతులు కోరారు . వాహనాలు ఎక్కడి , అక్కడ నిలిచి పోయాయి ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు తో పాటు బి అర్ ఎస్ నాయకులు మహిళలు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు, ఈ రైతుల మహధర్నా కు స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ , బోయిన్ పల్లి ఎస్సై రమాకాంత్, తంగల్లపల్లి ఎస్సై ఉపేంద్రచారి తో సిబ్బంది పాల్గొని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు

# వర్షం కురువాలని గ్రామ దేవతలకు నీటిని సమర్పించి బ్రతుకమ్మ ఆడుతున్న మహిళలు

## తిమ్మాపురం గ్రామంలో వానదేవుని కోసం పూజలు చేసిన మహిళలు

మీడియా టుడే, జూలై16/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో గురువారం రోజు మహిళలు వర్షం కురువాలని గ్రామంలో గల గ్రామ దేవతలకు పూజలు చేసి నీటిని సమర్పించినారు. అనంతరం మహిళలు వానలు కురువాలని బతుకమ్మ ఆడినారు. వానమ్మ వానమ్మ ఒక్క సారి వచ్చిపోరాదే వానమ్మ వానమ్మ పంటలు సాగు లేక వానమ్మ వానమ్మ భూములు భీడువారిపాయే వానమ్మ వానమ్మ ఒక్క సారి వచ్చిపోరాదే వానమ్మ వానమ్మ అంటూ మహిళలు పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ బతుకమ్మ ఆడటం జరిగింది. వర్షాలు కురిస్తే భూమిపైన జీవించే సకల జీవరాసులు బ్రతుకుదేరువును చూపించినట్లు అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కందడి అనసూర్య,కొమిరెల్లి భారతమ్మ, నోముల భారతమ్మ, తోల్పునూరి భారతమ్మ,తుమ్మల పద్మ, తుమ్మల రాణి, కౌకుంట్ల సంధ్య, కౌకుంట్ల కవిత, తుమ్మల ప్రమీల, తుమ్మల స్వరూప,తుమ్మల శంకరమ్మ, నోముల రూప, బొంత కమలమ్మ, బొంత పూలమ్మ, బొంత రోహిణి, బొంత పద్మ,నాగం లలిత, నాగం కల్పన,నాగం అలివేల, తటకూరి సిద్ధమ్మ, తోటకూరి పుష్పమ్మ,తోల్పునూరి మంగమ్మ,తోటకూరి జయమ్మ తదితర గ్రామ మహిళలు



పాల్గొన్నారు.

# అంతిమ మజిలీకి దూరమవుతున్న ఆ నలుగురు

## పాడెమోసే భుజాలు కరువు - యంత్రాల్లోనే అంతిమయాత్ర

## మసకబారుతున్న మానవ సంబంధాలు - చివరి మజిలీకి బంధువులు దూరం





మీడియా టుడే, జూలై16/ఆలేరు ఆర్సీ: ఒకప్పుడు ఒక ఇంట్లో ఎవరైనా చనిపోతే అది ఆ ఒక్క కుటుంబ దుఃఖం కాదు.. ఆ ప్రాంతమంతా కన్నీరు పెట్టుకునేది. ఇంట్లోకి ముందు పాడే సిద్ధమవుతుంటే భుజం ఇచ్చేందుకు ఎన్నో చేతులు ముందుకు వచ్చేవి. 'చావుకు నలుగురు' అనేది ఊరికే కాదు. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపించేది. చివరి యాత్రలో ముందుకు నడిచే ఆ నలుగురు కన్నీటి మధ్యన ఆ కుటుంబం ఒంటరిగా లేదన్న ఓదార్పు నిచ్చేది. కానీ ప్రస్తుత కాలంలో అరకొర మజిలీలో మానవీయత లేని దృశ్యాలు కనిపిస్తున్నాయి. సాంకేతికత పెరిగింది .సంబంధాలు తగ్గాయి. ఫోన్ లో సంతాపం చెప్పి సరిపెడుతున్నారు. శ్మశానానికి వెళ్లే సమయం లేదనే కారణాలు చెప్తున్నారు. చావుకు తోడుండే ఆ నలుగురు ఐకమత్యానికి నిదర్శనం. ఆ చివరి నడకలో కనిపించే మనుష్యత్వం అలాంటి మాటలకూ లండన్ దైన్యం. మసకబారుతున్న మానవ సంబంధాలు నేటి సమాజంలో కాలం చెల్లిన వారి పాడె మోసే నలుగురు కూడా దొరకని పరిస్థితులు కొన్ని చోట్ల కనిపించడం మానవ సంబంధాల బలహీనతకు అద్దం పడుతుంది. ఒకప్పుడు పాడె భుజాన వేసుకోవడం అంటే ఆ మనిషి పట్ల మనం చూపించే చివరి బాధ్యత అన్న భావన ఉండేది. ఎండైనా, వానైనా, బురదైనా కిలో మీటర్ల దూరం మృతుడి చివరి ప్రయాణంలో ముందు ఉండేవారు. దాన్ని బాధ్యతగా మాత్రమే కాకుండా చనిపోయిన వారు బతికిన జీవితానికి ఇచ్చే గౌరవంగా భావించేవారు. కానీ నేటి సమాజంలో కొన్నిచోట్ల కనిపిస్తున్న దృశ్యాలు మనస్సును కలచివేస్తున్నాయి. మృతదేహాలను మోసేందుకు భుజాలు లేక వాహనాలపై తీసుకెళ్లాల్సి రావడం బాధాకరంగా కనిపిస్తోంది.ఆఖరి దారిలో ఒంటరి అడుగులు ఒక మనిషి చివరి ప్రయాణంలో కూడా నడిచే అడుగులు తగ్గిపోతున్నాయి. ఒకప్పుడు మృతదేహం ముందు చివరి గౌరవంగా డప్పులు కొట్టువారు నడిచేవారు. శవంపై పూలు జల్లుతూ బంధుత్వాన్ని గుర్తుచేసే ఆచారాలు పాటించేవారు. కానీ ఇప్పుడు వైకుంఠ రథాలలో మృతుల కుటుంబ సభ్యులు, సొంత వాహనాల్లో వారి బంధువులు శ్మశాన వాటికకు వెళ్తున్నారు. ముఖ్యంగా తల కొరివి పెట్టే వారితో సహా డప్పులు కొట్టేవారు సైతం వైకుంఠ రథంలోనే వెళ్లే దుర్భరమైన దృశ్యాలను చూసే పరిస్థితులు నెలకొంటున్నాయి. వాహనంలో కూర్చున్న వాళ్ళలో ఎంత బాధ ఉన్నా మనిషి మనిషికి ఇంత దూరమవుతున్నాడా అన్న ప్రశ్న మొలకెత్తుతోంది.జీవితమంతా మనుషుల మధ్య గడిపిన వ్యక్తి చివరి ప్రయాణంలో మాత్రం కొద్దిమందితోనే సాగిపోవడం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. వలసలు, ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళ్లడం, చిన్న కుటుంబాల జీవనం, పనుల ఒత్తిడి, మారుతున్న జీవనశైలి ఇవన్నీ కారణాలే కావచ్చు. కానీ కారణాలు ఎన్ని ఉన్నా బాధలో ఉన్న కుటుంబానికి భుజం ఇవ్వడం, మృతుడి చివరి యాత్రలో నడవడం అనే మానవీయత తగ్గిపోవడం మాత్రం సమాజం ఆలోచించాల్సిన అంశమే.ఒకప్పుడు ఊరిలో ఎవరైనా చనిపోయినా 'ఎవరి ఇంటివాడు?' అని కాదు. 'మన ఊరివాడు' అనే భావన ఉండేది. ఇప్పుడు 'మన పని', 'మన సమయం', 'మన ప్రయాణం' అనే పరిమితుల్లో బంధాలు కూడా ఇరుక్కుపోయి మానవ సంబంధాలు మసకబారుతున్నాయి అన్న ఆవేదన కలుగుతోంది. బతికున్నప్పుడు పలకరించలేకపోయినా కనీసం చివరి చూపుకు వెళ్లడం చివరి యాత్రలో కొన్ని అడుగులు నడవడం బాధలో ఉన్న కుటుంబానికి భరోసా ఇవ్వడం ఇవి పెద్ద సాయోపాయం కాకపోయినా మనిషిగా గొప్ప మానవీయత చివరికి మనిషి సంపాదించేది డబ్బు కాదు. మన సమయాల్లో నడిచే మనుషులే. ఒకప్పుడు ఆ నలుగురు ఉండేవారు. ఇప్పుడు ఆ నలుగురే దూరమవుతుంటే అది కేవలం ఒక అంతిమయాత్రలో దైన్యం కాదు మన సమాజంలో జరుగుతున్న నిశ్శబ్ద మార్పు. 'చావుకు నలుగురు' అనేది సామెత మాత్రమే కాదు మనిషి జీవితానికి సమాజం ఇచ్చే చివరి గౌరవం. ఆ నలుగురు దూరమవుతుంటే పాడెమోసే భుజాలు కరువవుతుంటే మృతదేహం ముందు నడిచే అడుగులు కూడా వాహనాల్లోనే మిగిలిపోతుంటే మన బంధాలు, మన మానవత్వం ఏ దిశగా వెళ్తున్నాయో ఒక్కసారి ఆలోచించాల్సిన సమయం వచ్చింది.ఆలోచించండి?

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దత్తత గ్రామం అయిన మల్లాపూర్ లో మంచి నీటి కొరత

మీడియా టుడే, జూలై16/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో మంచి నీరు రాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. మంచి నీటి సమస్య ఉందని పలుమార్లు గ్రామ సర్పంచ్ దృష్టికీ తీసుకెళ్లిన గాని సమస్యనీ అసలు పట్టించుకోవడం లేదని గ్రామ 6 వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు.అలాగె చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వార్డులో ఈ సమస్య తీవ్రతరంగా ఉన్నదని , గ్రామ పంచాయతీ సిబ్బందిపై కూడా ప్రజలు దురుసుగా ప్రవర్తించటం ఇబ్బందికరంగా ఉన్నదని , అసలు గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ సమస్యకు బాధ్యులు కాదని , ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు కొందరు సరిగ్గా లేకపోవడంతో ఇబ్బందులన్నీ తలెత్తాయని ప్రజలు గమనించాలి అని అన్నారు. అలాగే ఈ కాంగ్రెస్ పాలనలో రైతాంగానికే కాదు , గ్రామంలో మంచినీటి కొరతలు సైతం మొదలయ్యాయి అని , ఇలాగే కొనసాగితే ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు చెక్క రాము, పల్లెపాటి శేఖర్, తోట రాము, గుజ్జుల బానమ్మ ,పిట్టల కనకరాజు,తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరులో రూ.2.60 కోట్లతో కచ్చా కాలువలకు శాశ్వత పరిష్కారం



మీడియా టుడే, జూలై16/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రూ.2.60 కోట్ల వ్యయంతో కచ్చా కాలువలను సీసీ కాలువలుగా నిర్మిస్తున్నట్లు ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బిజన బాలమణి భాస్కర్ తెలిపారు.గురువారం చేపట్టిన కాలువల నిర్మాణ పనులను చైర్‌పర్సన్ బిజన బాలమణి భాస్కర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని తెలుసుకుని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని అన్నారు. గతంలో కచ్చా కాలువల కారణంగా వర్షపు నీరు నిలిచిపోయి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. ప్రస్తుతం రూ.2.60 కోట్లతో చేపట్టిన సీసీ కాలువల నిర్మాణంతో వర్షపు నీటి పారుదల మెరుగుపడి ప్రజలకు శాశ్వత ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య సదుపాయాల అభివృద్ధికి మున్సిపాలిటీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల సహకారంతో ఆలేరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ మరియమ్మ మార్క్, తొమ్మిదో వార్డు కౌన్సిలర్ నర్సయ్య ఆంజనేయులు, పదో వార్డు కౌన్సిలర్లు మల్లెల శ్రీకాంత్, సరిత, 11వ వార్డు కౌన్సిలర్ జూకంటి సంపత్ కుమార్, 12వ వార్డు కౌన్సిలర్ జెట్టి సిద్ధిరు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శుక్రవారం, జూలై 17, 2026

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం మంతపురి గ్రామంలో చట్టాలపై అవేర్నెస్ ప్రోగ్రామ్ కరపత్రాలు పంపిణీ

**మీడియా టుడే, జూలై16/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం మరియు మండల లీగల్ సర్వీస్ ఆదేశానుసారం ఆలేరు మండలం మంతపురి గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం రోజు సర్పంచ్ ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం కరపత్రాలు ఇచ్చుట జరిగినది. అదేవిధంగా కొల్లూరు బస్ స్టాప్ దగ్గర సర్పంచ్ పాలకవర్గ సభ్యులు అందరు కలిసి కరపత్రాలు ఇచ్చుట పానల్ లాయర్లు చట్టాల గురించి తెలియజేయడం జరిగింది. సారాజుపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఆశా వర్కర్ ఏఎన్ఎం సర్పంచ్ ఉపసర్పంచ్ గ్రామ పెద్దలు కరపత్రాలు ఇచ్చుట మరియు సర్పంచ్ పానల్ లాయర్లు వివిధ చట్టాల గురించి తెలియజేయడం జరిగినది.మందానపల్లి గ్రామం అంగన్వాడి సెంటర్ దగ్గర కొంతమంది వృద్ధులు గ్రామ పెద్ద మనుషులు ఉప సర్పంచ్ ముందు కరపత్రాలు ఇచ్చుట చట్టాల గురించి తెలియజేయడం అవేర్నెస్ ప్రోగ్రాం చేయడం జరిగినది. ఈ నాలుగు గ్రామాల్లో ప్యానల్ లాయర్లు పి రవికుమార్, టి హరికృష్ణ,పిఎల్వి ఎండి మౌలానా పాల్గొన్నారు.

## దేగాం గ్రామానికి రూ.20 లక్షల అభివృద్ధి నిధులు-ప్రొసీడింగ్స్ కాపీ అందజేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా జూలై 16 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



భైంసా మండలంలోని దేగాం గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మరో అడుగు ముందుకు వేశారు. గ్రామంలోని ముదిరాజ్ కళ్యాణ మండపానికి టీన్ షెడ్ నిర్మాణం కోసం రూ.10 లక్షలు, అలాగే దత్త (కృష్ణ) మందిరం అభివృద్ధి పనుల కోసం రూ.10 లక్షలు మంజూరు చేశారు. మొత్తం రూ.20 లక్షల నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను ఆయా కుల సంఘాల నాయకులకు ఎమ్మెల్యే అందజేశారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనకు కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామానికి అభివృద్ధి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన.. ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



ఎర్రుపాలెం మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అధికారుల సమక్షంలో అందజేశారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీ డిఓ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజు కావడంతో గురువారం తాసిల్దార్ సునీత ఎలిజిబెత్,ఎంపీడీవో శారద,ఏఎంసీ చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పేద బడుగు వర్గాల వారికి కళ్యాణ లక్ష్మి పథకం ఆర్థికంగా,హితోధికంగా తోడ్పాటు అందిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన బాధితులకు సీఎం పందు చెక్కులను ఏఎంసీ చైర్మన్ బండారు జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, అనుములు వెంకట కృష్ణారావు, శీలం వెంకటరామిరెడ్డి, సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చిన్న మారు లిఫ్ట్ ఇరిగేషన్ లో మూడవసారి చోరీ

### ఘటన స్థలానికి చేరుకున్న రైతులు దోషులను కఠినంగా శిక్షించాలి!

**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 16**



చిన్నంబావి మండల పరిధిలో పెద్దమారూర్ సమీపంలోని చిన్నమారు లిఫ్ట్ ఇరిగేషన్ కేంద్రం మరోసారి దొంగల బారిన పడింది. గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఆయిల్‌ను పూర్తిగా కిందకు వదిలేసి, అందులో ఉన్న విలువైన కాపర్ వైర్లను అపహరించారు. ఇదే లిఫ్ట్ కేంద్రంలో వరుసగా మూడోసారి చోరీ జరగడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.సమాచారం అందుకున్న చిన్నమారు గ్రామ రైతు కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, రైతు కమిటీ అధ్యక్షుడు పింజరి భాష, రైతు నాయకుడు గూడెపు శివారెడ్డి, రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు మద్దిలేటి మోహన్, రాజుతో పాటు పలువురు రైతులు గురువారం ఘటనాస్థలాన్ని సందర్శించి పరిశీలించారు. దొంగలను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని పోలీసులను కోరారు.

**6 వేల ఎకరాల ఆయకట్టుకు జీవనాడి**

ఈ లిఫ్ట్ ఇరిగేషన్ కేంద్రం ద్వారా కొప్పునూరు, చిన్నమారు, పెద్దమారూర్, వెల్టూరు గ్రామాలకు చెందిన సుమారు 6 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతోంది. ఇలాంటి కీలకమైన కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడటం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ మాట్లాడుతూ.. గతంలో జరిగిన రెండు చోరీ కేసుల్లో ఇప్పటికీ నిందితులను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. డాగ్ స్క్వాడ్, ఫింగర్‌ప్రింట్ నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు చేపట్టి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి సాగునీటి సరఫరాను త్వరగా పునరుద్ధరించాలని అధికారులను కోరారు.

**సీసీ కెమెరాలు పనిచేసి ఉంటే...**

రైతు నాయకుడు గూడెపు శివారెడ్డి మాట్లాడుతూ.. గతంలో రెండుసార్లు కేబుల్ వైర్లు చోరీకి గురైనా నిందితులను పట్టుకోలేదన్నారు. ఇప్పుడు ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్లను కూడా దొంగిలించడం బాధాకరమని అన్నారు. లిఫ్ట్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేసి ఉంటే దొంగలను సులభంగా గుర్తించే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. కృష్ణా నదిలో నీటి విడుదల సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చేదని ఆందోళన వ్యక్తం చేశారు.

**నష్టం అంచనా వేస్తున్నాం**

వర్క్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేసినట్లు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు జరిగిన నష్టం, అపహరణకు గురైన కాపర్ వైర్ల విలువను విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారని చెప్పారు. ఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేలా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్లు జగదీశ్వర్ రెడ్డి,జె. ఈ జాషువా, గ్రామ రైతు కమిటీ అధ్యక్షుడు పింజరి భాష, గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, రైతు నాయకుడు గూడెపు శివారెడ్డి, రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు మద్దిలేటి.మోహన్, రాజు, లస్కర్లు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఆ పనులను చేస్తున్నందుకు సంతోషమే కానీ మేమే నిధులు తెచ్చినట్టుగా చెప్పుకోవడం కరెక్ట్ కాదు

**మీడియా టుడే, జూలై16/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో టియుఎఫ్ఐడిసి నిధులతో 20 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. కోటి 90 లక్షలతో కొలనుపాక రోడ్డులో ఈదమ్మ గుడి వద్ద అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత మాజీ ప్రభుత్వ విఫ్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు అప్పటి మునిసిపల్ చైర్మన్ ప్రస్తుతం మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య శంకు స్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం మారిన తర్వాత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పనులు చేయకుండా కాలయాపన చేసినారు.రెండు సంవత్సరాల తర్వాత అదే పనికి ఇప్పుడున్న చైర్మన్ మరియు పాలకవర్గము అదే పనికి శంకుస్థాపన చేసి ఐదు నెలలు అవుతు న్నది. ఇప్పుడు ఆ పనులను చేస్తున్నందుకు సంతోషం కానీ మేమే నిధులు తెచ్చినట్టుగా చెప్పుకోవడం కరెక్ట్ కాదు.గత ప్రభుత్వంలో పద్దెనిమిది కోట్ల 90 లక్షలు ఇప్పటి ప్రభుత్వం 15 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఆ పనులు త్వరగా చేయాలని మున్సిపల్ బిల్డింగ్ మరియు మెయిన్ రోడ్డు ఇరువైపులా సిసి రోడ్డు ఆలేరు పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచి మరియు పెండింగ్లో ఉన్న సమీకృత మార్కెట్ మరియు స్మశాన వాటిక గత ప్రభుత్వంలో పనులు జరిగి నిధులు సరిపోక పనులు మధ్యలో ఆగిపోవడం జరిగింది. అట్టి పనుల విషయంలో పాలకవర్గము శ్రద్ధ పెట్టండి కానీ పాత పనులను మీరు చేసినట్టుగా ఫోటోలు దిగి ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వకండి.టిఆర్ఎస్ పార్టీ మీరు చేసే అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తాం మీరు నిన్న అండర్పాస్ విషయంలో కూడా గత పాలకవర్గం పట్టించుకోలేదని మాట్లాడినారు. నిధులు మంజూరు చేసింది మా బిఆర్ఎస్ ప్రభుత్వము అండర్పాస్ విషయంలో ఇల్లు కోల్పోయిన వారికి బీరప్ప గుడి వద్ద ప్లాట్లు ఇచ్చింది మా బిఆర్ఎస్ ప్రభుత్వమే 75% పనులు చేసింది మా బిఆర్ఎస్ ప్రభుత్వమే మిగతా పనులు చేయడానికి రెండు సంవత్సరాల ఆరు నెలలు పట్టింది.ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే కుర్చీ వేసుకొని 80 రోజులలో చేస్తానని మాట ఇచ్చినారు. అది కూడా ప్లాన్ మార్చి అండర్పాస్ అస్తవ్యస్తంగా నిర్మించారు. ఇప్పటికైనా రాజకీయాలు చేయకుండా పెండింగ్ పనులపై శ్రద్ధ వహించండి సహకరిస్తాము.

## పారిశుద్ధ్య యోధులకు కళ్లద్దాల కానుక

### సొంత ఖర్చుతో కళ్లద్దాలు అందించిన మనోహర్ ప్రసాద్



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 16):

పారిశుద్ధ్య సేవలతో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు తాజా మాజీ కౌన్సిలర్, పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కానోజు మనోహర్ ప్రసాద్ (మన్ను పటేల్) తన సొంత ఖర్చుతో కళ్లద్దాలు అందజేసి అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.చూపు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులకు ఇటీవల పబ్లిక్ క్లబ్ అచ్చంపేటలో నిర్వహించిన ఉచిత నేత్ర పరీక్షా శిబిరంలో పరీక్షలు చేయించగా, వైద్యుల సూచనల మేరకు అవసరమైన కళ్లద్దాలను కొనుగోలు చేసి వారికి బహూకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, కరోనా మహమ్మారి కాలం నుంచి ఇప్పటి వరకు కానోజు మనోహర్ ప్రసాద్ నిరుపేదలు, కార్మికులు, సామాన్య ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడం అభినందనీయమని కొనియాడారు.సమాజ సేవలో ఆయన చూపుతున్న చొరవ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిలిహరిచంద్ర, తాజా మాజీ కౌన్సిలర్ గౌరీశంకర్, శ్రీవాణి ఆప్టికల్స్ నిర్వాహకులు లింగారెడ్డి, పబ్లిక్ క్లబ్ సభ్యులు మేరె శివ, నల్లపు శ్రీనివాసులు, కృష్ణ, యాదయ్యతో పాటు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 2 నుండి 18 వరకు జరుగు కల్లుగీత అమరుల యాదిలో బస్సు యాత్రను జయప్రదం చేయండి

### కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగానీ జయరాములు గౌడ్

**మీడియా టుడే, జూలై16/ఆలేరు ఆర్సీ:**
తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి రక్షణ కోసం, హక్కుల కోసం పనిచేసి అమరులైన కల్లుగీత కార్మిక సంఘం నాయకులను స్మరిస్తూ వారి గ్రామాలలో సభలను నిర్వహిస్తూ వారి ఆశయాలను మరొక్కసారి మననం చేస్తూ ఇప్పుడు వృత్తి రక్షణ కోసం హక్కుల సాధన కోసం పునరంకితం సంఘం నాయకులు గీత కార్మికులు కావడానికి ఆగస్టు 2 మానుకోట జిల్లా కేంద్రంలో ప్రారంభమై ఆగస్టు 18న హైదరాబాదులో పాపన్న జయంతి రోజున ముగుస్తున్న ఈ కార్యక్రమాన్ని కల్లుగీత కార్మిక సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగానీ జయరాములు గీత కార్మికులను కోరారు. గురువారం రోజున భువనగిరి పట్టణంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్లో కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాగిర్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశంలో అమరులు యాదిలో బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. తదుపరి జరిగిన సమావేశంలో పాల్గొని జయరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడు లక్షల మంది గీత కార్మికులు వృత్తిలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నారని చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తియని ఈ వృత్తి రక్షణకు కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు నిధులు కేటాయించకపోవడం వృత్తిలో ప్రమాదానికి గురై ఎక్స్‌గ్రేషియా మంజూరై గీత కార్మికులకు రావలసిన డబ్బులను విడుదల చేయకపోవడం గీత కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ఈ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తన మేనిఫెస్టోలో కల్లుగీత కార్మికులకు అనేక రకమైన వాగ్దానాలు ఇచ్చిందని ఇప్పటివరకు వాటిని అమలు చేసిన పరిస్థితి లేదని అందుకే కల్లుగీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం గతంలో సంఘం నాయకత్వన జరిగిన పోరాటాల వల్ల అనేక హక్కులను సాధించుకున్న చరిత్ర కల్లు గీత కార్మికులదని ఇప్పుడు కూడా తమ సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మికులందరూ పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉన్నదని ప్రభుత్వాలను ఉద్యమాల ద్వారా ఒత్తిడి తెస్తేనే తమ సమస్యల పరిష్కారం అవుతాయని అందుకు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్తంగా కల్లుగీత కార్మికులలో చైతన్యం తీసుకురావడానికి ఈ బస్సు యాత్ర ఉపయోగపడు తుందని



తెలిపారు. ఈ బస్సు యాత్ర ఆగస్టు 9న యాదాద్రి భువనగిరి జిల్లాకు వస్తుందని జిల్లాకు వచ్చిన సందర్భంలో కల్లుగీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం తెలిపి బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, కొండ అశోక్, అంతటి అశోక్, జిల్లా ఆఫీస్ బేరర్స్ మరియు జిల్లా కమిటీ సభ్యులు రాంపల్లి సోములు, కోరుకోప్పల కిష్టయ్య,ఎరుకల బి పెల్లి బాలరాజు,మారగోని అశోక్, కొక్కొండ లింగయ్య,గడ్డం దశరథ,మల్లెగోని లక్ష్మయ్య, కూనూర్ మల్లేష్,పల్సము స్వామి,మరగోని శ్రీ రామూర్తి, పాండవుల లక్ష్మణ్,చెరుకు బాలరాజు,పంజాల నర్సయ్య, పర్కాలఅంజయ్య,కుర్మెండ్ల ఈశ్వర్,బతిని సత్యనారాయణ, సార ఐలయ్య,కొల కృష్ణ,పూజారి సైదులు,మునుకుంట్ల లెనిన్, తాళ్ళపల్లి అంజయ్య, పరశురాములు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి

### ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి - సిపిఎం అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధశీ సైదులు.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 16):

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధశీ సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగాసిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఉన్న జిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలను సర్వే నిర్వహించి విద్యార్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి వర్ధశీ సైదులు మాట్లాడుతూ పాఠశాలలో తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని వారు కోరారు.పాఠశాలలో ఖాళీగా ఉన్న సోషల్ టీచర్ ని తక్షణమే భర్తీ చేయాలని విద్యాధికారులని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ల్యాబ్ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు భోజనం చేయడానికి డైనింగ్ హాలును తక్షణమే నిర్మాణంలో ఉంది కానీ పూర్తిగా కాలేదని తక్షణమే పూర్తి చేయాలని కోరారు. విద్యార్థులకి బిల్డింగ్ సౌకర్యం ఉంది కానీ మరుమతులు లేక శుభ్రంగా లేక విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారిలు స్పందించి పూర్తిస్థాయిలో బిల్డింగ్ ని నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలోసిపిఎం టౌన్ కార్యదర్శి రాములు గారు శంకర్ ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, రాజు, రవి పాల్గొన్నారు.

## ఎస్ఐ ఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: జూలై 17**
ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియలో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి బిఎల్ఓ లకు సూచించారు.గురువారం జిల్లాలోని శామీర్ పేట గ్రామంలో జరుగుతున్న సర్ ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎల్ వో లకు మొత్తం ఎన్ని ఎన్యుమరేషన్ ఫారాలు కేటాయించారు, ఇప్పటి వరకు ఎన్ని ఫారాలు అందించారు, తిరిగి ఎన్ని ఫారాలు తీసుకున్నారు అని బిఎల్ ఓలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. తీసుకున్న ఫారాల డిజిటలైజ్ ఏవిధంగా చేస్తున్నారని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఫారాలు పూరించడంలో ఓటర్లకు అవసరమైన మేర సహాయం అందించాలని బిఎల్ఓలకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ తహసీల్దారు సిహెచ్.శ్రీనివాస్, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్ జిల్లాకు నలుగురు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బదిలీ

మహబూబ్‌నగర్. మీడియా టుడే ప్రతినిధి. జూలై16:-



మహబూబ్‌నగర్ జిల్లాలో గత ఐదేళ్లుగా సేవలందిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నలుగురు గురువారం నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. తెలంగాణ సాంస్కృతిక సారథి రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు ఈ బదిలీలు జరిగాయి.బదిలీపై వెళుతున్న ఎం. జయప్రకాష్, బైండ్ల లక్ష్మణ్, కె. విజయకాంత్, కె. ఉదయ్‌కుమార్‌లు కలెక్టరేట్‌లోని పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం డీపీఆర్‌వో పి. శ్రీనివాస్ వారిని పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా డి . పి.ఆర్.ఓ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా ఈ నలుగురు కళాకారులు ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల ప్రచారంతో పాటు పరిసరాల పరిశుభ్రత, రోడ్డు భద్రత, ఓటరు అవగాహన, బాలకార్మికుల నిర్మూలన, మూఢనమ్మకాల నిర్మూలన తదితర సామాజిక అంశాలపై కూడా వారి ఆటపాటల తో, జానపద కళారూపాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారని కొనియాడారు. ఇదే సేవా స్ఫూర్తితో నాగర్‌కర్నూల్ జిల్లాలో కూడా ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సామాజిక అంశాలపై సమర్థవంతంగా అవగాహన కల్పించాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా తోటి సాంస్కృతిక సారథి కళాకారులు సంతోష్, పద్మ, అశోక్ చారి, ఇతర సిబ్బంది బదిలీపై వెళ్తున్న కళాకారులను పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించి వీడ్కోలు పలికారు.

## బాధిత కుటుంబాన్ని పదివేల సహాయం, అయ్యప్ప శ్రీనివాస్

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 16 :



చిన్ననాటి మిత్రుడు క్లాస్ మేట్ మంగళి కృష్ణ గురువారం స్వర్గస్తులైనందున అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి దహన సంస్కరణల కోసం ఫౌండేషన్ తరపున పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి అంత్రక్రియలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు సుధాకర్, ప్రవీణ్, రవి, నారాయణ, మణిదీప్, గంగసింగ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆస్పత్రి ఔషధాల కొనుగోళ్లపై న్యాయ విచారణ జరపాలి

- హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు ఏఐవైఎఫ్ డిమాండ్
- అవినీతికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలని విజ్ఞప్తి
- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు హెచ్చరిక




ఉప్పల్, జూలై 16(మీడియా టుడే ప్రతినిధి): గాంధీ ఆస్పత్రిలో ఔషధాల కొనుగోళ్లలో భారీ అవినీతి జరిగిందన్న ఆరోపణలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. స్థానిక కొనుగోళ్ల పేరుతో రూ.7 కోట్ల విలువైన మందులకు రూ.13 కోట్ల బిల్లులు పెట్టినట్లు వస్తున్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఔషధాల కొనుగోళ్లు నిబంధనల ప్రకారం పారదర్శకంగా జరగాలని, వాటిని ఉల్లంఘించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వ్యవహారంలో బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ బోధన, జిల్లా, ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో గత ఐదేళ్ల ఔషధాల కొనుగోళ్లపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించి నివేదికను బహిరంగంగా విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమ ప్రవేశాలపై పోలీసులకు ఫిర్యాదు

**నకిలీ గుర్తింపు కార్డులతో బెదిరింపులు, డబ్బుల డిమాండ్‌పై ఆందోళన**

- పాఠశాలల్లో ముందస్తు అనుమతి లేకుండా ఎవరూ ప్రవేశించొద్దని పోలీసుల స్పష్టీకరణ
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ఉప్పల్, జూలై 16 (మీడియా టుడే ప్రతినిధి):




ఇటీవల కొందరు వ్యక్తులు తమను ప్రైవేట్ యూనియన్ సభ్యులుగా పరిచయం చేసుకుంటూ నకిలీ గుర్తింపు కార్డులతో ప్రైవేట్ పాఠశాలల్లోకి ప్రవేశించి, సిబ్బందిని బెదిరించడం, అక్రమంగా డబ్బులు డిమాండ్ చేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పాఠశాల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ చర్యల వల్ల మూడు నుంచి పదిహేను సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థుల్లో భయాందోళనలు నెలకొంటున్నాయని, విద్యా వాతావరణం దెబ్బతింటోందని పేర్కొన్నాయి.ఈ నేపథ్యంలో ఉప్పల్ ప్రాంతానికి చెందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సురేష్ కుమార్, సహాయ పోలీసు కమిషనర్ వెంకటరెడ్డిని కలిసి సమస్యలను వివరించాయి.సమావేశం అనంతరం పాఠశాలల ప్రాంగణంలోకి ఏ విద్యార్థి సంఘం లేదా ఇతర సంస్థ ప్రతినిధులైనా ముందస్తు అనుమతి లేకుండా ప్రవేశించరాదని పోలీసులు స్పష్టం చేశారు. పాఠశాలల భద్రతకు సంబంధించిన చట్టాలు, నిబంధనలపై కరస్పాండెంట్లకు అవగాహన కల్పించారు.లాగే అనుమతి లేకుండా పాఠశాలల్లోకి ప్రవేశించి బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు పాఠశాలల ప్రధాన ద్వారాల వద్ద అధికారిక సూచనలతో కూడిన నోటీసు బోర్డులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రావు, సతీష్, షేక్ మదార్, శ్రీధర్, ఉపేందర్, కిరణ్ కుమార్, ధన్ సాగర్, అల్తాఫ్, చందన, లక్ష్మీ దేవమ్మ, నందిని, కబీర్, జోషి, సుధాకర్ రెడ్డి, సందీప్, రాజు, శ్రీనివాస్, తిమోతి, సందీప్ కె, రాజు కె తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**-తెలిపిన చౌటుప్పల్ పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్**

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై16



:మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనయుడు,సుశీ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఎండీ కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, శంషాబాద్ విమానాశ్రయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు అబ్బనబోయిన రాము యాదవ్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డిఆయురారోగ్యాలతో,విజయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లెంకల్లపల్లి ఉప సర్పంచ్ మెతరి శంకర్,దాడి యశ్వంత్ రెడ్డి,పున్న మహేష్ తదితరులు పాల్గొని కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా సంఘాల సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాలంబన సాధించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 16

మహిళా సంఘాల సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్త్రీ నిధి రుణాలను చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం ఐడీఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార, పశు సంవర్ధక, మున్సిపల్, పంచాయతీ శాఖ, మెప్మా, సెర్ప్ అధికారులు, కోఆర్డినేటర్లు, ఏపీఎంలతో జిల్లా స్థాయి స్త్రీ నిధి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు స్త్రీ నిధి రుణాల వల్ల కలిగే ప్రయోజనాలు, మన స్త్రీ నిధి యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ నిధి ద్వారా మహిళలకు వివిధ ఉపాధి అవకాశాల కోసం రుణాలు అందిస్తోందని, ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి స్త్రీ నిధి కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.స్త్రీ నిధి రుణాల మంజూరులో జిల్లా రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో ఉందని పేర్కొన్నారు. అయితే మహాముత్తారం, పలిమెల మండలాల్లో రుణాల వినియోగదారులు తక్కువగా ఉన్నారని, ఆ మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన మహిళలకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ రికవరీలను త్వరితగతిన పూర్తి చేసి కొత్త రుణాల మంజూరుకు అవకాశం కల్పించాలని అన్నారు. రుణాల రికవరీలో జిల్లా ప్రస్తుతం 19వ స్థానంలో ఉందని, ఈ ర్యాంకును మెరుగుపర్చేందుకు కృషి చేయాలని ఆదేశించారు.ఘన్పూర్, టేకుమట్ల మండలాలలో నిధులు దుర్వినియోగం చేసినవీఓఏ లపై చర్యలు తీసుకోవాలని నిధులను రికవరీ చేయాలని ఆదేశించారు.కాటారం మండలంలో స్త్రీ నిధి రుణాల సహాయంతో మహిళలు కుట్టు మిషన్ల ద్వారా పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు కుట్టి అందిస్తున్నారని ప్రశంసించారు. అలాగే జిల్లాలోని మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బాలకృష్ణ, సహకార అధికారి వాల్య నాయక్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మెప్మా పిడి రాజేశ్వరిజిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరిత, సెర్ప్, మెప్మా అధికారులు ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుడి కన్నీటి నిరీక్షణ.. కదిలిపోయిన సీతక్క గుండె

**దారి మధ్యలోనే కాన్వాయ్ ఆపి మానవత్వం చాటుకున్న ప్రజా మంత్రి**

ములుగు జిల్లా ఏటూరునాగారం జూలై16(మీడియా టుడే)

ఆమె కేవలం ప్రజాప్రతినిధి కాదు... ప్రజల గుండె చప్పుడు! కష్టాల్లో ఉన్నవారిని చూస్తే ప్రోటోకాల్ సరిహద్దులను బద్దలుకొట్టుకుని పరిగెత్తే అమ్మ! తెలంగాణ అడవి బిడ్డ, రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మరోసారి తన నిఖార్సైన మానవత్వాన్ని చాటుకుని అందరి కళ్లల్లో ఆనంద బాష్పాలు నింపారు.ఏటూరునాగారం ఐటీడీఏ రివ్యూ మీటింగ్‌కు హాజరైన మంత్రి సీతక్కను కలిసేందుకు, తన గ్రామం ఎదుర్కొంటున్న కష్టాలను చెప్పుకునేందుకు రోహీర్ గ్రామానికి చెందిన ఒక వికలాంగ సోదరుడు తన మూడు చక్రాల స్కూటర్‌పై వచ్చాడు. తనకున్న శారీరక వైకల్యాన్ని కూడా లెక్కచేయకుండా, కేవలం తన ఊరి బాగు కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఆశగా ఎదురుచూస్తూ గంటల తరబడి ఎండలో నిరీక్షించాడు.

**కదిలిన కాన్వాయ్... ఒక్కసారిగా ఆగిన కాన్వాయి:**

సమావేశం ముగించుకుని వెళ్తున్న మంత్రి సీతక్కకు, రోడ్డు పక్కన ఆశగా, ఆవేదనగా ఎదురుచూస్తున్న ఆ దివ్యాంగ సోదరుడు కనిపించాడు. అంతే! క్షణం కూడా ఆలస్యం చేయలేదు. సైరన్లతో దూసుకెళ్తున్న తన అధికారిక కాన్వాయ్‌ను దారి మధ్యలోనే సడన్ బ్రేక్ వేయించి ఆపేశారు. తుపాకీ పట్టిన చేతులతో ప్రజాసేవకు అంకితమైన ఆ ప్రజా నాయకురాలు, కారు దిగి చకచకా ఆ వికలాంగుడి వైపు నడిచొచ్చారు.

**అక్కున చేర్చుకున్న అమ్మలా..:**

సరిహద్దులు, హోదాలు మరిచి ఆ వికలాంగుడి స్కూటర్ పక్కనే నిలబడి, ఎంతో ఆప్యాయంగా పరామర్శించారు. ఆ దివ్యాంగుడు రోహీర్ గ్రామంలోని కరెంట్ చీకట్లు, ఛిద్రమైన రోడ్ల దుస్థితి, పేదల ఇందిరమ్మ ఇండ్ల అవసరాలను వివరిస్తుంటే మంత్రి సీతక్క గుండె కరిగిపోయింది. "నీవు ఇంత దూరం రావాలా తమ్ముడూ.. నీ బాధ నేను చూసుకుంటా, మీ ఊరి సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరిస్తా" అంటూ కొండంత భరోసా ఇచ్చారు. ఒక పెద్ద హోదాలో ఉన్న మంత్రి, తన కోసం అంతలా దిగివచ్చి మాట్లాడటంతో ఆ దివ్యాంగుడి కళ్లు కృతజ్ఞతతో చెమ్మగిల్లాయి. అక్కడున్న వారందరి ఒళ్ళు ఒక్కసారిగా పులకరించిపోయిందిఈ భావోద్వేగ క్షణంలో



కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్, రోహీర్ సర్పంచ్ కవిరి అర్జున్, మాజీ ఉపసర్పంచ్ అల్లంల చంటి యాదవ్, ఆత్మ డైరెక్టర్ సోదరి రామయ్య, ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, మైనార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్డి యాకబ్ పాషా, దొంగిరి శివమణి, కొండగొర్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అధికార గర్వం తలకెక్కని ఇలాంటి నాయకులు ఉన్నంత కాలం ప్రజాస్వామ్యానికి తిరుగులేదని స్థానికులు చేతులెత్తి మొక్కుతున్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**ఆగస్టు 15 నుంచి ఒంటరి మహిళలకు నూతన పింఛన్ల మంజూరు**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**




ములుగు జిల్లా ఏటూరునాగారం జూలై13(మీడియా టుడే)

ఏజెన్సీ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలని, ఆగస్టు 15వ తేదీ నుంచి ఒంటరి మహిళలకు నూతన పెన్షన్ లను అందించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఏటూరు నాగారం ఐటిడిఏ కార్యాలయంలో గురువారం కన్నాయిగూడెం, మంగపేట, ఏటూరు నాగారం ఏజెన్సీ మండలాలకు సంబంధించిన వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, దరఖాస్తుల స్థితిగతులపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖల వారీగా అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ పథకాల పంపిణీ, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కార స్థితిగతులను సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకుని అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఏజెన్సీ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల అవసరాలు, ప్రజల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహం అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల వారీగా పేదవారి జాబితాలను సిద్ధం చేసి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు.
ఆగస్టు 15వ తేదీ నుంచి ఒంటరి మహిళలకు నూతన పింఛన్లను అందించడం జరుగుతుందని, అర్హుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు మరణించినట్లయితే వారి పేర్లను వెంటనే జాబితా నుంచి తొలగించి పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. పలు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు అందుబాటులో లేని కారణంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని కోరారు.ఏజెన్సీ గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రజలు గ్రామాల్లో ఉన్న సమయాల్లోనే వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి ఆరోగ్య సేవలు అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ఆహారం, భద్రతతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను గుత్తేదారులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పంట మార్పిడిపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ పురుగుమందుల విక్రయాలను కట్టడి చేస్తూ యూరియా సరఫరా సక్రమంగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించడం హర్షణీయమైన విషయమని మంత్రి పేర్కొన్నారు.మహిళా సంఘాల సభ్యులు స్థానికంగా లభించే వనరులను వినియోగించుకుని వినూత్న జీవనోపాధి అవకాశాలను సృష్టించుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో విశాస్ మీనా, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియకు గడువును పొడిగింపు.

**-జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా .**

మహబూబ్‌నగర్. మీడియా టుడే ప్రతినిధి, (జూలై16):- జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియను పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, ఎన్నికల సంఘం ప్రకటించిన తాజా మార్పులపై గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ ఖుష్బూ గుప్తా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన గడువును పొడిగించిందని తెలిపారు. బీఎల్ఓల ఇంటింటి సర్వే గడువును జూలై 24 నుంచి ఆగస్టు 3 వరకు, పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) ప్రక్రియను కూడా ఆగస్టు 3 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి, అవసరమైతే సమీప ప్రభుత్వ భవనాల్లో అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే అంశంపై ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి జిల్లా ఎన్నికల అధికారికి ప్రతిపాదనలు పంపుతారని తెలిపారు .ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణను జూలై 31కు బదులుగా ఆగస్టు 10న చేపడతారని, క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు కొనసాగుతుందని చెప్పారు. వాటి పరిష్కారం అక్టోబర్ 8 నాటికి పూర్తిచేసి, అక్టోబర్ 12న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు వివరించారు.జిల్లాలో ఎస్ఐఆర్ పురోగతిపై మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటివరకు 57.05 శాతం డిజిటలైజేషన్ పూర్తైందని తెలిపారు.ఎస్ ఐ ఆర్ నిర్వహణలో భాగంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను రాజకీయ పార్టీలు వెంటనే అధికారుల దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు పట్టణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్‌పై ప్రజల్లో ఇంకా తగిన అవగాహన లేదని, ప్రచారాన్ని మరింత విస్తృతం




చేయాలని సూచించారు. మున్సిపల్ చెత్త సేకరణ వాహనాల ద్వారా ఆడియో ప్రచారం నిర్వహిస్తే ప్రజల్లో అవగాహన పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.దీనిపై స్పందించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఆడియో ప్రచారాన్ని తప్పనిసరిగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన సలహాలు, సూచనలను పరిశీలించి, సాధ్యమైన వాటిని అమలు చేస్తామని చెప్పారు. ఎస్ఐఆర్-2026) ప్రక్రియను పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని అన్నారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ఆర్డీఓ నవీన్, జిల్లా ఎన్నికల డి.టి జాఫర్, ఈఆర్‌వోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తాజ్పూర్ గ్రామాన్ని సందర్శించిన విద్యుత్ శాఖ ఏడీఈ రవీందర్

మీడియా టుడే, జూలై16/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామం గురువారం రోజు సందర్శించిన భువనగిరి విద్యుత్ శాఖ ఏడీఈ (అడిషనల్ డివిజనల్ ఇంజనీర్)పి. రవీందర్ సందర్శించారు. గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ తో గ్రామానికి మంజూరైన 24గంటల నిరంతర విద్యుత్ మరియు పలు విద్యుత్ సమస్యల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు తాజ్ పూర్ గ్రామంలో తిరిగి పలు విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి మంజూరైనా 24 గంటల నిరంతర విద్యుత్ కు సంబందించిన పనులను పరిశీలించారు. అదేవిధంగా 3,4 (ముస్లిం కాలనీ )వార్డుల్లో కొత్త విద్యుత్ లైన్ మరియు గ్రామంలో అవసరమైన చోట కొత్త స్థంబాలు వీలైనంత తొందరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కొత్తగా మంజూరు అయిన రెండు ట్రాన్స్ఫర్మర్ లను ఏర్పాటు చేయడానికి కావలిసిన ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు తాజ్ పూర్ గ్రామానికి ఏ విధమైన విద్యుత్ సమస్యలు లేకుండా మేము సహకరిస్తామని ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావ్, బీబీనగర్ లైన్ మెన్ ఆర్. బాలనర్సింహా, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు హబ్సిగూడలో విద్యుత్ సరఫరా నిలిపివేత

- చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణ పనుల కోసం నిర్ణయం

- రెండు 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ అంతరాయం

- ఉదయం, మధ్యాహ్నం వేర్వేరు సమయాల్లో సరఫరా నిలిపివేత

ఉప్పల్, జూలై 16 (ప్రతినిధి):

చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణ పనుల కారణంగా జూలై 17 (శుక్రవారం) హబ్సిగూడ విద్యుత్ విభాగ పరిధిలోని రెండు 11 కేవీ ఫీడర్లలో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ సహాయ ఇంజనీర్ వి. గణేష్ తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్టేషన్ నం. 8 సబ్‌స్టేషన్ నుంచి వెళ్లే 11 కేవీ ఐఎస్ఐ ఫీడర్ పరిధిలోని జేఎస్ఎన్ కాలనీ, విజ్ఞాన్‌పురి, శోభన నగర్, వివేకానంద నగర్, రవీంద్ర నగర్ లేన్లు 19 నుంచి 27 వరకు, బృందావన్ కాలనీ, స్నేహా నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ఐఐసీటీ సబ్‌స్టేషన్ నుంచి వెళ్లే 11 కేవీ సీసీఎంబీ ఫీడర్ పరిధిలోని భావాని నగర్, రాజీవ్ నగర్, వీఎస్టీ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హెచ్‌ఎంటీ కమాన్ నుంచి పోలేరమ్మ ఆలయం వరకు ఉన్న నాచారం ప్రధాన రహదారి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని టీజీఎస్పీడీసీఎల్ అధికారులు విజ్ఞప్తి చేశారు. 0

# కన్నవారిని పట్టించుకోకపోతే చర్యలు తప్పవు

## 2007 చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తాం- ఆర్ డి ఓ కే.కృష్ణవేణి.

ములుగు జులై16(మీడియా టుడే)



వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007 ప్రకారం కన్నవారిని కొడుకులు పట్టించుకోని పక్షంలో చర్యలు తప్పవని తల్లిదండ్రులు, సీనియర్ పౌరుల పోషణ సంక్షేమ ట్రిబ్యునల్ అధికారి, ఆర్డీవో కే.కృష్ణవేణి తెలిపారు. ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామానికి చెందిన గాదె నక్షత్రారెడ్డి, జేసింతమ్మ లు తమ కుమారులు గాదె అశోక్ రెడ్డి, గాదె అబ్రహం రెడ్డి లు తాము సంపాదించిన ఆరు గుంటల స్థలాన్ని ఇరువురికి సమానంగా పంఎణీ చేసిన అనంతరం తమను పట్టించుకోవడం లేదంటూ ఫిర్యాదు చేశారని అన్నారు. ఈ క్రమంలో నక్షత్ర రెడ్డి కుమారులకు 2007 చట్టం సెక్షన్ 5 (1) ప్రకారం నోటీసులు జారీ చేయగా గత నెల 30వ తేదీన విచారణ చేయగా తల్లిదండ్రులను పట్టించుకోవడంలేదని విషయాన్ని పరిగణలోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. దీంతో 2007 చట్టం సెక్షన్ 9 (1) సెక్షన్ 4 ప్రకారం తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తి విషయంలో కొడుకులు జోక్యం చేసుకోరాదని తమ ఉత్తర్వులను పాటించని పక్షంలో చట్ట ప్రకారం కేసు నమోదు చేయబడతాయని కృష్ణవేణి తెలిపారు.

# చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ సబ్‌స్టేషన్‌లో కాపర్ వైర్ దొంగతనం

## ఘటనను పరిశీలించిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు.బి

చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 16



చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన సబ్‌స్టేషన్‌లో జరిగిన కాపర్ వైర్ దొంగతనం ఘటన స్థలాన్ని బహుజన సమాజ్ పార్టీ నాయకులు సందర్శించి పరిశీలించారు. బిఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు అంతటి నాగన్న మాట్లాడుతూ, రైతుల సాగునీటి అవసరాలను తీర్చేందుకు నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థల్లో కాపర్ వైర్లు దొంగతనం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే సరైన వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఇటువంటి దొంగతనాలు జరగడం వల్ల సాగునీటి సరఫరా దెబ్బతిని రైతులు మరింత నష్టపోయే పరిస్థితిఏర్పడుతుందని అన్నారు. బిలిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థలు రైతుల జీవనాధారమని, వాటి భద్రతను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దొంగతనానికి పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. బి బహుజన సమాజ్ పార్టీ తరపున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యడం జరిగింది. బిఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి కళ్యాణ్, జిల్లా కార్యదర్శి దాసు, కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జి మునిస్వామి, అధ్యక్షుడు బొల్లి కురుమయ్యతో పాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ జాబితా వివరాలను వేగవంతం చేయాలి

## కొప్పునూర్ గ్రామంలో పర్యటించిన తహసీల్దార్ కె. శ్రీనివాస్

చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 16



చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణను వేగవంతం చేయాలని అర్హులైన ప్రతి ఓటరును గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియను పూర్తి చేయాలని తహసీల్దార్ కె. శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలోని కొప్పునూర్ గ్రామా పోలింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, డిజిటలైజేషన్ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన, తప్పులు లేకుండా పూర్తి చేయాలని బీఎల్‌వోలు, జీపీవోలకు సూచించారు. ఓటరు జాబితా సవరణలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. పరిశీలనలో మండల గిర్దావర్ కురుమూర్తి, సూపర్‌వైజర్ శివప్రసాద్, బీఎల్‌వోలు, జీపీవో రాములమ్మ, గ్రామ ప్రజలు, ఓటర్లు పాల్గొన్నారు.

# శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

## ప్రతి భక్తుడు ఒక మొక్కతో వచ్చి మొక్కు తీర్చుకోవాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా మంగపేట మండలం జులై16(మీడియా టుడే)

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక రంగాల్లో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందేలా అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి భక్తుడు ఒక మొక్కతో వచ్చి మొక్కు తీర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. గురువారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావుతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనుల ప్రతిపాదనలను మ్యాప్ ద్వారా పరిశీలించి, సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క ఆలయ అభివృద్ధి పనులు ఆలయ క్షేత్ర విశిష్టత, చారిత్రక వైభవం, ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా చేపట్టాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో కనిపించే నిర్మాణాలకు భిన్నంగా, మల్లూరు దేవస్థాన ప్రత్యేకతను ప్రతిబింబించే విధంగా డిజైన్లు రూపొందించాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. గోదావరి నది, చింతామణి జలధార, కొండలు, గుట్టలు, పురాతన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణలని పేర్కొన్నారు. ఇప్పటికే డబుల్ రోడ్డును అభివృద్ధి చేసినట్లు, రూ. 50 కోట్లతో రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం లభించిందని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆలయ పరిసరాల్లో ఉన్న ఉపదేవాలయాల అభివృద్ధికి కూడా అంచనాలు సిద్ధం చేసి అందజేయాలని, రాబోయే పుష్కరాల నాటికి వాటి అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చూడాలన్నారు. దేవస్థానం వద్ద నిర్మించిన ఆడిటోరియాన్ని పురావస్తు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర విశిష్టతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ క్షేత్రాన్ని సందర్శించాలనే ఆసక్తిని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారని, భవిష్యత్తులో ముఖ్యమంత్రి పర్యటనలో ఈ దేవస్థానాన్ని సందర్శించే విధంగా చూస్తామన్నారు. మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేయాలన్నారు. రాతి స్వరూపంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి విగ్రహం, చుట్టూ ఉన్న కొండలు, గుట్టలు, చింతామణి జలధార వంటి ఈ క్షేత్ర ప్రత్యేకతలను భావితరాలకు అందేలా సంరక్షించాలని అన్నారు. సమ్మక్క--సారలమ్మ వనదేవతల మాదిరిగానే వనంలో, కొండల్లో కొలువైన లక్ష్మీనరసింహస్వామి మహిమను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఆలయ ప్రాంగణంలోని ప్రతి గోడ, ప్రతి రాతిపై పురాణాల్లోని ఆధ్యాత్మిక విశిష్టతను ప్రతిబింబించే కళాత్మక శిల్పాలు, రూపాలు ఉండేలా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆలయ ఈవోకు సూచించారు. సందర్శించే ప్రతి భక్తుడికి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా పరిసరాలను తీర్చిదిద్దాలన్నారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి వసతి, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంపై అధికారులు నిరంతరం ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో కొంతసేపు ధ్యానం చేసుకునేలా ఎలాంటి దుర్వాసన, అసౌకర్యం లేకుండా ఆలయ పరిసరాలను నిర్వహించాలని సూచించారు. ఆలయ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా పోలీసులు నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కొండ ప్రాంతమంతా పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రమనే భావనతో పరిరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ములుగు జిల్లాకు వచ్చే ప్రతి భక్తుడు, ప్రతి పర్యాటకుడు తప్పనిసరిగా ఒక మొక్కతో రావాలని మంత్రి పిలుపునిచ్చారు. లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సమ్మక్క--సారలమ్మ వనదేవతలు, రామప్ప దేవాలయం, బొగత జలపాతం వంటి పర్యాటక, పుణ్యక్షేత్రాలను సందర్శించే ప్రతి ఒక్కరూ తమ మొక్కు తీర్చుకునే సందర్భంగా ఒక మొక్క నాటాలని కోరారు. జామ, మామిడి వంటి పండ్ల మొక్కలను నాటడం ద్వారా అడవుల్లో నివసించే వన్యప్రాణులకు ఆహారం అందడంతో పాటు పచ్చదనం పరిరక్షించబడుతుందని తెలిపారు. అడవుల్లోని దేవస్థానాల పవిత్రతను కాపాడాలంటే అడవులు పరిశుభ్రంగా, పచ్చగా ఉండాలని, స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీటి వనరులను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. "ఒక మొక్కతో ములుగులోకి అడుగుపెట్టండి... ఒక మొక్కతో దేవుణ్ణి దర్శించు కోండి... ఒక మొక్కతో మీ కోరికలను కోరుకోండి..." అనే సందేశాన్ని ప్రతి భక్తుడు ఆచరణలో పెట్టాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో, డీఎఫ్‌వో వికాస్ మీనా, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్ జీ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం మండల అభివృద్ధి శూన్యం

## గ్రామ పంచాయతీ అభివృద్ధి అసూన్యం - సిరికొండ బలరాం

## బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు



ములుగు జిల్లా ఏటూరునాగారం జులై16(మీడియా టుడే)


ఏటూరునాగారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి గారి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం గారు హాజరై వారు మాట్లాడుతూ ఏటూరునాగారం మండల కేంద్రంలో గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఇప్పుడు అధికారం కాంగ్రెస్ పార్టీ రెండు కూడా ఏటూరునాగారం లో అభివృద్ధి శూన్యం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేసే విధానంలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేక పోయింది మహిళలకు తులం బంగారు 2500 రూపాయలు,వడ్డీ లేని రుణాలు అందిస్తామని మోసం చేసి ప్రభుత్వం ఎస్సీలకు ఎస్సీ డెకరేషన్ ప్రకటించిన దానిలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు రైతులకు రుణమాఫీ కాలేదు పొడు భూమి పట్టాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి పోడు భూములకు సర్వే కూడా నిర్వహించలేదు గోదారి కర్కట తూములు ఇప్పటివరకు రిపేరు చేయలేదు బీసీలకు 42 శాతం ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇలాంటి మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీని నమ్మబలికి అధికారంలోకి వచ్చింది రాబోయే రోజుల్లో తెలంగాణ లో గౌరవ శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో డబల్ ఇంజన్ సర్కార్ వస్తుందని ప్రజలకు అవసరాలను ఏవైతే ఉంటాయో అవన్నీ తీరుస్తామని టిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులే కాంగ్రెస్ పార్టీ చేస్తుందని రెండు పార్టీలు కలిసి ప్రజల్ని మోసం చేస్తున్నాయని తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే టిఆర్ఎస్ కాంగ్రెస్ అవినీతినీ బట్టలు చేస్తాము కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఒక బీజేపీ కార్యకర్త వంద మందితో సమానం బిజెపి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని వచ్చేది బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో భూక్య జోహార్ లాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి మండల ఇన్చార్జి జాడి రామరాజు నేత కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కుర్ర సుమలత మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దడిగ వెంకటేశ్వర్లు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గాడి చర్ల రాజశేఖర్ ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పలక గంగ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీధర్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు కర్నే సంపత్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్రల్ల ఎల్లయ్య మండల నాయకులు బొల్లె శీను మండల ఉపాధ్యక్షులు దుర్గం దుర్గారావు కందగట్ల రమేష్ అటికే కృష్ణ మండల కార్యదర్శులు ఆత్కూరి ప్రేమలత మండల మహిళ మోర్చాఅధ్యక్షురాలు బోడ రాజు యువ మోర్చా మండల అధ్యక్షులు అటికే నాగేశ్వరరావు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పడిదల శీను ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఇర్సవడ్ల జగదీష్ కుమార్ కిషన్ మోర్చా మండల అధ్యక్షులు దుర్గం శ్రావణ్ సోషల్ మీడియా మండల కన్వీనర్ వినుకొల్లు ధనలక్ష్మి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కొండకోర్ల రాంబాబు యువ మోర్చా ప్రధాన కార్యదర్శి గోరంట్ల వినోద మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పడిదెల సురేందర్ మార్త మల్లేష్ బూత్ అధ్యక్షులు శివ సాయి రఘు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# మేడారం అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## భక్తులకు ఆహ్లాదకర వాతావరణం, మెరుగైన సౌకర్యాలు కల్పించాలి - ట్రాఫిక్ సమస్యలు లేకుండా రహదారుల విస్తరణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలి - రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా తాడ్వాయి మండలం జులై16 (మీడియా టుడే)




మేడారం మహా జాతరకు విచ్చేసే కోట్లాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం తాడ్వాయి మండలం మేడారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ,జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావుతో కలిసి సమ్మక్క--సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, మేడారంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించార ు.తదుపరి మేడారం ఇంగ్లీష్ మీడియం ఆశ్రమ పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, మేడారం హరిత హోటల్‌లో మేడారం అభివృద్ధి పనులపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మేడారం--తాడ్వాయి, పస్రా--మేడారం, చిన్నబోయినపల్లి--కొండాయి--ఊరట్టం రహదారుల విస్తరణకు యుద్ధ ప్రాతిపదికన అంచనాలు సిద్ధం చేసి, అవసరమైన అనుమతులను త్వరితగతిన పొందేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వనదేవతల దర్శనానికి వచ్చే భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్యూ లైన్లను ఆధునీకీకరించడంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జంపన్న వాగు పరిసర ప్రాంతాలను సుందరీకరించి, జంపన్న వాగుపై చెక్‌డ్యామ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. దీని ద్వారా భక్తులకు ఏడాది పొడవునా పుణ్యస్నానాలు ఆచరించేందుకు నీరు అందుబాటులో ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. ప్రధాన రహదారుల ఇరువైపులా, డివైడర్ల మధ్య పచ్చదనాన్ని పెంపొందించేలా పెద్దఎత్తున మొక్కలు నాటాలని, నూతనంగా ఏర్పాటు చేయనున్న స్మృతి వనాన్ని సహజసిద్ధమైన పచ్చదనంతో అభివృద్ధి చేయాలని సూచించారు. భక్తుల కోసం కాటేజీలు, విశ్రాంతి కేంద్రాల ఏర్పాటుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసరాలతో పాటు మొత్తం మేడారం ప్రాంతాన్ని పారిశుద్ధ్య కార్మికుల ద్వారా నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, దుకాణదారులు తమ పరిసరాలను పరిశుభ్రంగా నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. రహదారులపై చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రవాణా, వైద్య సేవలు, భద్రత తదితర అన్ని మౌలిక సదుపాయాలను ముందస్తుగా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనలను రక్షిస్తుందనే భావనతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడడంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థ, గ్రామం, ఇంటి పరిసరాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే ఉద్యమంగా వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా అవి పెరిగి పెద్ద వృక్షాలుగా మారే వరకు సంరక్షించడం ప్రతి పౌరుడు నైతిక బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ మేడారం అభివృద్ధి పనులన్నింటినీ నిర్దేశించిన గడువులో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సమ్మక్క--సారలమ్మ వనదేవతల దర్శనం, జిల్లా అభివృద్ధి పైలాన్ ప్రారంభోత్సవం, నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు, సిహెచ్ మహేందర్ జి,సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి,ఆర్ డి ఓ కృష్ణవేణి, జిల్లా అధికారులు,ఆలయ పూజారులు,గుత్తేదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పూజారులు, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సీతారామ ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. - -సీతారామ, ఇతర నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి.**

**భూసేకరణకు అవసరమైన నిధులు వెంటనే విడుదల చేసి చెల్లింపులు చేస్తాం.**

**-యాతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం, మంత్రులు.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
సీతారామ ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు గురువారం సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామాన్ని సందర్శించి సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న యాతాలకుంట టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సీతారామ ప్రాజెక్టు సత్తుపల్లి ట్రంక్ టన్నెల్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి, పనుల పురోగతి, భూసేకరణ, నిధుల విడుదల, నిర్మాణ వేగం, పెండింగ్ అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నీటిపారుదల ప్రాజెక్టుల అంచనాలను భారీగా పెంచి ప్రజాధనాన్ని లూటీ చేశారని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో ఖమ్మం జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందించేందుకు ఇందిరమ్మ సాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులు రూపొందించారని, కేవలం రూ. 1,500 కోట్లతో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం వాటిని పక్కనపెట్టి సీతారామ ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ విషయాన్ని అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని, దాదాపు రూ. 8,500 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా అదనపు ఆయకట్టు తీసుకురాలేదని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టులో గతంలో కొన్ని పొరపాట్లు జరిగినప్పటికీ ప్రస్తుతం రైతులకు ప్రయోజనం చేకూరేలా దానిని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 100 కోట్లతో కొత్తగా రాజీవ్ లింక్ కెనాల్‌ను మంజూరు చేసి రికార్డు సమయంలో పూర్తి చేసి వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేశామని తెలిపారు. పాలేరు రిజర్వాయర్‌కు సాగునీరు తరలించేందుకు జూలూరుపాడు టన్నెల్ పనులను మంజూరు చేశామని, మున్నేరు--పాలేరు లింక్ కెనాల్ పనులను కూడా చేపట్టామని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ. 1,000 కోట్ల బిల్లులు విడుదల చేసిందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాట్లు పునరావృతం కాకుండా ఉండేందుకే హైదరాబాద్‌లో మాత్రమే సమీక్షలు నిర్వహించకుండా నేరుగా ప్రాజెక్టుల వద్దకే వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఇక్కడే సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు భూసేకరణ కోసం వెంటనే రూ. 135 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించామని, అవసరమైన బిల్లులు సిద్ధం చేసి టోకెన్లు వెంటనే పంపాలని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనులను వేగంగా పూర్తి చేస్తున్న నిర్మాణ సంస్థలను ప్రోత్సహించేలా ఎప్పటికప్పుడు బిల్లులు క్లియర్ చేస్తున్నామని తెలిపారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూసీతారామ ఎత్తిపోతల పథకంతో పాటు ఇతర నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ నిధుల వివరాలను ప్రత్యేక నివేదిక రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ పూర్తి చేయాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి చెల్లింపులు చేస్తుందని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణకు సంబంధించి ప్రభుత్వ విధానం ప్రకారం వేగంగా చెల్లింపులు చేయాలని నిర్ణయించామని, జిల్లా కలెక్టర్లు, అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. టీఆర్ఎస్ పాలనలో నీటిపారుదల శాఖను సర్వనాశనం చేశారని, ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి గత పాలకుల హయాంలో నిర్వీర్యమైన ప్రాజెక్టుల నుంచి నీళ్లు ఇవ్వడం లేదని అనవసరంగా ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విధంగా నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సీతమ్మ సాగర్, సీతారామ ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి అవసరమైన భూసేకరణ నిధులను విడుదల చేయడంతో పాటు ఇప్పటికే చేసిన పనులకు 50 శాతం బిల్లులు చెల్లించాలని డిప్యూటీ సీఎంను కోరారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుపై గత ప్రభుత్వ హయాంలో నమోదైన ఎన్‌జీటీ కేసును పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, నేడు సుప్రీంకోర్టులో సానుకూల తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి 67 టీఎంసీల నీటి కేటాయింపులు, టీఏసీ క్లియరెన్స్ తమ ప్రభుత్వమే సాధించిందని తెలిపారు. చట్టపరమైన సమస్యలను పరిష్కరించి సీతమ్మసాగర్ ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామని చెప్పారు. టిపారుదల ప్రాజెక్టులపై రూ. 1.80 లక్షల కోట్లు ఖర్చు చేసినప్పటికీ 2004లో ప్రారంభించిన దేవాదుల, సీతారామ, కాళేశ్వరం ప్రాజెక్టుల్లో ఏ ఒక్కదానిని కూడా గత ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. సీతారామ, సీతమ్మసాగర్‌తో పాటు గోదావరిపై పెండింగ్‌లో ఉన్న దేవాదుల ప్రాజెక్టును కూడా పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందిస్తామని తెలిపారు. జూలై నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మహారాష్ట్ర ప్రభుత్వంతో తుమ్మిడి హట్టి ప్రాజెక్టుపై చర్చలు జరిపి, దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీటిపారుదల శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ బ్యారేజీలు గత ప్రభుత్వ హయాంలోనే కుంగిపోయా యని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు వాటిలో నీటిని నిల్వ చేయకుండా అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మూడు బ్యారేజీలకు ఒకే విధమైన ఫౌండేషన్ ఉన్నందున నీటిని నిల్వ చేయకుండా పరీక్షలు నిర్వహించి, టెస్ట్ రిపేర్ ఫలితాల ఆధారంగా మరమ్మతులు చేపడుతున్నామని, భారత సైన్యానికి చెందిన అధికారి, నిపుణుల పర్యవేక్షణలో ఈ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు పెండింగ్‌లోనే ఉన్నాయని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులపై కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి కాలేదని, డిండి ప్రాజెక్టు పనులు సగంలోనే నిలిచిపోయా యని, సీతారామ ప్రాజెక్టుపై రూ. 8,500 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా ఆయకట్టు రాలేదన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఎటువంటి బేషజాలకు పోకుండా గత పాలకులు నిలిపివేసిన సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తోందన్నారు.( పస్తుతం సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా నాగార్జునసాగర్ ప్రాజెక్టు, వైరా-లంకసాగర్ ప్రాజెక్టు, మైనర్ ఇరిగేషన్ పరిధిలో సాధ్యమైనంత మేరకు ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా కరువు కాలంలో కూడా 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా నిలిపివేయలేదని స్పష్టం చేసిన మంత్రి, గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులను డిజైన్ మార్పుల పేరుతో తాత్సారం చేయకుండా వేగంగా పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎన్పిడిసిఎల్ డైరెక్టర్ వి. మోహన్ రావు, ఇరిగేషన్ సిఈ లు శ్రీనివాస రెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ యుగంధర్ రావు, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ శ్రీనివాస చారి, డిపిఓ రాంబాబు, సీపీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫసల్ బీమా అమలు చేయాలని బీజేపీ నాయకుల పాదయాత్ర

**సంవత్సరానికి 15000 రూపాయల రైతు భరోసాను అమలు చేయాలి**

**12000 రూపాయల కౌలు రైతు హామీని వెంటనే అమలు చేయాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 16**
: గురువారం రోజున ఇల్లంతకుంట బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రేపాక గ్రామం నరసింహస్వామి దేవాలయం నుండి ఇల్లంతకుంట మండల తాహసిల్దారు కార్యాలయం వరకు ఫసల్ భీమా యోజన అమలు చేయాలని పాదయాత్ర నిర్వహించారు . ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటుచేసిన ఫసల్ బీమా యోజనను గత ప్రభుత్వమైన బి.ఆర్.ఎస్ ప్రస్తుతం,అధికారంలో ఉన్న కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు కూడా అమలు చేయడంలో విఫలమయ్యాయి అని అన్నారు ఫసల్ బీమా పథకం అమలు చేయకపోవడం వల్ల లక్షలాది మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని , అదేవిధంగా అనేకమంది రైతులు ఆత్మహత్యలకు గురవుతున్నారు అని అన్నారు. అతివృష్టి,అనావృష్టి, అగ్ని ప్రమాదాలు, గాలి వానలు, రాళ్ల వానల వల్ల నష్టపోతున్న రైతు లను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆనాడే ఫసల్ బీమా యోజనను అమలు చేసింది. కానీ తెలంగాణలో ఉన్న ప్రభుత్వాలు రైతులను పట్టించుకోకుండా రైతులను గాలికి వదిలేయడం వల్ల రైతులకు నష్టం జరిగింది. కాబట్టి తక్షణమే ఫసల్ బీమా యోజన ను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.




అంతేకాకుండా 15 వేల రైతు భరోసాను అమలు చేయాలని, కౌలు రైతులకు 12 వేల రూపాయల హామీని వెంటనే అమలు చేయాలని భాజపా ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ డిమాండ్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ

# పంటల కార్యాచరణ ప్రణాళికను వెంటనే అమలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.**

**మహబూబ్‌నగర్, మీడియా టుడే, ప్రతినిధి:-**
ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ వానాకాలానికి సంబంధించి అత్యవసర ప్రత్యామ్నాయ పంటల (కంటింజెన్సీ క్రాప్ ప్లాన్) కార్యాచరణ ప్రణాళికను వెంటనే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ వర్షాకాలంలో ఎల్ నినో ప్రభావంవల్ల జిల్లాలో ఆశించినంత వర్షాలు లేనందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ, గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై సూచనలు అందించాలని తెలిపారు. వర్షాలు ఆలస్యమవుతున్న పరిస్థితుల్లో వరి సాగుపై మాత్రమే ఆధారపడకుండా తక్కువ నీటితో సాగు చేయగల పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజల వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. పంటల మార్పిడి ద్వారా రైతులకు ఆర్థిక ప్రయోజనం కలగడంతో పాటు భూసార పరిరక్షణ, భూగర్భ జలాల సంరక్షణకు కూడా తోడ్పాటు లభిస్తుందని అన్నారు. కోయిల్‌సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలను సమీక్షించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న సాగునీటిని దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కాలువల ద్వారా నీటి సరఫరా తగ్గితే వాటిపై ఆధారపడిన బోర్‌వెల్లు కూడా ప్రభావితమవుతాయని, విచక్షణారహితంగా బోర్‌వెల్లు తవ్వడం శాశ్వత పరిష్కారం కాదని పేర్కొన్నారు. నీటి వినియోగంలో స్థిరమైన, బాధ్యతాయుతమైన విధానాలు పాటించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు ప్రతి మండలంలో గ్రామసభలు నిర్వహించి రైతులతో నేరుగా చర్చించాలని, ఇప్పటికే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి విజయవంతమైన రైతులను గుర్తించి వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేలా కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు తోటి రైతుల అనుభవాలను ఎక్కువగా విశ్వసిస్తారని, అందువల్ల విజయవంతమైన రైతులను ఆదర్శంగా నిలపాలని సూచించారు. రాబోయే రోజుల్లో తాను కూడా ఎంపిక చేసిన మండలాలను సందర్శించి రైతులతో సమావేశమవుతానని తెలిపారు. అంతకుముందు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలను కలెక్టర్ వివరించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది ఋతుపవనాలు ఆలస్యంగా ప్రవేశించాయని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసర ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను మూడు దశల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. వర్షపాతం, భూగర్భ జలాల లభ్యత, చెరువులు, కాలువల ద్వారా సాగునీటి అందుబాటును నిరంతరం సమీక్షిస్తూ రైతులకు అనువైన పంటలపై మార్గదర్శకాలు అందజేస్తామని చెప్పారు. తక్కువ వ్యవధిలో దిగుబడి ఇచ్చే, తక్కువ నీటితో సాగు చేయగల కరువును తట్టుకునే పంటలను సాగు చేయాలని రైతులకు సూచిస్తున్నామని తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని సాగు విస్తీర్ణాన్ని నిర్ణయించుకోవాలని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా జొన్న, సజ్జ, రాగి, ఆముదం, కంది మొక్కజొన్న నల్ల మినుములు, నువ్వులు, ఉలవలు, అలసంద వంటి పంటలతో పాటు తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే కూరగాయల సాగుపై కూడా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. సమావేశంలో సాగునీటి, ఉద్యానవన, విద్యుత్, పశుసంవర్ధక శాఖల అధికారులు తమ శాఖల పరిస్థితులను కలెక్టర్ కు వివరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎల్‌నినో ప్రభావం వల్ల రైతులకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా. ఆదేశించారు. అనంతరం వ్యవసాయ శాఖ ద్వారా రూపొందించిన రైతు సూచనల కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వేణుగోపాల్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# కొప్పునూరు ప్రాథమిక పాఠశాలను సందర్శించిన తాసిల్దార్ కె. శ్రీనివాసులు

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూలై 16**



చిన్నంబావి మండలం తహసీల్దార్ కె. శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల కొప్పునూరు ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి, పాఠశాలలో ప్రాజెక్టర్ సహాయంతో జరుగుతున్న డిజిటల్ బోధన విధానాన్ని పరిశీలించిన ఆయన, విద్యార్థులు ఆసక్తిగా పాఠాలునేర్చుకుంటున్న తీరు చూసి ఉపాధ్యాయులను అభినందించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ బోధనను మరింత ప్రభావవంతంగా చేస్తున్నందుకు ప్రశంసలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు, ఉపాధ్యాయుడు మధు , ప్రీ-ప్రైమరీ టీచర్ భవాని, ఆయా సునీత, వాలంటీర్ శ్రీవిద్య, గ్రామ పాలన అధికారి రాములమ్మ పాల్గొన్నారు

# డిపోమేనేజర్ ను కలిసిన ఎస్సీఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

**తొర్రూరు, జులై16 (మీడియా టుడే )**



ఆర్టీసీ తొర్రూర్ డిపో మేనేజర్ గా ఇటీవల బదిలీపై వచ్చిన ప్రసూనలక్ష్మిని గురువారం తొర్రూర్ ఆర్టీసీ డిపో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డీఎం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ టి ఐ సమక్షంలో అసోసియేషన్ ప్రతినిధుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ జి యాకయ్య, అధ్యక్షుడు ధర్మారపు దర్గయ్య, సెక్రటరీ రమణ తదితరులు డిపో మేనేజర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసోసియేషన్ ప్రతినిధులు తమ అసోసియేషన్ ఏర్పాటు చేయడానికి గల కారణాలను డిఎం కు వివరించారు. ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సభ్యుల అంకిత భావంతో, నియమ నిబద్ధతతో విధులు నిర్వహించి తొర్రూరు ఆర్టిసి డిపో పేరు ఎల్లప్పుడూ అగ్రస్థానంలో ఉండేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అందుకుగాను డీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఆర్టీసీ సిబ్బంది ఇలాగే మీ ఉద్యోగరీత్యా తమకు సహాయ సహకారాలను అందిస్తూ డిపోను ముందంజలో నిలిపేలా కృషి చేయాలని డిపో మేనేజర్ సూచించారు. అలాగే అసోసియేషన్ ద్వారా డిపో లోని సమస్యలు తనపరిధిలో తీర్చాగలిగేవిలా ఉంటే గ్రీవెన్స్ టైమ్ లో తెలియరిచితే కచ్చితంగా సమస్యలను తీరుస్తానని డిపో మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్అసోసియేషన్ చైర్మన్ జి యాకయ్య అధ్యక్షుడు దర్గయ్య , చీఫ్ అడ్వైసర్ సిహెచ్ వెంకన్న , గ్యారేజ్ ఏడిసి పి నర్సయ్య , సెక్యూరిటీ డిపార్ట్మెంట్ వెంకన్న ,ట్రెసరర్ ఐ కిరణ్ , గ్యారేజ్ సెక్రటరీ జె కిరణ్ , మీడియా అండ్ పబ్లిసిటీ పి కిరణ్ కుమార్, సహచర ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ సభ్యులు పాల్గొన్నారు.

# అంతారం చెరువుకు మరమ్మత్తుకు కృషి

## పిఎసిఎస్ చైర్మన్ బొలుసాని భీంరెడ్డి



**కుల్కచర్ల(మీడియా టుడే)16**
అంతారం చెరువుకు మరమ్మత్తుకు కృషి చేస్తున్నట్లు పిఎసిఎస్ చైర్మన్ బొలుసాని భీంరెడ్డి తెలిపారు. గురువారంనాడు మండల పరిధిలోని అంతారం చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. రైతుల మేలు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేరువులను బాగు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్, స్థానిక సర్పంచ్ పరమటి భరత్, మండల అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ అంజలయ్య గౌడ్,రాంపూర్ సర్పంచ్, తిరుపతయ్య ,కామన్ పల్లి సర్పంచ్ వెంకటయ్య,మాజీ సర్పంచ్ కృష్ణయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు బాధ్యతతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాలను సమర్థవంతంగా నివారించుకోవచ్చు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 16**
రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు బాధ్యతతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో రహదారి భద్రతపై పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీ రాజ్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, విద్యాశాఖ అధికారులతో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం,అధిక వేగాన్ని నియంత్రించడం,హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం వంటి చర్యలు ప్రమాదాల తగ్గింపుకు కీలకమని తెలిపారు. ముఖ్యంగా యువత రహదారి నియమాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని మైనర్లుకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారుల పై ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులు రేడియం స్టిక్కర్స్ ఏర్పాటు చేయడం, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. రహదారులపై పశువుల సంచారాన్ని నియంత్రించాలని తెలిపారు..రహదారి ప్రమాదం సంభవించినప్పుడు బాధితులను గంటలోపు ఆసుపత్రికి తరలించడం అత్యంత ముఖ్యమని, అలా సహాయం చేసిన వారికి “రహావీర్ అవార్డు”తో పాటు రూ. 25,000 నగదు ప్రోత్సాహకంగా అందజేయనున్నట్లు తెలిపారు. పి.యం రాహత్ పథకం ద్వారా రోడ్డు ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు 1.50 లక్షల నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా లో రోడ్డు సేఫ్టీ నిధుల ద్వారా స్పీడ్ గన్ ల ఏర్పాటు ఇతర రహదారులు భద్రత అవసరాలకు వినియోగించాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన రహదారి భద్రతా కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు ఉపయోగించే ట్రాక్టర్ లను కేజీ వీల్ లతో రోడ్లపై నడవకుండా చర్యలు చేపట్టాలని ప్రతి ఒక్కరూ రహదారి నియమాలను పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్.ఈ రమేష్,మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, విద్యాశాఖ అధికారి రాజేందర్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత, జిల్లా ఈ డార్ మెనేజర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన రోడ్డు

**రాయికల్-మీడియా టుడే-జూలై 16:**



రాయికల్ పట్టణంలో అమృత్ 2.0 పైపులైను కోసం సీసీ రోడ్లను తవ్వి పనులు మధ్యలోనే నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కటికే వాడలో సీసీ రోడ్డు తవ్వి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికి పనులు పూర్తి కాలేదు. ఇంటి ముందు బైక్ నిలిపితే ఇంకో బైక్ వెళ్ళలేని దుస్థితి అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ప్రదాన రహదారిని, బైపాస్ రోడ్డును కలిపే రోడ్డు కావడంతో వాహనాల రద్దీ ఎక్కువని.... వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# సీత్లా భవాని వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-జూలై 16:**

రాయికల్ మండలం లోక్యనాయక్, మంగ్యానాయక్ తండాలలో సీత్లా భవాని వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన లంబాడిలు తరతరాలుగా ఆనవాయితీగా జరుపుకునే తొలి పండుగ సీత్లా పండుగ అని... వర్షాలు ఎక్కువగా కురిసి, పంటలు బాగా సమృద్ధిగా పండాలని, పశువులు మరియు ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని పండగ నిర్వహిస్తారన్నారు. తండాలను గ్రామ పంచాయతీ చేసి గిరిజనులకు 6 నుండి 10 శాతం వరకు రిజర్వేషన్ పెంచిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, సర్పంచ్ తిరుపతి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరంపెల్లి రాణి, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, నాయకులు సంతోష్ నాయక్, శంకర్ నాయక్, రామాపతి రావు, సంతోష్ రావు, రాజేందర్, ప్రతాప్ రెడ్డి, సాగర్ రావు, గంగన్న, రాంప్రసాద్, సుధాకర్, భూక్యా రమేష్, భూక్యా భాస్కర్, భానోత్ గంగమణి అర్జున్, మాలవత్ హరిదాసు, పాల్య మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు...

**రాయికల్-మీడియా టుడే-జూలై 16:**

రాయికల్ మండలం ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఈనెల 17న, 18న, 20న ఇంటర్ సిఈసి, ఎంపిఎచ్డబ్ల్యు మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. సిఈసిలో 10, ఎంపిఎచ్డబ్ల్యులో 10 సీట్లు ఉన్నాయని...ఆసక్తిగలవారు పైన తెలిపిన తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సంబంధిత సర్టిఫికెట్లతో రావాలని సూచించారు.

# ఇల్లందు సింగరేణి ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం

**ఇల్లందు, మీడియా టుడే:**



డ్రగ్స్ నిషేధం , ట్రాఫిక్ నియమాలు మరియు పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇల్లందు సింగరేణి ఉన్నత పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎస్సై కొత్తపల్లి ఉమ గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డ్రగ్స్ వాడకం వల్ల యువత జీవితాలు నాశనమవుతున్నాయని, అందుకే విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని తెలిపారు. మైనర్లపై లైంగిక దాడులకు సంబంధించి పోక్సో చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ విద్యాసాగర్, హనీష్, వాలు, ప్రధానోపాధ్యాయులు ఐపూల్ సింగ్ గారు, రవీందర్ గారు, ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ గారు శ్రీమతి ధనలక్ష్మి, గారు ఏ. శ్రీనివాసరావు గారు, చీజజ మాస్టర్ రాజా గౌడ్ గారు ,వెంకటేష్ గారు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల కోసం అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**



కారుణ్య నియామకాల ప్రక్రియలో భాగంగా అర్హులైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు.మొత్తం 23 మంది అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించగా, అందులో 15 మంది జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు, 8 మంది అటెండర్ పోస్టులకు హాజరయ్యారు. రోస్టర్ పాయింట్ల ఆధారంగా అర్హతలను పరిశీలించి నలుగురు అభ్యర్థులను వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లుగా, ఐదుగురిని అటెండర్లుగా నియమించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా పరిపాలన అధికారి సువర్ణరాజు, సంబంధిత శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

# ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు



**మహబూబ్‌నగర్, మీడియా టుడే ప్రతినిధి, జూలై16:-** జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి కార్యాలయములో హెల్త్ అసిస్టెంట్ లతో సమీక్షసమావేశము నిర్వహించారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిఒక్కరు అంటువ్యాధుల నివారణ, నియంత్రణకు సమర్థవంతముగా పని చెయ్యాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులయినా మలేరియా, డెంగ్యూ, చికున్ గునియా,అతిసార మొదలైన వ్యాధుల నివారణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని అన్నిగ్రామాలలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరమైనప్పుడు గోరువెచ్చని నీళ్లు తాగడం తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా చేసే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమం లో డా. శివకాంత్, డా. రాజు,హెల్త్ ఎడ్యుకేటర్లు హన్మంతు,నరసింహా, ఎంపీ హెచ్ఈఓ లు అశోక్ రాజు, సుభాష్ డిపిఓ సీతారామ్ గౌడ్, జిల్లాలోని హెల్త్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతే లక్ష్యం

**షీ టీమ్ ఆధ్వర్యంలో సమగ్ర అవగాహన కార్యక్రమం - షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలు, పాక్సో చట్టం, సైబర్ నేరాలపై అవగాహన**

**రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, అత్యవసర సేవల వినియోగంపై**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు ( జూలై 16)**

జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం అయిజ మండలంలోని పులికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా షీ టీమ్ సేవలు, మహిళా రక్షణకు సంబంధించిన చట్టాలు, పాక్సో చట్టం, సైబర్ నేరాల నివారణ, వ్యక్తిగత భద్రత వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు .విద్యార్థులు ఎక్కడైనా వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీమ్ ను సంప్రదించాలని సూచించారు. మహిళల హక్కులు,లింగ సమానత్వం, పరస్పర గౌరవం, సమ్మతి (జశీఅంవత్) యొక్క చట్టపరమైన ప్రాముఖ్యతను సులభమైన ఉదాహరణలతో వివరించారు. అనుమతి లేకుండా చేసే ఏ చర్య అయినా చట్టరీత్యా నేరమేనని స్పష్టం చేశారు.సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, ఫేక్ అకౌంట్లు, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.లైంగిక వేధింపులు, స్ట్రీట్ హరాస్మెంట్, స్టాకింగ్ వంటి ఘటనలు ఎదురైతే ఆలస్యం చేయకుండా షీ టీం హెల్ప్‌లైన్ 87126 70312 కు సమాచారం అందించాలని కోరారు. టీనేజ్ వయస్సులో ఎదురయ్యే భావోద్వేగ సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, అవసరమైతే షీ టీమ్ సహాయం తీసుకోవచ్చని వివరించారు.అదేవిధంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వినియోగం, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 సేవల ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చట్టాలపై అవగాహనతో పాటు భద్రతపై విశ్వాసాన్ని పెంపొందిస్తుందని పులికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్సై రాణి, సభ్యులు శేషన్న, దివ్యవాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ,

# నెలాఖరు వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉంచాలి

**జులై 31లోగా రేషన్ కార్డుల ఈ-కేవైసీ నమోదు వంద శాతం పూర్తి చేయాలి**

**జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి - .. ఇంకా జిల్లాలో 6.03 లక్షల మంది సభ్యుల నమోదు పెండింగ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూలై 16):**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో రేషన్ కార్డుదారుల ఈ-కేవైసీ నమోదు ప్రక్రియను జులై 31లోగా వంద శాతం పూర్తి చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. కమీషనర్, పౌర సరఫరాల శాఖ ఆదేశాల మేరకు రేషన్ షాపు డీలర్లతో గురువారం ఆయన కార్యలయం లో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ,... ఈ నెల బియ్యం పంపిణీ పూర్తయినప్పటికీ నెలాఖరు వరకు అన్ని రేషన్ దుకాణాలను తెరిచి ఉంచి, ఈ-కేవైసీ కోసం వచ్చే కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పూర్తి సహకారం అందించాలని సూచించారు.ల్లాలో మొత్తం 22,52,492 మంది రేషన్ కార్డు సభ్యులు ఉండగా, ఇప్పటివరకు 16,49,021 మంది ఈ-కేవైసీ పూర్తి చేశారని తెలిపారు. ఇంకా 6,03,471 మంది సభ్యులు నమోదు పూర్తి చేయాల్సి ఉందన్నారు. గతంలో పలుమార్లు విస్తృతంగా అవగాహన కల్పించినప్పటికీ, గణనీయ సంఖ్యలో లబ్ధిదారులు ఇంకా ఈ-కేవైసీ పూర్తి చేయలేదని పేర్కొన్నారు. ఈ-కేవైసీ పూర్తి చేయని రేషన్ కార్డుదారులు తమకు కేటాయించిన చౌకధరల దుకాణాన్ని సందర్శించి జులై 31లోగా తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. జాప్యం చేయకుండా ఈ-కేవైసీ పూర్తి చేస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రస్తుత నెలలోనే జిల్లాలో వంద శాతం ఈ-కేవైసీ నమోదు పూర్తయ్యేలా అన్ని రేషన్ డీలర్లు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ-కేవైసీ కోసం వచ్చే ప్రతి కార్డుదారునికి అవసరమైన సహకారం అందించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రేషన్ షాపు డీలర్ల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు,కీసరగుట్ట ఆలయ చైర్మన్ తాటకం వెంకటేష్ శర్మ,



మేడ్చల్ మండల అధ్యక్షుడు తోట రాజు, మేడిపల్లి మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, శామీర్‌పేట్ మండల అధ్యక్షుడు నాగరాజు, బాచుపల్లి మండల అధ్యక్షుడు శంకర్, గండి మైసమ్మ మండల అధ్యక్షుడు శ్రీహరి, ఎంసీ పల్లి మండల అధ్యక్షుడు భద్రప్పతో పాటు,కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు

# గేదెల దొంగల ముఠా గుట్టురట్టు

**నిందితుల అరెస్ట్.. రూ. 1.30 లక్షలు స్వాధీనం- రూరల్ సిఐ. నాగేశ్వర్ రావు**





**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 16 :**

పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠా గుట్టును తంగళ్ళపల్లి పోలీసులు గుట్టురట్టు చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను గుర్తించిన పోలీసులు.. ఆంధ్రప్రదేశ్‌లో వారిని అదుపులోకి తీసుకోని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు సిరిసిల్ల సర్కిల్ సీఐ కే. నాగేశ్వర రావు వెల్లడించారు. తంగళ్ళపల్లి మండలంలోని బద్దెనపల్లి గ్రామానికి చెందిన ఆరేటి పోచయ్యకు చెందిన రెండు గేదెలు, అదే గ్రామానికి చెందిన ఆరేటి వెంకటేష్‌కు చెందిన ఒక గేదె ఈ ఏడాది మే 23న రాత్రి వేళల్లో దొంగతనానికి గురయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు తంగళ్ళపల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఆధునిక సాంకేతికతను జోడించి దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసు బృందం..నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన వీర్ల వెంకటరావు, చిత్తూరీ గంగాధర్, వీర్ల మల్లికార్జున రావుగా గుర్తించారు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందం ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి అక్కడ నిఘా ఉంచి ముగ్గురు నిందితులలో వీర్ల వెంకటరావు, చిత్తూరీ గంగాధర్‌లను అదుపులోకి తీసుకోగా, వీర్ల మల్లికార్జున రావు తప్పించుకున్నాడు. నిందితులను విచారించగా వారు నేరాన్ని అంగీకరించారని, వారి వద్ద నుండి రూ. 1,30,000 నగదును రికవరీ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నాగేశ్వర్ రావు తెలిపారు. క్లిష్టమైన ఈ దొంగతనం కేసును చాకచక్యంగా ఛేదించిన తంగళ్లపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి, ఎస్ఐ-2 మల్లేశం, పోలీస్ సిబ్బంది సంపత్ కుమార్, శ్రీనివాస్‌లను సీఐ నాగేశ్వర రావు ప్రత్యేకంగా అభినందించారు

# ఆరుతడి పంటలపై రైతులు దృష్టి సారించాలి

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 16)**

ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉండడంతో రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించేలా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ప్రోత్సహించాల ని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి విద్య, వైద్యం, తాగునీరు, వర్షపాతం, ప్రజా పాలన, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఏడాది కొత్తగా ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించడంతో లక్ష్యం మేరకు విద్యార్థులు చేరేలా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాల వారీగా వర్షపాతం వివరాలను తెలియజేస్తూ వివిధ పంటల సాగు వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలు తెలియజేసిన వివిధ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింగరావు నిర్దేశిత అంశాలపై జిల్లా అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సమావేశంలో డిఐఈఓ హృదయ రాజ్, డిఈవో విజయలక్ష్మి,



సిపిఓ వెంకటరమణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజ్ కుమార్, డిఎల్పిఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు జూలై 27న 'ఛలో పార్లమెంట్'

**భారీగా తరలిరావాలని టిడబ్ల్యూజేఎఫ్ పిలుపు**



**మహబూబ్‌నగర్, జూలై 16 ( సాక్ష్యం బ్యూరో ):**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమ హక్కుల సాధన కోసం ఈ నెల 27న నిర్వహించే 'ఛలో పార్లమెంట్' కార్యక్రమానికి తెలంగాణతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బండి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం పాలమూరు నగరంలోని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల పేరుతో అనేక సంఘాలు ఉన్నప్పటికీ వారి సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా పోరాడుతున్న సంఘాలు చాలా తక్కువగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరించడం తగదని అన్నారు.జర్నలిస్టులకు గతంలో అమల్లో ఉన్న రైల్వే పాస్ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే 'ఛలో పార్లమెంట్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి, ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండీటి నరసింహ, జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు పానుగంటి సురేందర్, ఖాజా మైనొద్దీన్, ఆర్.కే. శ్రీనివాస్, శ్యామ్యూల్ సుందర్ చారి, నిరంజన్ , శ్రీను, రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103